ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, డిసెంబరు 02, 2008

ఆరవ సమావేశము, సంపుటము VII నంబరు 2

సర్వధారి నామ సంవత్సర మార్గశిర శు. 5.

**TUESDAY, THE 2nd DECEMBER, 2008**

**SIXTH SESSION, VOLUME VII, NO.2**

**11 AGRAHAYAN, 1930 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహారావు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
### మంగళ వారం, డిసెంబరు 02, 2008

#### విషయ సూచిక

1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానాలు ః

2. సభా సమక్షంలో ఉంచిన పత్రములు ః

3. సభా సమక్షంలో పెట్టిన పత్రము ః

4. సంతాప ప్రతిపాదనలు ః

5. ప్రకటనలు ః

విషయ: i) ప్యానల్ వైస్ చైర్మెన్ నియామకం గురించి.

ii) రవాణా శాఖ మంత్రికి చెందిన కార్యక్రమ ప్రదానము గురించి.

iii) పౌరసరఫరా శాఖ మంత్రికి చెందిన కార్యక్రమ ప్రదానము గురించి.

iv) కార్మిక శాఖ మంత్రికి చెందిన కార్యక్రమ ప్రదానము గురించి.

v) ఆబ్కారి శాఖ మంత్రికి చెందిన కార్యక్రమ ప్రదానము గురించి.

6. అర్జీల సమర్పణ ః

7. ప్రత్యేక ప్రస్తావనలు ః

8. లఘు చర్చ ః

విషయం : విద్యార్థులకు ఉపకారవేతనాల బట్వాడా, ఫీజు, మెస్ చార్జీల మారు చెల్లింపు గురించి.

*****

ఆంధ్ర ప్రదేశ్ శాసన పరిషత్
**మంగళ వారం, డిసెంబర్ 2 వ తేది , 2008**
ఆరవ సమావేశపు రెండవ రోజు
* * *
**( సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు. )**

<u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు</u>

<u>తూర్పుగోదావరి జిల్లాలో ఇసుక సిండికేట్లు</u>

ప్రశ్న. 11 (2086)

శ్రీ నిమ్మకాయల చిన రాజప్ప, శ్రీ మల్లుల లక్ష్మీ నారాయణ, శ్రీ యలమంచలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ :

గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) తూర్పు గోదావరి జిల్లాలో ఇసుక సిండికేటు కారణంగా ప్రభుత్వం కోట్లాది రూపాయల మేర నష్టానికి గురయిన విషయం వాస్తవమేనా?

ఆ) అయినట్లయితే, ఆ నష్టాన్ని నివారించేందుకు తీసుకున్న చర్యలు ఏమిటి?

ఇ) గౌతమి నదిలో ఇసుక రీచ్‌లకు సంబంధించిన టెండరు ప్రక్రియలో జరిగిన అవకతవకలపై ఒక విచారణ కమిటీని నియమించవలసిందిగా గౌరవ హైకోర్టు ఆదేశించిన విషయం వాస్తవమేనా?

ఈ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గనులు, భూగర్భ శాఖ మంత్రి గారు(శ్రీమతి పి. సబిత):

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) అవునండీ.

ఈ) 29. 11.2008 తేదీన పరిశ్రమలకు సంబంధించిన ప్రభుత్వ ప్లీడరు నుండి ఈ సమాచారం అందినది. గౌరవ హైకోర్టు నుండి ఎటువంటి అధికారిక ప్రతి అందలేదు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల ప్రకారం తదుపరి చర్య తీసుకోవడం అవుతుంది.

శ్రీ నిమ్మకాయల చిన రాజప్ప: అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో 34 ఇసుక ర్యాంపులు వున్నాయి. వాటిని సిండికేట్సుగా ఏర్పడి తీసుకోవడం ద్వారా రూ. 25 కోట్ల వేలంలో రావడం జరిగింది. అందులో అవకతవకలు జరుగుతున్నాయని మొన్న ప్లానింగ్‌లో మినిస్టరు గారి ఆధ్వర్యంలో అందరం మాట్లాడటం జరిగింది. అప్పుడు మినిష్టరు గారు ఇసుక నిల్వలను సీజ్ చేయమని చెప్పి ఆర్డరు ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం డిపార్ట్‌మెంట్ సీజ్ చేయడం జరిగింది. అలా సీజ్ చేసిన ఇసుకను కూడా అమ్మివేసిన పరిస్థితి ఈ రోజు అక్కడ జరిగింది. ఈ సిండికేట్సు ఏర్పడటంలో కూడా ఎమ్మెల్యేల బంధువులు, మంత్రుల బంధువులు వున్నారు. అందుచేత రూ. 25 కోట్లు రావలసింది రూ. 15 కోట్లు మాత్రమే వసూలు అయింది. దానిని గురించి మా జిల్లా మంత్రి గారు జిల్లా పరిషత్తు మీటింగులో ప్రస్తావించారు. వారు అక్కడ రూ. ఏడు కోట్లు మాత్రమే వసూలయ్యాయని చెప్పారు. ఆ విధంగా చెప్పడమే కాదు , దీనిని నిరూపిస్తాను, ఆ విధంగా నిరూపించలేకపోతే రాజకీయాల నుంచి వైదొలగిపోతానని కూడా చెప్పడం జరిగింది. అదే విషయాన్ని మళ్లీ పార్లమెంటు సభ్యులు చెబుతూ, మంత్రి గారు చెప్పింది నిజం రూ. ఏడు కోట్లు కాదు రూ. 10 కోట్లు అని చెప్పడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ : మీరు సంప్లిమెంటులోకి రండి.

శ్రీ నిమ్మకాయల చిన రాజప్ప : ముఖ్య మంత్రి గారు కమిటీ వేసి దానిని అక్కడకు ఆపి వేయడం జరిగింది. ఆ రోజున జనార్థన రెడ్డి గారు కూడా చెప్పడం జరిగింది. ఇందులో నాది తప్పులేదు. జ్యుడిషియల్ జడ్జి చేత ఎంక్వయిరీ వేయవలసిందిగా నేను అక్కడ చెప్పడం జరిగింది. అయినా ఇంతవరకూ ఎంక్వయిరీ జరగలేదు. ఇంత అవకతవకలు జరిగినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరం . మంత్రి గారు కూడా నిర్దోషి అని నిరూపించుకోవడానికి సిద్ధంగా వున్నారు. అయినా కూడా ప్రభుత్వం ఏమీచేయడం లేదు. ఈ విషయం ఇద్దరు మంత్రులకు సంబంధించిన సంఘటన. ఇది మంత్రులకు సంబంధించిందే కాదు, జిల్లా ప్రజలకు సంబంధించింది. ప్రజలకు రావలసిన డబ్బు. జిల్లాపరిషత్తుకు రావలసిన డబ్బు. కాబట్టి ఈ విషయాలను గురించి చెప్పవలసిన బాధ్యత నాకు వుంది. కాబట్టి ఈ విషయమ్మై న్యాయ విచారణ జరిపించవలసిందిగా మేం డిమాండు చేస్తున్నాము. అలాగే ఈ రోజు ఇసుక కూడా తూర్పు గోదావరి జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వెళుతున్న పరిస్థితి వుంది. కాబట్టి దాని మీద న్యాయ విచారణ జరిపించాలి. ఒక హౌస్ కమిటీ వేయాలని కోరుతున్నాను. హౌస్ కమిటీ వేసినట్లైతే అవకతవకలన్నీ బయటకి వస్తాయని, తప్పని సరిగా హౌస్ కమిటీ వేయాలని డిమాండు చేస్తున్నాము.

శ్రీ నల్లమిలి శేషా రెడ్డి : అధ్యక్షా, ఇసుక ఇన్‌కం అనేది తూర్పు గోదావరి జిల్లాకు చాలా ముఖ్యమైంది. గతంలో పోల్చుకుంటే, గత రెండు మూడు సంవత్సరాలకంటే రెండు మూడు రెట్లు పెరిగిన మాట వాస్తవం . ఈ విధంగా రావడానికి, డెవలెప్ చేయడానికి నిజంగా అక్కడ వున్న జిల్లా పరిషత్ ఛైర్మన్ గారు మిగతావాళ్లు చాలా కష్టపడి పని చేయడం జరిగింది. నిజానికి రాష్ట్ర చరిత్రలో ఒక మినిస్టరుపై ఇంకో మినిస్టరు ఎలిగేషన్ చేయడం జరగలేదు. కాబట్టి ఇందులో వున్న నిజానిజాలు బయటకు రావాలి. ఆయన ఎలిగేషన్ చేశాడు. ఈయన తన్న స్వచ్ఛతను నిరూపించుకోవడం జరగాలి కాబట్టి, నా రిక్వెస్టు ఏమిటంటే హౌస్ కమిటీ వేస్తే, నిజాలు బయటకు వస్తాయి. అది అందరికీ బాగుంటుంది కాబట్టి, హౌస్ కమిటీ వేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎమ్.లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, ఇప్పుడు వున్నటువంటి ఇసుక కాంట్రాక్టర్సు ఎంత బకాయి వున్నారు? వారు ఇన్ టైంలో ప్రభుత్వానికి చెల్లించవలసిన ధనాన్ని చెల్లించకుండా , ప్రభుత్వ అధికారులను మేనేజ్ చేసుకుని మనకు నష్టం కలిగించే ఏర్పాట్లు చేస్తున్నారు కాబట్టి , ఇంత వరకు వున్న బాకీలు ఏమిటి? వారి మీద ప్రభుత్వం తీసుకున్న చర్య

ఏమిటి? ఇక్కడ జరిగిన అవకతవకలకు సంబంధించి చాలా అలజడి జరిగింది. ఆయా జిల్లాలకు సంబంధించిన మంత్రులు, పార్లమెంటు సభ్యులు దీనిపై చాలా గొడవ చేయడం జరిగింది. అందుచేత ఈ విషయమై హౌస్ కమిటీ వేయవలసిందిగా, న్యాయ విచారణ జరిపించవలసిందిగా, ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడవలసిందిగా కోరుతున్నాం .

శ్రీ యలమంచలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ : అధ్యక్షా, వాస్తవానికి ఇసుక రీచ్‌ల సమస్య తూర్పు గోదావరి జిల్లా ఒక్కదానికే కాదు. ఏదో ఇద్దరు మంత్రులు మాట్లాడుకుని ఇది వెలుగులోకి వచ్చింది కాని, మొత్తం రాష్ట్రంలో ఈ సమస్య వుంది. మా కృష్ణా జిల్లాలో మొత్తం 70 రీచ్‌లు వుంటే , అందులో ప్రస్తుతం 10 మాత్రమే పని చేస్తున్నాయి. దీనికి కారణం ఏమిటంటే రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత జీవో 24 తీసుకు వచ్చి పంచాయతీ రాజ్ అధీనంలో వున్నటువంటి భూములను మైనింగ్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించడం జరిగింది. అలాగే పంచాయతీ రాజ్ ప్రజా ప్రతినిధి, జిల్లాపరిషత్ ఛైర్మన్, ఎమ్‌పిపి, సర్పంచ్‌ల అధీనంలో వుండే జిల్లా ఇసుక కమిటీలలో నుంచి తీసి వేసి పూర్తిగా అధికారులకు అప్పగించిన దౌర్భాగ్య పరిస్థితి ఇప్పుడు ఏర్పడింది. ఇది కేవలం తూర్పు గోదావరి జిల్లాలో జె.సి. దివాకర రెడ్డి గారో లేదా ఆ జిల్లా మంత్రి గారో చేసిన రూ. 10 కోట్ల కుంభకోణం కాదు అధ్యక్షా. రాష్ట్రం మొత్తం మీద రూ. 200 కోట్ల కుంభకోణం జరిగింది. మా పంచాయతీ రాజ్ సంస్థలకు వచ్చేటువంటి ఆదాయాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు అడ్డగోలుగా భోంచేస్తున్నారు, తినేస్తున్నారన్న వార్తలు పుంఖానుపుంఖాలుగా వస్తున్నాయి.

( అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్: రాజేంద్ర ప్రసాద్, మీరు ఎలిగేషన్ చేస్తున్నారు. You are making allegations without giving any specific notice.

(అంతరాయం)

నేను చెప్పేది వినండి. మీరు వచ్చి రెండు సంవత్సరాలు అయింది. మీకు రూల్సు బుక్ అదీ ఏమీ అవసరం లేదు. If you want to make any allegation, you must follow the Rules of Procedure. Come with a motion. You want to make sweeping allegations.

(అంతరాయం) నో పర్సనల్ ఎలిగేషన్. ఇది హౌస్. I am not allowing.

ఉ. 10.10

శ్రీ ఎలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్: మంత్రివర్యులు శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిగారు రూ.7 కోట్లు తిన్నారని శ్రీ గొల్లపల్లి సూర్యారావు గారన్నారు.

MR.CHAIRMAN: I am not allowing anybody.

(అంతరాయం)

No personal allegations please.

(అంతరాయం)

శ్రీ ఎలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్: ల్యాండు, శాండు, వైను, మైను అధికార పార్టీ నాయకులు తింటున్నారు. మంత్రివర్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావుగారు అన్న మాటలకు సమాధానం చెప్పమనండి. దీనిపైన హౌస్ కమిటీ వేస్తారా లేదా?

(అంతరాయం)

MR.CHAIRMAN: Please take your seat.

శ్రీ ఎలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్: ల్యాండు, శాండు, వైను, మైను దోచేస్తున్నారు.

(ల్యాండు, శాండు, వైను, మైను అమ్ముకుని రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించింది మీరే అని అధికారపక్ష సభ్యులు అన్నారు.)

MR. CHAIRMAN: I am not allowing anybody.

శ్రీ ఆర్.పద్మరాజు: చక్కెర కుంభకోణంలో రూ.400 కోట్ల అవినీతి మీ హయాములోనే జరిగింది.

(అంతరాయం)

MR. CHAIRMAN: Mr.Rajendra Prasad. Nothing will go on record. At this point of time, I am not allowing anybody.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, సభ్యులు శ్రీ ఎలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ గారు వారి భాషా ప్రావీణ్యతనంతా చూపించారు బాగానే ఉంది. మా జిల్లాలో శాండు, వైను ఇవన్నీ వారిచేతులలోనే ఉన్నాయి. బెల్ట్ షాపులు కూడా వారి చేతులలోనే ఉన్నాయి. I will prove it. నేను ఒక పెద్దమనిషిగా కృష్ణా జిల్లా వెళ్లి చూస్తే, అవన్నీ కూడాను వాళ్ల ఎమ్మెల్యేల చేతులలోనే ఉన్నాయి. కనుక, అస్పష్టంగా మాట్లాడకూడదు. అర్థంచేసుకొని మాట్లాడాలి. అర్థం లేకుండా మాట్లాడకూడదు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే, మేము కూడా మాట్లాడగలం. నా జిల్లా గనుక నేను కలుగజేసుకున్నాను. కాని, అర్థం, ఆధారం లేని మాటలు మీ ఇష్టంవచ్చినట్లు మాట్లాడొద్దు.

(అంతరాయం)

శ్రీ ఎలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్: కృష్ణాజిల్లాలో ఏ ఎమ్మెల్యే చేతిలో ఉన్నాయో, ధైర్యముంటే చెప్పమనండి. మీ ఎమ్మెల్యే అడ్డగోలుగా దోచుకున్నాడు.

శ్రీ కోనేరు రంగారావు: అవన్నీ మీకే ఉన్నాయి కృష్ణా జిల్లాలో, వాటన్నింటికీ మీరే కారకులు.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి: అధ్యక్షా, పెద్దల సభనా కాదా అని అనుమానం వస్తుంది.

MR.CHAIRMAN: Please take your seat, I am not allowing any body .The Minister will reply now.

(అంతరాయం)

శ్రీ ఎలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్: ధైర్యం ఉంటే ప్రభుత్వం ద్వారా యాక్షన్ తీసుకోండి. హౌస్ కమిటీ వేసి, అవన్నీ ఎవరిచేతిలో ఉన్నాయే చెప్పమనండి.

(అంతరాయం)

MR. CHAIRMAN: I am not allowing anybody.

శ్రీ ఎలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్: తప్పు చేసింది మంత్రివర్యులు శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి గారా? శ్రీ గొల్లపల్లి సూర్యారావుగారా? చెప్పండి.

శ్రీ గంద్ర వెంకట రమణారెడ్డి; ఇది చర్చకు సంబంధించిన ప్రశ్న కాదు అధ్యక్షా.

SRI T. SRINIVASULU: Why should we discuss it? It is before the High Court, it becomes sub judice.

శ్రీ ఎలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్: హైకోర్టులో లేదు.

MR.CHAIRMAN: I am not allowing anybody. Finally, the Minister concerned is replying now.

(ఈ దశలో సభ్యులు శ్రీ ఎలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ నుంచి సభకు అంతరాయం)

I am not allowing anybody. దయచేసి కూర్చోండి.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి: అధ్యక్షా, ఇద్దరు మంత్రుల మధ్య గొడవ కాబట్టి, హౌస్ కమిటీ వెయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం సార్.

శ్రీమతి పి.సబిత: అధ్యక్షా, ఈస్ట్ గోదావరికి సంబంధించిన ఇసుక గురించి, ఈరోజు అడిగిన ప్రశ్న అధ్యక్షా, 2007వ సంవత్సంలో అంతకుముందు పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్ క్రింద ఉన్న ఈ ఇసుకను మైనింగ్ డిపార్ట్‌మెంట్‌కు అప్పచెప్పడం జరిగింది. ఈస్ట్ గోదావరి మాత్రమే తీసుకుంటే, 2005-06వ సంవత్సరంలో రూ.6 కోట్ల 69 లక్షల ఆదాయం వచ్చింది. ఆరోజు పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్‌లోనే ఉంది. ఆరోజు ఛైర్మన్‌గారి ఆధ్వర్యంలోనే, ఆక్షన్ జరిగింది. 2006-07వ సంవత్సరంలో కూడా ఛైర్మన్‌గారి ఆధ్వర్యంలో, పంచాయితీరాజ్ శాఖ ఆధ్వార్యంలోనే జరిగితే రూ.8 కోట్ల 18 లక్షలు వచ్చింది. 2007-08వ సంవత్సరం నుండి మైనింగ్ డిపార్ట్‌మెంట్ క్రిందకు

తీసుకున్నాము. మైనింగ్ డిపార్ట్‌మెంట్ తీసుకున్న తరువాత కూడా డిస్ట్రిక్ లెవల్ కమిటీ ఒకటి ఉంది, గౌరవ సభ్యులు మాట్లాడినట్లు ఇష్టానుసారంగా ఎవరికిబడితే వారికి ఇవ్వడానికి అవకాశం లేదు. ఓపెన్ ఆక్షన్ పెడుతున్నాము. దాంట్లో ఎవరైనా పార్టిసిపేట్ చేయవచ్చు. దానికి సంబంధించి జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాకి ఒక కమిటీ ఉంది. ఆ కమిటీ ఆధ్వర్యంలోనే ఆక్షన్ చేయడం జరుగుతుంది తప్ప, పైనుండి నేరుగా ఇచ్చే అధికారం ఎవరికీ లేదు. ఇది గౌరవ సభ్యులందరికీ తెలుసు. దీంట్లో తెలుగు దేశం వాళ్లు, కాంగ్రెస్ వాళ్లు, కమ్యూనిస్ట్ వాళ్లు ఎవరైనా ఓపెన్ ఆక్షన్‌లో పాల్గొనవచ్చు. దీంట్లో రిస్ట్రిక్షన్స్ ఏమి లేవు.

(అంతరాయం)

శ్రీ ఎలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్: మీ పాట మీదేకాని, మేము చెప్పేది వినడం లేదు.

(అంతరాయం)

శ్రీమతి పి.సబిత: ఒక నిమిషం....నన్ను సమాధానం చెప్పనివ్వడి.

(అంతరాయం)

ఆరోపణలైతే చేసారు, సమాధానం వినడానికి సిద్ధంగా లేకపోతే ఎలా? సమాధానం చెపుతున్నానండి వినాలికదా? సమాధానం చెప్పిన తరువాత దాంట్లో ఏమైనా ఉంటే చెప్పండి. ఒక్క నిమిషం ఉండండి.

(అంతరాయం)

MR.CHAIRMAN: Please take your seat. I am going to next question.

శ్రీమతి పి.సబిత: మీరు ప్రశ్న వేసింది, మంత్రిగారిపై వచ్చిన ఆరోపణలమీదనా? లేక శాండు మీద వచ్చిన ఆదాయం మీదనా? మీరు చెపితే సమాధానం చెపుతాను.

(Interruption)

MR.CHAIRMAN: I am going to the next question. Please take your seats. It is very clear. I am not allowing any supplementary. There is no loss.

ఉ. 10.20

శ్రీమతి పి. సబిత: 2007-2008లో మైనింగ్ డిపార్టుమెంటు తీసుకున్న తర్వాత జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఆక్షన్ వేస్తే రూ. పదమూడు కోట్ల ఒక లక్ష ఆదాయం తూర్పు గోదావరికి రావడం జరిగింది. 2008-2009 లో ఆక్షన్ వేస్తే రూ.పది కోట్ల ఇరవై ఒక్క లక్షలు రావడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 2005-2006 లో రూ. తొమ్మిది కోట్ల ఆదాయం ఇసుక మీద వస్తే , 2006-2007లో రూ.పదకొండు కోట్లు, ఇది మైనింగ్ డిపార్టుమెంటుకు వచ్చిన తర్వాత రూ. అరవై

ఒక్క కోట్ల అరవై ఎనిమిది లక్షలు వచ్చింది. 2008-2009 లో ఇప్పటి వరకు రూ. ముప్పై నాలుగు కోట్ల నలభై లక్షల ఆదాయం రావడం జరిగింది. రాష్ట్రం మొత్తంలో ఇసుక మీద వచ్చే ఆదాయంలో ఎక్కువ మటుకు తూర్పు గోదావరి నుండే వస్తుంది. 2007-2008 లో రూ.అరవై ఒక్క కోట్ల ఆదాయం వస్తే, ఒక్క తూర్పు గోదావరి నుండే రూ.పదమూడు కోట్ల ఆదాయం ఇసుక మీద రావడం జరిగింది . ఈ మధ్య ఇసుక మీద ఏదో జరిగిపోయింది లేకపోతే ఎవరి జేబుల్లోకో పోయింది అని ఏదో ఒకటి మాట్లాడుతున్నారు. ఇది వాస్తవం కాదు.

తూర్పు గోదావరి జిల్లాలో ముప్పై రెండు ఇసుక రీచ్‌లు ఉన్నాయి. 2007-2008 సంవత్సరానికి ముప్పై రెండు రీచ్‌లలో వేలం పాట జరిగింది. పన్నెండు రీచ్‌లకు సంబంధించి ఈ వేలంపాట దారులు ఇసుక రెండవ సంవత్సరానికి కూడా పొడిగించవచ్చని ఏదైతే యాక్ట్‌లో ఉందో దాని ప్రకారం ముప్పై రెండు రీచ్‌లు ముందు పాడితే దాంట్లో పన్నెండు రీచ్‌లు మాత్రం 2008-2009 సంవత్సరానికి 21% రెట్టింపు డబ్బు కట్టి వాళ్లు రెన్యువల్ చేయించుకోవడం జరిగింది. మిగతా పందొమ్మిది రీచ్‌లకు సంబంధించి మే, 15 వ తేదీన డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ వాళ్లు ఆక్షన్ వేయడం జరిగింది. ఈ పందొమ్మిది రీచ్‌లకు కూడా రూ.పది కోట్ల నలభై ఎనిమిది లక్షలు మినిమం బిడ్‌గా నిర్ధారించారు. పందొమ్మిది రీచ్‌లకు సంబంధించి రూ. పది కోట్ల ఎనభై ఎనిమిది లక్షలకు ఆక్షన్ పాడారు.

వీళ్లందరు కూడా రూల్స్ ప్రకారం ఆక్షన్ అయిన వెంటనే 25% డబ్బులు వెంటనే కట్టేయాలి, ఆ విధంగా రూ.రెండు కోట్ల డెబ్బై ఒక్క లక్షలు కలెక్టర్ ద్వారా కట్టడం జరిగింది. మిగతాది కట్టడానికి వాళ్లు కలెక్టర్ గారి దగ్గర కొంత టైం తీసుకోవడం జరిగింది. వాళ్లు కలెక్టర్ గారి దగ్గర తీసుకున్న టైం లోపల కట్టకపోవడం వల్ల వాటిని క్యాన్సిల్ చేసి మళ్లీ కూడా ఆక్షన్ వేయడం జరిగింది. మే నెలలో ఆక్షన్ చేస్తే అక్టోబర్ వరకు వాళ్లు మొత్తం డబ్బులు కట్టడానికి టైం అడిగారు. అక్టోబర్ నెల వరకు వాళ్లు మొత్తం డబ్బులు కట్టకపోవడం వల్ల దాన్ని క్యాన్సిల్ చేయడం జరిగింది. అయితే ఆ యొక్క గడచిన కొన్ని నెలల్లో ఎంత ఇసుక తీశారో దానికి సంబంధించి రూ.అయిదు కోట్ల యాభై ఎనిమిది లక్షలు వాళ్ల నుండి వసూలు చేయాలని RRM Act క్రింద నోటీసులు కూడా జారీ చేయడం జరిగింది. వాళ్ల కాంట్రాక్ట్ క్యాన్సిల్ చేసి మళ్లీ కొత్తగా టెండర్లు కూడా పిలవడం జరిగింది. పందొమ్మిది రీచ్‌లకు సంబంధించి మళ్లీ ఆక్షన్ కూడా పెట్టడం జరిగింది. కాని అంతలోపలే కోర్టు నుండి ఒక ఆర్డర్ రావడం జరిగింది. ఈ ఆరోపణలు, ప్రత్యారోపణలు జరుగుతున్నాయి కాబట్టి సెక్రటరీ లెవల్‌లో ఒక కమిటీ వేయమన్నారు, అందువల్ల కమిటీ వేసి టోటల్‌గా రిపోర్ట్ సబ్‌మిట్ చేయమని హైకోర్టు ఒక ఆర్డర్ ఇచ్చింది. ఆ ఆర్డర్ ఇంతవరకు మనకు రాలేదు. హైకోర్టు ఆర్డర్ రాగానే దానికి సంబంధించిన యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

<u>తీర ప్రాంతాంలో కేజ్ కల్చర్</u>

Q.No. 12 (2031)

MR.CHAIRMAN:- Second question postponed at the request of the members.

Q.No. 11 (2086)

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, సమాధానం సమగ్రంగా రాలేదు. ఇసుక అనేది అధికారికంగాను అనధికారికంగాను కూడా తవ్వుకుపోయినటువంటి సంఘటనలు ఉన్నాయి. ఒక్క తూర్పు గోదావరి జిల్లానే కాదు సుమారుగా పదహారు జిల్లాలలో ఇటువంటివి జరుగుతున్నాయనే ఆరోపణలు చాలా స్పష్టంగా ఉన్నాయి. దీని వల్ల రైతులు నష్టపోయే పరిస్థితి ఉన్నది. మొత్తం ఇసుకను అన్-ఆథరైజ్డ్‌గా లెవెల్స్‌కు దాటి క్రిందకి వెళ్లిపోయేటటువంటి పరిస్థితులలో రివర్స్ నుంచి వచ్చే వాటరంతా కూడా కాలువలు ఎత్తు అవడం వల్ల కాలువలకు వెళ్లడం లేదు. ఇసుక

తీయడం వల్ల రివర్ తగ్గిపోయింది . దీనివల్ల రైతులకు నీరు వచ్చే పరిస్థితులు పోయాయి . రెండవది అవనీతి జరిగిందని ఒక మంత్రిగారు అన్నారు . ఇంకొక మంత్రిగారేమో అలా జరగలేదు కావాలంటే ఎంక్వైరీ వేసుకోండి అన్నారు . ఒక ఎం.పి గారు దీని మీద సిట్టింగ్ జడ్జీతో ఎంక్వైరీ కావాలన్నారు . ఇది రాష్ట్ర రాజకీయాలలో సంచలనం సృ ష్టించినటువంటిది . ముఖ్యమంత్రి గారు ఒక సీనియర్ మంత్రి గారిని కమిటీ క్రింద వేశారు . అది అఫీషియల్ కమిటీ అని మేం అనుకుంటున్నాం . ఎందుచేతనంటే అందులో మైన్స్ డిపార్టుమెంటు సెక్రటరీ గారు హాజరు అయ్యారు .

MR.CHAIRMAN:- Veerabhadra Rao Garu we are concerned with the present question regarding sand in East Godavari. లాస్ వచ్చిందా లేదా? యాక్షన్ తీసుకున్నారు. You come with a different motion

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, దీని మీద చిత్తశుద్ధి ఉన్నట్లైతే ఒక హౌజ్ కమిటీ వేయమనండి . మంత్రులు వాళ్లు వాళ్లు క్లీన్ చిట్ ఇచ్చుకోవడానికి ఇది పార్టీ ఇష్యూ కాదు . రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగాలేవు అని ఇప్పటికే అంటున్నారు . అప్పులు తెచ్చుకోవలసిన పరిస్థితి ఉందటున్నారు . ల్యాండ్స్ అమ్మారు అంటే అమ్మడంలేదంటున్నారు . కాని ఉన్నటువంటి భూములను, మైన్సును, ఇసుకను మంత్రులే ఆరోపణలు చేసి ఇందులో రాష్ట్ర రాబడి తగ్గిపోయిందని ఆరోపణలు చేస్తే మరి మంత్రిగారు సరైన సమాధానంతో మమ్మల్ని సంతృప్తిపర్చవలసిన అవసరం ఉన్నది . అలా కాకుండా ఏమీ లేదు అని చెప్పి మీలో మీరే క్లీన్ చిట్లు ఇచ్చేసుకుంటే ఎట్లా? సీనియర్ మంత్రిగారు కూడా క్లీన్ చిట్ ఇచ్చారు అని అంటున్నారు . నేనేం క్లీన్ చిట్ ఇవ్వలేదని ఒక మంత్రి గారు చెప్పారు . ఇంత ఎపిసోడ్ ఉన్న ఇసుక మీద హౌజ్ కమిటీ వేయమని మేం డిమాండ్ చేస్తున్నాం .

MR.CHAIRMAN:- It is only a short question. Nageshwer Rao Garu, again you are making it as a debate. It is a short notice question. Are you following my words.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావుః మేము మిమ్మల్ని అత్యంత గౌరవంగా చూసేవాళ్లం సార్. We will definitely follow you.

MR.CHAIRMAN:-You come with a different motion. Your argument is not in the taste of the House. You have to go with the consent of the House.

(అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావుః అధ్యక్షా, గౌతమి నదిలో ఇసుక రీచ్‌లకు సంబంధించిన టెండరు ప్రక్రియలో జరిగిన అవకతవకలపై ఒక విచారణ కమిటీని నియమించవలసిందిగా గౌరవ హైకోర్టు ఆదేశించిన విషయం వాస్తవమేనా? (సి) ప్రశ్నకు సమాధానం అవునండీ అన్నారు . అసలు అవకతవకలు ఏం జరిగాయి? ఏం అవకతవకల మీద విచారణ కమిటీని అడిగారు? ఏం యాక్షన్ తీసుకున్నారో దయచేసి చెప్పాలి కదండి? మాకు తెలిసిన విషయం మీ ద్వారా మంత్రి గారికి , ప్రభుత్వానికి చెప్పేది ఏమిటంటే ఇందులో ప్రభుత్వంలో భాగస్వాములైనటువంటి ఇద్దరు గౌరవ మంత్రులు పరస్పరం అలిగేషన్స్ చేసుకున్నారు . Both are friends to me. Unfortunately they are quarreling outside and some arbitration exercise was done by Sri Rosaiah Garu. These are the facts sir. Let them come with the facts. What are the irregularities that are committed and what is the High Court direction on that? దాని మీద మీరు ఏం ఫైండ్ అవుట్ చేశారు . మేం చెబుతున్నాం దాని మీద ఇరవై కోట్ల రూపాయలు నష్టం జరిగిందనో, రూ.పది కోట్ల నష్టం జరిగిందనో మంత్రులు వేసినటువంటి దాని ఫేస్ వ్యాల్యూ తీసుకొని let it be inquired by the House Committee sir.

ఉ. 10.30

ఆ విషయాన్ని ప్రభుత్వం ఏవిధంగా find out చేసింది, విచారణ చేసింది తెలుపవలసిందిగా కోరుతున్నాం. మేము చెప్పేదేమిటంటే పది కోట్లు, ఇరవై కోట్లు రూపాయల నష్టం జరిగిందని మంత్రులు వేసుకున్నటువంటి ఆరోపణను పరిగణనలోకి తీసుకుని, దానిపై విచారణకు హౌస్ కమిటీని వేయవలసిందిగా మేము కోరుతున్నాం. మనం పెద్దల సభలో వున్నాం కాబట్టి, మీ అధ్యక్షతన సభ జరుగుతున్నది. మీ అధ్యక్షతన జరుగుతున్నది కాబట్టి అనుకోకుండా ఈ సంఘటన ఎదురుకావడం దురదృష్టకరం. వారు చేసుకుంటున్న ఈ పరస్పర ఘర్షణలో మీకు, మాకు ఇబ్బందులు తెచ్చారు. ఇద్దరు మంత్రులు ఇసుక విషయంలో ఇన్‌వాల్వ్ అయ్యారని, పరస్పర ఆరోపణలు చేసుకున్నారని దేశమంతటా తెలుసు. ఆ విషయం మీ నాయకత్వంలో నడుస్తున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన మండలికి తెలియకపోతే ఎట్లా? ఆ అంశాన్ని పరిశీలించి, అందులోని వాస్తవ, అవాస్తవాలను తెలుసుకుని, ఎందుకు ఇద్దరు మంత్రులు పరస్పర ఆరోపణలు చేసుకున్నారనే విషయాన్ని, అందులో శ్రీ కె. రోశయ్య గారిని మధ్యవర్తిగా ఇన్‌వాల్వ్ చేశారనే విషయాన్ని, ఇవన్నీ ముఖ్యం కాబట్టి అన్నింటిపైన విచారణ చేసేందుకు హౌస్ కమిటీని నియమించాల్సిన అవసరముంది.

మిస్టర్ ఛైర్మన్: అన్ని విషయాలపై రాష్ట్ర హై కోర్టు నుండి సర్టిఫైడ్ కాపీలు వచ్చిన తరువాత , తదుపరి చర్య తీసుకోబడుతుంది.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు: ఆ అంశానికి సంబంధించిన విషయం కంప్యూటర్ ద్వారా ఆన్ లైన్‌లో 29వ తేదిన వెలువడింది. మూడు రోజుల తరువాత ప్రభుత్వానికి వివరాలు తెలియదంటే ఎట్లా? What is the Government doing? ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే సమాచారాన్ని ఒక నిమిషంలో కంప్యూటర్‌లో ఆన్ లైన్ ద్వారా తెప్పించుకునే శక్తి వుంది. హైకోర్టు వారు ఉత్తర్వులలో ఏ విధంగా డైరెక్షన్స్ ఇచ్చింది. వారు వుంచిన కండీషన్స్‌ను ఏ విధంగా ఉల్లంఘించారనేది బయటకు వస్తాయి. అందుకని మేము కోరేదేమిటంటే, మీ నాయకత్వంలో వున్నటువంటి ఈ శాసన మండలి అత్యున్నతమైనటువంటి గౌరవాన్ని పొందాలి. వారే పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. అందుకని వారు చేసుకున్నటువంటి ఆరోపణలలోని వాస్తవ అవాస్తవాలను బయటకు తీయడానికి ప్రయత్నం చేసినట్లైతే, ఈ శాసన మండలికి గౌరవం దక్కుతుంది.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: కూర్చోండి శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు గారు. మంత్రి గారు సమాధానం చెబుతారు.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి: అధ్యక్షా, ఇవాళ సభలో జరుగుతున్నటువంటి చర్చ నాకు చాలా బాధాకరంగా వుంది. నేను చెప్పేదేమిటంటే శ్రీ ఎలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ గారు చెప్పినట్లుగా గత తెలుగు దేశం ప్రభుత్వ కాలంలో కంటే ఈనాడు కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇసుక వేలం పై ప్రభుత్వానికి భారీగా ఆదాయం వచ్చింది. తెలుగు దేశం ప్రభుత్వ కాలంలో ఇసుక వేలంపై తూర్పు గోదావరి జిల్లాలో రెండున్నర కోట్ల రూపాయల నుండి మూడు కోట్ల రూపాయలు వస్తే, ఇవాళ అది ఇరవై కోట్ల రూపాయలకు చేరిందనే మాట వాస్తవమే. ఆ విషయంలో ప్రతిపక్షాలు మాట్లాడాలనే మాట్లాడుతున్నారు తప్ప, వాస్తవానికి ప్రభుత్వానికి ఇసుక వేలంపై భారీగా ఆదాయం వస్తున్నమాట రాష్ట్రమంతటా వినిపిస్తుంది. రాష్ట్ర మంతటా వాస్తవానికి గతంలో కన్న ఎక్కువ రెవెన్యూ వస్తున్న మాట వాస్తవమే. ఆ లెక్కలను కావాలంటే మా సహ మంత్రిగారైన శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి గారు సభకు తెలియజేస్తారు.

(అంతరాయం)

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి: రెండవ విషయానికి వస్తే ఇక్కడ వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: వ్యక్తి గత ఆరోపణలు సభలో చేసుకోకూడదు. ఆ విషయాలు రికార్డులోకి వెళ్లవు.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి: నేను వ్యక్తిగత ఆరోపణలు చేయడం లేదు. రికర్డులోకి పోయినా, పోక పోయినా ఇప్పుడు సభలో చాలా స్పష్టంగా ఒక పెద్ద మనిషి "దివాకర్ రెడ్డికి ఏడు కోట్ల రూపాయలు ముట్టాయని అన్నారు" , అదే విధంగా ఇంకో పెద్ద మనిషి "పది కోట్ల రూపాయలనే " మాట అన్నారు. ఈ మాటలు సభలో వచ్చాయి, బయట రాష్ట్ర వ్యాప్తంగా వచ్చాయి. కాబట్టి ఆ విషయంపై నేను సభలో వుండి కూడా మాట్లాడకపోతే, సమాధానం చెప్పకపోతే మౌనం అంగీకారం అవుతుంది తప్ప మరొకటి కాదనే మాటను నేను తమరికి ప్రత్యేకంగా చెప్పాల్సినటువంటి అవసరం లేదని నేను మనవి చేస్తున్నాను.

(సభలో చప్పట్లు)

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి: నిజమే. శ్రీమాన్ మా తోటి మంత్రి వర్గ సహచరులు, శ్రీ గొల్లపల్లి సూర్యారావు గారు "దివాకర్ రెడ్డి గారు ఏడు కోట్ల రూపాయలను నొక్కేశారు, జేబులో వేసుకున్నారని,తిన్నారని" ఆరోపణలు చేశారు. మాట్లాడారు. నేను వారికి ఒకటే మనవి చేస్తున్నాను. నాకు ప్రతిపక్షం మీద గౌరవం వున్నది. మా ప్రభుత్వంపైనా, అందరి పైనా నమ్మకం వుంది. కానీ మా మంత్రిగారికి ఒక చిన్న సంశయం వచ్చింది. ఏమిటంటే హైకోర్టులో విషయం పెండింగ్‌లో వున్నది కదా, సబ్ జుడీస్ అవుతుందనే మాటలు కొందరు చెబుతున్నారు. ఆ విషయం మా మంత్రి గారు కూడా చెబుతున్నారు. విధానంలో ఒకటవ విషయం ఏమిటంటే, ప్రభుత్వానికి రెవెన్యూ పెరిగిందా లేదా అనేది ఒకటి. రెండ వదేమో మంత్రి గారి ఆరోపణ స్పష్టంగా, సూటిగా వుంది ఏమిటంటే, ఏడు కోట్ల రూపాయలను దివాకర్ రెడ్డి గారు తిన్నారనే మాట. మనం అంతవరకు "తిన్నాడనే మాటకు" వీరు చెప్పే మాట ఏమిటంటే, ఈ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు కూడా ఒక మంత్రి మరొక సహచర మంత్రి పైన కంప్లైంట్ చేసిన పరిస్థితి లేదు. అలాంటిది అంత స్పష్టంగా మంత్రి గారు ఆరోపణ చేసినప్పుడు, నేను భయపడాల్సినటువంటి అవసరం లేదని చెబుతున్నాను. ఈ ప్రభుత్వం కూడా ఆ విషయమ్మై ఆందోళ న చెందాల్సినటువంటి అవసరం లేదు. ఇది హైకోర్టులో సబ్ జుడీస్ కాదు. ఇసుక వేలంపై నాపై వచ్చిన ఆరోపణ మినహా వేరే విషయాలన్నింటిపై ఏ విధంగా ఆరోపణలు రాలేదు. ఆ ఒక్క విషయం మినహా మిగితా వాటిపై మరల విచారణ జరిపారు. లీజు విషయంలో ఎటువంటి అవకతవకలు జరిగినట్టు రుజువు కాలేదు. అందుకనే సబ్ జుడీస్ కాలేదు. అలా రుజువై వుంటే కేసు సబ్ జుడీస్ కావడానికి అవకాశం వుంది. కానీ మంత్రిగారు డబ్బు తిన్నారా, లేదా అనేటటువంటి ఒక్క విషయానికైతే, It is not sub judice, దయచేసి నేను సభకు మీ ద్వారా మనవి చేస్తున్నాను ఏమిటంటే ఆ ఆరోపణల విషయమ్మై సభ ద్వారా మీరు "హౌస్ కమిటి" ని వేయండి. అందులో ప్రతిపక్ష నాయకుడు వుంటారు. సభ్యులుగా మా తరుపున వుంటారు.

(సభలో చప్పట్లు)

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి: కావాలంటే ప్రతిపక్ష నాయకుడి అధ్యక్షతన మీరు "హౌస్ కమిటీని" వేయండి. నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. మా తరుపున వున్న వాళ్లే అధ్యక్షుడిగా వుండాలనేటటువంటిది నాకు ఏమి లేదు. కావున దయచేసి హౌస్ కమిటీని వేయవలసిందిగా నేను కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అదే కాంగ్రేసు పార్టీకి వున్న చిత్త శుద్ధి. గతంలో తెలుగు దేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు వచ్చిన ఆరోపణలపై ఎప్పుడు ఇలాంటి నిర్ణయం తీసుకున్న దాఖలాలు లేవు.

(అంతరాయం)

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి: మీ ద్వారా సభకు చేసే మరో మనవి ఏమిటంటే హౌస్ కమిటీ అంటే రెండు, మూడేండ్లు కాలం వెళ్లిబుచ్చకుండా, అలాకాకుండా త్వరగా నెలన్నరో, రెండు నెలల లోపల సభకు నివేదిక ఇచ్చేవిధంగా దయచేసి టైమ్ కూడా నిర్ణయించి హౌస్ కమిటిని వేయవలసిందిగా మిమ్ములను కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, మీరు ఇంకో మంత్రిగారైన శ్రీ గొల్లపల్లి సూర్యారావు గారిని కూడా సభకు పిలిపించండి. వారు చెప్పే విషయాలను కూడా సభలో విందాం.

(అంతరాయం)

శ్రీమతి పి.సబిత: అధ్యక్షా, ఆదేశం ఇచ్చారు కాబట్టి రెండు నెలల్లో ఉత్తర్వులు పంపవలసిందిగా హై కోర్టు వారికి ప్రభుత్వం తరుపున వ్రాయడం జరిగింది. విషయం హై కోర్టులో నిల్వలో, పెండింగ్‌లో వుంది కాబట్టి ఇక్కడ సభలో హౌస్ కమిటీ వేయడం సబబు కాదేమోననిపిస్తుంది.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, హై కోర్టులో సబ్ జుడీస్ అయ్యింది కాబట్టి, విషయం ఏమిటంటే ఇద్దరు మంత్రుల పరస్పర ఆరోపణలు కదా.

(అంతరాయం)

శ్రీమతి పి.సబిత: అధ్యక్షా, సభ్యులు విషయాన్ని కొంచెం ఆలోచించాలి. అట్లాంటప్పుడు వారు ఇద్దరు మంత్రులపై ప్రశ్న వేయాల్సి వుండేది. ప్రశ్న ఇసుక వేలానికి సంబంధించినది. ఇసుకకు సంబంధించి సమాధానం చెబుతున్నాను. మీరు ప్రశ్న ఒకటి వేసి, ఇంకో ప్రశ్నకు సమాధానం చెప్పమంటే ఎటా? ప్రశ్న ఒకదాని మీద వేసి, ఇంకోదాని మీద కమిటి వేయమంటే ఎలాగండి?

శ్రీ దాడి వీరభద్రరావు: సార్ కమిటీ వేయమని మంత్రి, శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి గారే చెప్పారు. ప్రభుత్వం వేయడానికి వెనుకంజ వేస్తున్నది. ఇందులో ఏదో లోపం వుంది కాబట్టే, విషయాన్ని ప్రక్క దారి మళ్లించేందుకే మంత్రి గారు కమిటీ వేయడానికి ముందుకు రాలేకపోతున్నారు.

మిస్టర్ ఛైర్మన్: శ్రీ దాడి వీరభద్రరావు గారు ప్లీజ్ కూర్చోండి. సెకండ్ క్వశ్చన్ ఈజ్ పోస్ట్‌పోండ్. నెక్ట్స్ థర్డ్ క్వశ్చన్.

(అంతరాయం)

(కమిటీ వేయాలని సభలో ప్రతిపక్షాల నుండి నినాదాలు వినిపించాయి.)

శ్రీ ఎలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్: మంత్రి, శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి గారి కోరికను మన్నించాలి.

మిస్టర్ ఛైర్మన్: శ్రీ రాజేంద్ర ప్రసాద్ గారు కూర్చోండి. మీరు కూర్చోండి.నేను మాట్లాడతాను.

(అంతరాయం)

ఉ. 10.40

(హౌస్ కమిటీ వేయాలి – అంటూ తెలుగుదేశం పక్షానికి చెందిన సభ్యులు నినాదాలు చేయసాగేరు. )

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావు గారూ మీరేం మాట్లాడుతున్నారు? Please take your seat. నేను మాట్లాడుతున్నాను కదా. It is a delicate matter. The Minister said that they are not agreeing for the House Committee.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, ఒక ఇన్ఫర్మేషన్ ఉంది. హైకోర్ట్ already directions ఇచ్చేసింది. ఇందులో సమాధానాలు కూడా చెప్పారు. అధ్యక్షా. The information received from the Government Pleader for Industries is that no official copies are received from the High Court and further action will be taken in the matter as per the directions of the High Court of Andhra Pradesh అని అన్నారు. వినండి సార్. ఇది సబ్‌జుడిస్ కాదని తేలిపోయింది. Already directions వచ్చేసింది కాబట్టి దాని ప్రకారంగా ఇందాక సమాధానంలో కూడా మంత్రిగారు ఒకటి చెప్పారు. హైకోర్ట్ ఆర్డర్ ఇచ్చింది. దాని మీద ప్రభుత్వ కార్యదర్శి చేత ఎంక్వైరీ జరిపించడానికి అని అనుకున్నాం అని వారు సమాధానం చెప్పారు. ప్రభుత్వ కార్యదర్శి ఇద్దరు మంత్రుల మీద ఏ విధమైన విచారణ జరిపించగలరు సర్? He is subordinate to the Ministers Sir. Definite గా we require a judicial enquiry or House Committee. Judicial Enquiry వారి ఎం.పీ.యే డిమాండ్ చేశారు. తరువాత ఇంకొకటి సర్, ఏ మంత్రిగారి స్టేట్‌మెంట్ అయినా, డెసిషన్ అయినా entire Government is jointly and severally responsible. It is the Collective responsibility. ఒక మంత్రి గారు హౌస్ కమిటీ వేయండి, నేను సిద్ధంగా ఉన్నాను అని చెప్పినప్పుడు, it is a decision of the Government అన్నప్పుడు ఇంకొక మంత్రి దానిని కాదు అనడానికి వీలు లేదు సర్. దానిని యాక్సెప్ట్ చెయ్యాలి సర్.

శ్రీమతి పి. సబితః అధ్యక్షా, ఈ రోజు ఇక్కడ గౌరవసభ్యులు ఈస్ట్ గోదావరిలో ఇసుక గురించి వచ్చే ఆదాయం గానీ, జరిగిన అవకతవకల గురించి అడిగారు అధ్యక్షా. ఈస్ట్ గోదావరి ఇసుకలో వచ్చిన అవకతవకలు ఏమైనా ఉన్నాయా అని కోర్టుకు పోవడం జరిగింది గానీ ఇద్దరు మంత్రుల కామెంట్ మీద కాదు అధ్యక్షా. ఇద్దరు మంత్రులు బయట

మాట్లాడుకున్న మాటల మీద ప్రశ్న రాలేదు అధ్యక్షా. ఆ మంత్రుల మీద ప్రశ్న వచ్చి ఉంటే ఆ మంత్రులు సమాధానం చెప్పే వాళ్లు అధ్యక్షా.

ఈస్ట్ గోదావరిలో ఇసుకపైన వచ్చిన ఆదాయం గురించి, దాంట్లో జరిగిన అవకతవకలు గురించి అడిగారు అధ్యక్షా. ఈ ప్రభుత్వం రాక ముందు చివరి సంవత్సరంలో ఇసుక మీద ఆదాయం మూడున్నర కోట్లు వచ్చింది అధ్యక్షా.

(ప్రతిపక్షాల నుంచి అంతరాయం)

ఒక నిముషం నన్ను చెప్పనివ్వండి. మీరు అడిగిన ప్రశ్నకు సమాధానమండి. మీరు అడిగినప్పుడు వినాలండి. మీరు అడుగుతున్నదానికి సమాధానం చెపుతున్నాను కదా వినాలండి. సమాధానం వినడానికి సిద్ధంగా లేకపోతే ఎలా అంటారండీ?

( హౌస్ కమిటీ వెయ్యాలని తెలుగుదేశం పార్టీ సభ్యులు డిమాండ్ చేశారు.)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : ఒక ప్రశ్న వచ్చింది. ప్రశ్నకు మంత్రిగారు సమాధానం ఇచ్చినారు. మధ్యలో బయట న్యూస్‌పేపర్‌లో వచ్చినటువంటిది అవన్నీ కూడా ఇక్కడ ప్రస్తావించినారు. దానికి సంబంధించి పంచాయతీరాజ్ విషయంలో పర్సనల్‌గా అతనిమీద ఒక అలిగేషన్ వచ్చింది కాబట్టి నాకు ఎటువంటి విచారణకి అయినా అభ్యంతరం లేనటువంటిది అని వారు వ్యక్తిగతంగా అతను చెప్పినటువంటిది. కన్సర్న్డ్ మినిస్టర్ చెపుతున్నారు. ఇది సాధ్యం కాదు. ఇది ప్రభుత్వం యొక్క డెసిషన్ కూడా from our side also we are very clear Sir. House committee దీనికి అవసరం లేదు. We are not agreeing for that. నా రిక్వెస్ట్ ఏమిటంటే, సభా కమిటీకి మేము ఒప్పుకోవడం లేదు. అవసరం లేదు సర్. From our side also. పేపర్లో బయట వచ్చినటువంటిది దానికి సమాధానాలు, క్లారిఫికేషన్లు అంతా అయిపోయింది సర్. ఏదైనా ఉంటే లోకాయుక్తలోనో, లేకపోతే హైకోర్ట్ లోనో, జరిగేది జరుగుతుంది. మేము ఒప్పుకోవడం లేదు కాబట్టి దీనికి వాళ్ల ఏదైనా ప్రొటెస్ట్ చెయ్యడం వంటివి చేయాలనుకుంటే చేస్తారు. Next business continue చెయ్యాలి తప్పిస్తే ఈ విధంగా స్టాల్ చేస్తామనీ, ఇలాగే కంటిన్యూ చేస్తామని చెప్పడం సరైనది కాదు అని నా రిక్వెస్ట్.

శ్రీ దాడి వీరభద్రరావు : మంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. ఒక మంత్రి గారు చాలా స్పష్టమైన అభిప్రాయాన్ని కలిగి ఉండడం నాకు చాలా సంతోషంగా ఉంది. అందులో ఏమీ తేడా లేదు. మీరు హౌస్ కమిటీ వేయాలని అంగీకరించారు కూడా.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : మీ మీద నాకు చాలా గౌరవం ఉంది సర్. మీరు ఒక పార్టీ చదువుతున్నారు. ఒక పార్టీ చెబుతున్నారు. అతను చేసినటువంటి ఎలిగేషన్స్ చెబుతున్నారు. అతను ఎలిగేషన్స్ విత్‌డ్రా చేసుకున్నప్పుడు ఎందుకు మాట్లాడడం లేదు? ప్లీజ్ . మనము క్రిటిసైజ్ చేయదలచుకుంటే స్ట్రీట్స్‌లోకి పోదాం. స్ట్రీట్స్‌లోకి పోయి రాజకీయం చేసుకుందాం. బయటకు పోయి రాజకీయం చేసుకుందాం. There is a limit sir. . ఛైర్మన్‌గారూ దయచేసి ఇది ఇంతటితో క్లోజ్ చేసి నెక్స్ట్ క్వశ్చన్‌కి పోవాలి అని నా రిక్వెస్ట్.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : మంత్రిగారూ ఇది కూడా ఎగ్జామిన్ చేయండి సర్. దయచేసి హౌస్ కమిటీ ఎపాయింట్ చేయమనండి.

మిస్టర్ ఛైర్మన్ : వన్ అవర్ అయిపోయింది. క్వశ్చన్ అవర్ అయిపోయింది. మిగతా క్వశ్చన్స్ ఉన్నాయి.

(అంతరాయం)

They are not willing. మీరు కూర్చోండి. They are not agreeing.

**CAGE CULTURE IN THE COASTAL AREAS**

Qn.No.12 (2031)

MR.CHAIRMAN: Question No. 12 is postponed at the request of the Members.

ఉ.10.50

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : మేము ప్రొటెస్టు చేస్తామండి.

('హౌస్ కమిటీ వేయాలి' – అని తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు నినాదాలు చేశారు.)

అధ్యక్షా, ఒక దురదృష్టకరమైన పరిస్థితి వచ్చింది సభలో. మీ నాయకత్వంలో ఈ శాసన మండలి సమావేశాలు జరుగుతూ వుండగా మనందరి సమక్షంలో ఒక సీనియర్ మంత్రి గారు ఛాలెంజ్ చేశారు. 'నా మీద ఎలిగేషన్సు ఒక మంత్రి గారు చేశారు, దాని మీద ఎంక్వయిరీ వేయండి' అని ఛాలెంజ్ చేశారు. నేను దానిని మీకు వదలిపెడుతున్నాను సార్. Wisdom of the Chairman నేను మిమ్మల్ని ఫాలో అవుతాను. అంత పెద్ద ఎలిగేషను చేశాక హౌస్ కమిటీ వేయమని మినిస్టరు గారు అంటే, Is it not the common responsibility of the House? సభను ఎడ్జర్న్ చేసి, ఆ అంశం తేలేక కంటిన్యూ చేస్తే సభ సజావుగా నడుస్తుందని నా ఉద్దేశ్యం. లేకపోతే మేము ప్రొటెస్టు చేస్తాము. హౌసుని ఆర్డరులో పెట్టండి.

శ్రీ డి. రామిరెడ్డి : హౌస్ కమిటీ వేయమని మా పార్టీ తరపు నుంచి కూడా మేము అడుగుతున్నాం అధ్యక్షా.

('హౌస్ కమిటీని వేయాలి' అంటూ నినాదాలు చేస్తూ తెలుగుదేశం పక్షానికి చెందిన సభ్యులు తమ తమ స్థానాల నుంచి ముందుకు వచ్చి, ఛైర్మన్ పోడియం ముందు కూర్చున్నారు.)

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : బాధ్యత కలిగిన మంత్రి గారు అంగీకరించినపుడు ప్రభుత్వం అంగీకరించడానికి ఏం అభ్యంతరం?

MR. CHAIRMAN: The concerned Minister is not agreeing for the constitution of a House Committee. Please ask your Members to resume their seats.

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, నాకొక చిన్న అనుమానం. ఇసుక టెండర్ల వల్ల తూర్పు గోదావరిలో ఆదాయానికి గండి పడిందని ఆవేదనా? లేకపోతే ఇద్దరు మంత్రులు మాట్లాడినదాని మీద సమాధానం కావాలనా? నేను చెప్పేది వినండి. నాలుగున్నర సంవత్సరాల కిందట మూడున్నర కోట్ల రూపాయల ఆదాయం తూర్పు గోదావరి జిల్లాకు వస్తోంది. అంటే ఆదాయం పెరిగినట్లా తగ్గినట్లా?

( అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఈ సభలో మామూలుగా ఒక పద్ధతి ఉంటుంది. ఒకరు మాట్లాడుతూవుంటే మరొకరు కూర్చోవడం, వారు అడిగిన దానికి మంత్రులు జవాబివ్వడం, ఆ జవాబు సంతృప్తికరంగా లేకపోతే మళ్లీ మాట్లాడటం వంటివి ఉంటాయి. కాని రాజేంద్రప్రసాద్ గారు బహుశా రాష్ట్ర సంఘానికి నాయకులనో ఎందువల్లనో నాకు తెలియదు. సబిత గారు మాట్లాడుతూ వుంటే, లేడీ అనే మర్యాద కూడా లేకుండా, 'మీరు ఏమిటండీ మాట్లాడేది' అంటే, వీరభద్ర రావు గారూ, మీకు సబబుగా అనిపిస్తోందా?

(సభ్యులు శ్రీ వై.వి.బాబూ రాజేంద్ర ప్రసాద్ నుంచి అభ్యంతరాలు)

అదుగో మళ్లీ. ఒక మెంబరు సభలో వాతావరణాన్ని భంగపరుస్తున్నాడు, ఈ సభను అగౌరవం చేస్తున్నాడు, ఒక్క మనిషి వల్ల కలుషితం అయిపోతోంది. నేను ఒకటే రిక్వెస్టు చేస్తున్నాను. వీరభద్రరావు గారూ, మీరు ప్రతిపక్ష నాయకులుగా చెప్పండి. మీరు మాట్లాడుతూ వుంటారు, అపుడు నేను కూర్చోవాలా వద్దా? నేను మాట్లాడుతున్నపుడు మీరు కూర్చోవాలి. మరీ ముఖ్యంగా ఒక లేడీ ఆన్సర్ చేస్తూ వుంటే ఏమిటండీ ఆ గలాభా? ఏదో ఈ సభంతా మీ చంకలో ఉన్నట్లు వ్యవహారం చేస్తే ఎట్లా? ఇది మర్యాద కాదు. మీకు ఆన్సర్ తృప్తిగా లేకపోతే, మీకు అడిగే పద్ధతి ఉంది. ఎవరైనా లేవండి. ప్రొటెస్టు చేయండి.

( సభ్యులు శ్రీ పొగాకు యాదగిరి నుంచి అభ్యంతరం.)

నిన్న కూడా నువ్వు తీర్మానం అయినాక కేకలు పెడుతున్నావు. నినాదాలు చేశావు. సభలోనా నినాదాలు ఇచ్చేది?

శ్రీ పొగాకు యాదగిరి : అవి కేకలు కావండి. వి.పి. సింగ్ గారి మీద ఉన్న అభిమానం, గౌరవం.

మిస్టర్ ఛైర్మన్ : యాదగిరి గారూ, మీరు దానిని రైట్‌గా చెప్పారు. చాలా మంది అన్నారు, అది ఒక పవిత్రమైన అకేషన్. వి.పి. సింగు గారికి నివాళి ఇచ్చే సందర్భం . దానిలో ఏమిటండీ, జిందాబాద్‌లు? I have taken this seriously. అందరూ నివాళులు చెప్పేక అమర్‌హై అని చెప్పడం అవసరమా? ఇదేమన్నా స్ట్రీట్ కార్నరా? I am referring this issue to the Committee of Privileges. You have denigrated yesterday's occasion. పవిత్రమైన సందర్భం. అందరు మెంబర్సూ మాట్లాడేరు.

ఉ.11.00

ఇదేమైనా స్ట్రీట్ కార్నర్ మీటింగ్ అనుకొంటున్నారా? అంత పెద్ద మనిషికి ఎంతో పవిత్రంగా మాట్లాడి నివాళులు అర్పించాము.

(అంతరాయం)

నీకు పవిత్రత తెలియదు, ఏమీ తెలియదు. దయచేసి కూర్చోండి.

శ్రీ పి. యాదగిరి : 'అమర్ రహే' అనడం కూడా తప్పేనా చెప్పండి.

(అంతరాయం)

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : మీరు సబ్జక్టుని డైవర్ట్ చేయడానికే చెపుతున్నారు. హౌజ్ కమిటి వేస్తారా లేదా చెప్పండి.

శ్రీ కె. రోశయ్య : నాకేమీ అర్థం కావడంలేదు. ఒక మెంబర్ అటుగానీ, ఇటు గానీ డిక్టేట్ చేసి చెప్పు, రా, కూర్చో, లే ఏమిటి ఇది. చిన్న పిల్లలు కూడా ఈ విధంగా అనరే. సభని గౌరవ ప్రదంగా నడుపుకొందామని రాజేంద్రప్రసాద్ గార్కి, దయచేసి చెపుతున్నాను. మీరు ఏ విషయాలను అడగదలచుకొన్నా అడగవచ్చు. వాటికి సమాధానం వస్తుంది. సమాధానం రాకపోతే మరలా అడగడానికి గానీ, ప్రొటెస్ట్ చేయడానికి గానీ హక్కు ఉంటుంది. మీరు ఇదివరకు కూడా కౌన్సిల్‌లో ఉన్నారు. ఇట్లా వ్యవహారం చేయడం కొత్తగా నేర్చుకోంటున్నారామో నాకు తెలియదు. తీర్మనం మనం చేసి, సంతాపం ప్రకటించి, హౌజ్ అడ్జర్న్ చేసిన తరువాత సభలో నినాదాలు ఇస్తారా? ఎక్కడ నేర్చుకొన్నారో చెప్పండి.

శ్రీ పి. యాదగిరి : అది రాజకీయం కాదు.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : నూటికి నూరుపాళ్లు కాదు వెయ్యి పాళ్లు రాజకీయం.

(అంతరాయం)

MR.CHAIRMAN : That shows the indiscipline and mis-conduct of the Member.

SRI K. ROSAIAH: What is this? I agree to refer it to the Privilege Committee.

MR.CHAIRMAN : I am referring. ఈ స్లోగన్స్ చేయడం ఏమిటి? ప్రధాన మంత్రిగా పనిచేసినవ్యక్తి కీర్తి శేషులైన తరువాత, వారికి సభ నివాళులు అర్పించి, రెండు నిమిషాల పాటు శ్రద్ధాంజలి ఘటించిన తరువాత, సభలో 'అమర్ రహే' అంటూ నినాదాలు చేస్తే ఆ పవిత్రత పోయింది. ఈ సభకు ఉన్న ఇమేజీని డెనిగ్రేట్ చేస్తావా ? నిన్న

నాకు చాలా బాధ కలిగింది. I can also become like him. I have taken seriously yesterday. ఏమిటండీ అకేషన్.

(అంతరాయం)

శ్రీ పి.యాదగిరి : నేను అమర్ రహే అన్న స్లోగన్స్‌ని మంచి ఉద్దేశ్యంతో ఇచ్చాను. తప్పు అయితే యాక్షన్ తీసుకోండి. ఆయనపై నాకు ఉన్న గౌరవంతో జోహార్ అన్నాను. జోహార్ అంటే....

మిస్టర్ ఛైర్మన్ : పొలిటికల్ స్లోగన్లా ? మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారా?

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, అసలు సమస్య ఇసుక గురించి వచ్చిందని అన్నారు. మంత్రి గారు లేచి చెప్పారని అనుకొంటాను. హై కోర్టులో ఎవరో పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ పిటీషన్ వేయడం జరిగింది. దానిపై హై కోర్టు విచారణ చేయాలని ఆదేశాలు ఇచ్చింది. దీనిపై ప్రభుత్వం విచారణ చేస్తోంది. ఆ విచారణ పూర్తి అయిన తరువాత, మనకు తృప్తి కరంగా లేకపోతే, హై కోర్టు విచారణ చాలదు మనం మరో విచారణ వేసుకొందామంటే ఒక రకంగా ఉంటుంది. హై కోర్టు కంటే మన హౌజ్ కమిటి ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది, హై కోర్టు డైరెక్షన్‌ని మనం లెక్క చేయవద్దు అనే మాట అంత గౌరవ ప్రదంగా వుండదు, దయచేసి ఆలోచించండి.

దివాకరరెడ్డి గారు తాను నిర్దోషిని కాబట్టి, ధైర్యంగా లేచి, ప్రభుత్వం తరపున కాదు సుమా, తను వ్యక్తిగతంగా తనపైన ఆరోపణ వచ్చింది కాబట్టి, నిజాయితీగా ఉన్నావాడు కాబట్టి నా పైన విచారణకి హౌజ్ కమిటీ వేయండి సభ అంగీకరిస్తే అన్నారు. కానీ గవర్నమెంట్ వైపు నుండి నేను మనవి చేసేది ఒక్కటే. హై కోర్టు నుండి ఒక డైరెక్షన్ వచ్చిన తరువాత, విచారణలో ఉన్నప్పుడు మనం మరో హౌజ్ కమిటీకి వెళ్లడం ఎంత వరకు సబబు? దయచేసి ఆలోచించండి. ఇది సబ్ జుడీసా అంటే చాలా దూరం వెళ్లాల్సి వస్తుంది. కోర్టు గొప్పా, మనం గొప్పా అనే వివాదాలు అక్కరలేదు. ఈ విషయంలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు రావడం జరిగింది. కొన్ని పేపర్స్‌లో కూడా వచ్చాయి. ఒక సందర్భంలో గొల్లపల్లి సూర్యారావు గారు కూడా మాట్లాడారు. వాటిల్లో ఏమి ఉన్నా కూడా The matter has gone to High Court. The High Court gave categorical statement to enquire it. ఆ స్టేజ్‌లో నా అప్పీల్ ఏమంటే, please wait. రెండు నెలల్లోపు అని గడువు ఇచ్చారు. ఆ రెండు నెలల్లో ఎంక్వైరీని చూసి, దాని తరువాత ఏదైనా చర్చించి, మరొకటి అవసరమనుకొంటే బాగుంటుందా లేకపోతే, హై కోర్టుతో ఒక రకమైన వాదానికి దిగినట్లు అవుతుంది.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : వాస్తవాలు మీకు తెలుసు. ఆ పంచాయితీకి మీరే పెద్దగా వ్యవహరించారు కదా. ఆ విషయాలు సభ్యులకు అర్థం కావడం లేదు. వాస్తవాలు మీకు తెలుసు కాబట్టి చెప్పండి.

శ్రీ కె. రోశయ్య : ఏమి మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు. వారు అప్పుడే సర్వసంగ పరిత్యాగులులాగా, నాకే అన్ని విషయాలు తెలుసు అన్నట్లు 'మీరే మధ్యవర్తిగా ఉన్నారుకదా అంటే ఎట్లా. నేను మధ్యవర్తిగా కాదు. నేను ఆ వ్యవహారాలు చూసి, రికార్డు పూర్వకంగా పరిశీలిస్తే మీరు బహుశా విన్నారో లేదో లేకపోతే ఉత్సాహంలో వినడానికి ఇష్టం

లేదో, చాలా క్యాటగారికల్‌గా చెప్పాను. రికార్డ్స్ చూశాను నేను. దివాకరరెడ్డి గారి ప్రమేయం ఇసుమంతైనా లేదు. నోటి మాట చెప్పినట్లుగా కానీ, ఆయన జోక్యం చేసుకొన్నట్లు కానీ ఎక్కడా లేదు, లేదు లేదు అనే మాట చెప్పాను. అయితే, నా మాట ఫైనల్ కాదు. ఈ రోజు హై కోర్టు ఈ విషయాన్ని చూడమన్నది. మంత్రిగా నేను చెప్పాను కాబట్టి నా మాట ఫైనల్ అనుకొంటున్నారా? పొరపాటున కూడా నేను అనుకోవడం లేదు.

(అంతరాయం)

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : ఆరోపణలు మంత్రి గారు చేశారు.

శ్రీ కె. రోశయ్య :రాజేంద్ర ప్రసాద్ గార్కి మరీ మరీ రెక్వెస్ట్ చేస్తున్నాను. మీరు పెద్దలు, పూజ్యులు రామయ్య గారి ప్రక్కన కూర్చొన్నారు. వారి బిహేవియర్ చూసైనా నేర్చుకోండి. ప్రతి దానికి అడ్డుపడడం ఏమిటి?

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : మీరు పెద్దలు, పూజ్యులు నేను చెప్పేది వినండి.

శ్రీ కె. రోశయ్య : నేను వినను. I am on my legs. I am not yielding వీరభద్రరావు గారు మీరైనా చెప్పండి.

(అంతరాయం)

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : అధికారం ఉంది కదా అని మీ ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తే ఎటా?.

శ్రీ కె. రోశయ్య : అధికారం ఉన్న వాళ్లే పరిపాలన చేస్తారు. ఆయన కేకలకు నేను ఈల్డ్ కావడం లేదు.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : తెలివితేటలు అనుకొంటున్నారు.

శ్రీ కె. రోశయ్య : తెలివితేటలా? చావు తెలివితేటలు ఎవరికి ఉన్నాయో దేశానింతా తెలుసు. నోటికి వచ్చినట్లుగా మాట్లాడి సభలో గలీజ్ చేయబోకు. నేను తెలివితేటలు ఉన్నాయని అన్నానా? అపారమైన తెలివితేటలు కలిగిన వాడివి నువ్వు. నీ కంటే ఎవరున్నారయ్యా.

(అంతరాయం)

ఇప్పుడు నీవు ఏమి అన్నావు? చెప్పండి నాగేశ్వరరావుగారు, వీరభద్రరావు గారు.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : వీరన్న తరువాత అన్నాను.

SRI K. ROSAIAH : With your permission, I want to move a resolution to send him out. There is no other way. నావి అతితెలివితేటలని అంటాడా.

(అంతరాయం)

శ్రీమతి సిహెచ్. గంగా భవాని: రోశయ్యగారి లాంటి వారిని ఆ మాటలా అనేది. మీరు కంట్రోల్ చేయండి.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : వీరభద్రరావు గారు, మీరన్నా నాగేశ్వరరావు గారన్నా ప్రతి సభ్యుడు అన్నా నేను గౌరవంతో వున్నాను. ఎవరైనా మాట్లాడుతుంటే నేను కూర్చొని వింటుంటాను. నేను కూడా అదే ఎక్స్‌పెక్ట్ చేస్తాను. నేను నిలబడి మాట్లాడుతుంటే, మీరు అడ్డం చెప్పవద్దు అన్నాను. నిల్చుని ఒకమాట, కూర్చొని ఒక మాట వద్దండి. మనం సభను గౌరవ ప్రదంగా నడుపుకొందాము. ఈ సభ ఔన్నత్యాన్ని పోగొట్టుకోకుండా కాపాడుకొందాము. దీనికి సంబంధించినంత వరకు వారు ఎవరో అడిగారు. మీరే మధ్యవర్తిగా ఉన్నారని అన్నారు. నేను రికార్డ్ పరిశీలించాను. జే.సి. దివాకరరెడ్డి గారి ప్రమేయం ఏమీ లేదు.

ఉ. 11.10

20 కోట్ల రూపాయలు చెల్లించాల్సినటువంటి ఆక్షన్ దారుడు, 10 కోట్లు మాత్రమే చెల్లించి, మిగతా 10 కోట్ల రూపాయలు నేను ఇన్‌స్టాల్‌మెంట్‌లో ఇస్తానని కలెక్టర్‌ను అప్రోచ్ అయ్యాడు. కలెక్టర్ గారు నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ఇవ్వాలని పర్మిషన్ ఇచ్చారు. అంతకు మించి రికార్డుల్లో ఏమీ లేదు. దివాకర్ రెడ్డి గారి ప్రమేయం లేదని మరొకసారి కూడా చెబుతున్నాను. అయిన కూడా, హైకోర్టు తీర్పు వచ్చిన తర్వాత, ఆ తీర్పునకు నేను బద్దుడనై వుండాలి గాని, నేను తీర్పు చెప్పాను. నేను లెక్కలు చూశాను. ఇంక ఎందుకు హైకోర్టు అని నేను అనడం లేదు కదా, హైకోర్టు తీర్పును గౌరవిస్తూ, ఆ విచారణ సాగిద్దాం. విచారణ చూసిన తర్వాత ఏదైనా వుంటే డిస్కస్ చేయవచ్చు. ఏవరిని కూడా ఈల్డ్ చేయడానికి గాని, ఈ ప్రభుత్వ ఉద్దేశం ఏదో తప్పు జరిగితే, అధికారి చేశాడా? మంత్రి చేశాడా? శాసన సభ్యుడు చేశాడా? ఎవరు చేశారన్నది చూసి, తగ్గినటువంటి రీతిలో చర్య తీసుకోవడమే మా ఉద్దేశం కాని, కప్పి పుచ్చి రక్షించేడానికి ప్రయత్నం లేదు. నూటికి నూరుపాళ్లు చెబుతున్నాను. అలాంటి దిక్కుమాలిన పరిస్థితి దీనిలో లేనే లేదు. ఉండవల్సిన అవసరం లేదు. హైకోర్టు తీర్పును గౌరవిద్దాం. ఆ విచారణ కాన్వీండీ. అదైన తర్వాత హైకోర్టు ఫైనల్‌గా, ఆ ఎంక్వైరీ రిపోర్టును చూసిన తర్వాత, ఏమి చెబుతారో, చూసి అప్పుడు కావాలంటే మరొకసారి చేయవచ్చు.

MR.CHAIRMAN: I am not allowing. Question hour is over and rest of the questions are deemed to have been answered..

(అనుబంధము)

Now the House is adjourned for tea break for Fifteen minutes.

(The House then adjourned at 11.12.A.M. for tea break for Fifteen minutes)

మ. 11-50

(The House reassembled at 11.55 a.m.)
(Mr. Chairman in the Chair.)

MR. CHAIRMAN : Matter Under Rule 311 is postponed. All the papers including the Agenda are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Andhra Pradesh Education (Amendment) Ordinance, 2008 (A.P. Ordinance No. 14 of 2008), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.
2. A copy of the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Ordinance, 2008 (A.P. Ordinance No.15 of 2008), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

## సభా సమక్షంలో పెట్టిన పత్రము

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 30th November, 2008.

## సంతాప ప్రతిపాదనలు

మిష్టర్ స్పీకర్ : 1. ''ఆంధ్ర ప్రదేశ్ శాసన పరిషత్తు మాజీ సభ్యుడు శ్రీ పి. భుజంగ రావు గారి మృతి పట్ల ఈ సభ తన తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది.

శ్రీ పి. భుజంగ రావు గారు 1933 మార్చి 26 వ తేదీన కడప జిల్లా జమ్మలమడుగు ప్రాంతంలో జన్మించారు. వీరు 1970, 1976 సంవత్సరాలలో కడప, అనంతపురం మరియు కర్నూలు ఉపాధ్యాయ నియోజక వర్గం నుండి గెలుపొంది రాష్ట్ర శాసన మండలికి 1970 నుండి 1982 వరకు 12 సంవత్సరములు ఎమ్మెల్సీగా పని చేశారు. వీరిది సాధారణ జీవితం. వీరు కడప జిల్లాలోని చిన్నమండెం, ప్రొద్దుటూరు, రాయచోటి ఉన్నత పాఠశాలల్లో ఆర్ట్స్ టీచర్గా పని చేశారు. వీరు 1980 సంవత్సరంలో ప్యాప్టో ఛైర్మన్గా పని చేశారు. 1959లో రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్తును ఏర్పాటు చేసి ఉపాధ్యాయ సమస్యలకు కృషి చేశారు. వీరు ఉపాధ్యాయ సంఘాల ఐక్యత కోసం ఎనలేని కృషి చేశారు. వేంకటేశ్వర, ఆంధ్ర యూనివర్శిటీలలో సెనేట్ మెంబరుగా కూడా పని చేశారు.

వీరు 2008 సంవత్సరం అక్టోబర్ 12 వ తేదీన మరణించారు.

2. ''ఆంధ్ర ప్రదేశ్ శాసన పరిషత్తు మాజీ సభ్యుడు శ్రీ ఐ. ఓబయ్య గారి మృతి పట్ల ఈ సభ తన తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది.

స్వాతంత్ర్య సమర యోధులైన శ్రీ ఐ. ఓబయ్య గారు 1918 ఫిబ్రవరి 17 వ తేదీన అనంతపురం జిల్లా కంబదూరు మండలం, కంబదూరు గ్రామంలో జన్మించారు. వీరు క్విట్ ఇండియా ఉద్యమ సందర్భంలో 6 నెలలపాటు జైలు శిక్ష అనుభవించారు. వీరు 1972 – 1978 సంవత్సరములలో అనంతపురం జిల్లా స్థానిక సంస్థల నుండి రాష్ట్ర శాసన మండలికి ఎన్నికైనారు. వీరు రెండు పర్యాయాలు కంబదూరు సమితి అధ్యక్షునిగా, జిల్లా పరిషత్తు వైస్

ఛైర్మన్‌గా, యస్.వి. యూనివర్సిటీ సెనేట్ మెంబర్‌గా, అనంతపురం జె.యన్.టి.యు.సి. కార్య నిర్వాహక సభ్యులుగా, కోఆపరేటివ్ సొసైటి కళ్యాణదుర్గం ఛైర్మన్‌గా మరియు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఆగ్రో ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా పని చేశారు. జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2008 సంవత్సరం నవంబర్ 6 వ తేదీన మరణించారు. వీరి వయస్సు 90 సంవత్సరాలు.

3. "ఆంధ్ర ప్రదేశ్ శాసన పరిషత్తు మాజీ సభ్యుడు శ్రీ యం . జె. మాణిక్య రావు గారి మృతి పట్ల ఈ సభ తన తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది.

శ్రీ మోకిని జాన్ మాణిక్య రావు గారు 1926 మే 23 వ తేదీన గుంటూరు జిల్లా నర్సాయపాళెం గ్రామంలో జన్మించారు. వీరు 1974 వ సంవత్సరం నుంచి రెండు పర్యాయాలు శాసన మండలి సభ్యులుగా ఎన్నికైనారు. వీరు అనుబంధ కళాశాల ఉపాధ్యాయుల సంఘం జనరల్ సెక్రటరీగా, అఖిల భారత ఉపాధ్యాయుల సమాఖ్య ప్రెసిడెంట్‌గా మరియు ఉపాధ్యాయ సంఘాల సలహాదారునిగా పని చేశారు. వీరు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశారు.

వీరు 2008 సంవత్సరము నవంబర్ 16 వ తేదీన మరణించారు. వీరి వయస్సు 82 సంవత్సరాలు.

మ.12.00

వారు సభ్యులుగా ఉన్నప్పుడు నేను కూడా సభ్యునిగా ఉన్నాను. మరియు వారు ఉధ్యమాలు నడిపి కాలేజీ ఎయిడెట్ టీచర్స్‌లో సర్వీసు భద్రత కోసం చట్టపరమైన చర్యలు తీసుకొని, వారి ఉధ్యమ కాలంలో ఒక చట్టాన్ని కూడా తీసుకురావడం జరిగింది. ఉధ్యమ నాయకుడు ఎలా ఉంటాడో, బహుశా శ్రీ మోకిని జాన్ మాణిక్య రావుగారి నిర్వచనం సరిపోతుందని నేను అనుకుంటాను. మరి కాలేజీలో యాజమాన్యానికి, ఉపాధ్యాయ సంఘాలకు, విద్యార్థులకు వారంటే ఎనలేని గౌరవము, ప్రేమ ఉండేది. కారణమేమంటే, వారు ఎల్లప్పుడు కూడా అంకిత భావంతో పనిచేసి విద్యార్థులకు, యాజమాన్యానికి ఒక మంచిపేరు తీసుకురావాలని ఉపాధ్యాయ సంఘాలకు, ఉపాధ్యాయులకు ప్రత్యేకించి చెప్పేవారు. ఆ నాడు ఉపాధ్యాయ సంఘాలు ఆవిధంగా పనిచేసాయి. శ్రీ మోకిని జాన్ మాణిక్యరావు గారి యొక్క జీవితాశయం కూడా ఉపాధ్యాయులు సమాజానికి, దేశానికి సేవ చేయాలని, ఆవిధంగా చేసి చూపించారు. కష్టలను భరించారు, త్యాగాలు చేసి చూపించారు. అధికారానికి పదవులకు దూరంగా ఉన్నారు. నిస్వార్ధజీవి ఆ మహనీయుడు.

నేను ఈ సభ తరపున, ఆ ముగ్గురి ఆత్మలకు శాంతకలగాలని కోరుతున్నాను. వారి ముగ్గురి మరణానికి సంతాపం తెల్పుతూ, రెండు నిముషాలు మౌనం పాటిద్దాం.

(రెండు నిమిషాలు మౌనం అనంతరం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: స్పెషల్ మెన్షన్ అడిగాము సార్.

MR. CHAIRMAN : I have some announcements to make. Let me read them first.

## ప్రకటనలు

### 1) ప్యానెల్ వైస్ చైర్మెన్ నియామకం గురించి

I am announce to the House that I have nominated the following Members to be on the Panel of Vice-Chairman for the VI Session of Andhra Pradesh Legislative Council .

1) Sri Vasireddy Varada Rama Rao
2) Sri B Kamalaker Rao
3) Dr. Rayapati Srinivas
4) Dr. Masala Padmaja

### 2) రవాణశాఖ మంత్రికి చెందిన కార్యక్రమ ప్రదానము గురించి

I am to announce to the House that Sri Kanna Laxminarayana, Minister for Transport is on official tour abroad, Hon'ble Chief Minister has delegated his subjects to Sri Konathala Ramakrishna, Minister for Commercial Taxes for the purpose of business in the Council.

### 3) పౌరసరఫరాశాఖ మంత్రికి చెందిన కార్యక్రవ ప్రదానము గురించి

I am to announce to the House that as Sri Kasu Venkata Krishna Reddy, Minister for Civil Supplies has been away from Headquarters due to exigencies from 01-12-2008, the Hon'ble Chief Minister has delegated his subjects to Sri Konathala Ramakrishna, Minister for Commercial Taxes for the purpose of Business in the Council.

### 4)కార్మికశాఖ మంత్రికి చెందిన కార్యక్రమ ప్రదానము గురించి

I am to announce to the House that the Hon'ble Chief Minister has delegated the subjects of Sri G Vinod, Minister for Labour and Employment to Smt. J. Geetha reddy, Minister for Major Industries for the purpose of business in the Council on 5-12-2008

### 5) ఆబ్కారి శాఖామంత్రికి చెందిన కార్యక్రమ ప్రదానము గురించి

I am to announce to the House that Sri Jakkampudi Ramamohan Rao, Minister for Excise and Prohibition is undergoing medical treatment, the Hon'ble Chief Minister has delegated his subjects to Sri Dharmana Prasada Rao, Minister for Revenue for the purpose of business in the Council.

<u>అర్జీల సమర్పణ</u>

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి: అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఉర్దు అకాడమి ఆధ్వర్యంలో వివిధ రకాల వేతనాలు తీసుకుంటూ, చాలా నికృష్టమైన పద్దతిలో బ్రతుకుతున్న ఉద్యోగులకు సంబంధించి, మినిమమ్ స్కేల్స్‌ను ఇంప్లిమెంట్ చేయాలని చెప్పి సంబంధిత ఉద్యోగులందరూ పిటీషన్ ఇవ్వడం జరిగింది. దీనిని పిటీషన్స్ కమిటీకి ఫార్వాడ్ చేయవలసినదిగా తమరిని విజ్ఞప్తి చేస్తున్నాను.

SRI B CHENGALRAYUDU : Sir, I submit the petition of 188 Junior Linemen who have been selected but not posted in the Department. Kindly refer this petition to the Petitions Committee for appropriate action.

MR.CHAIRMAN: Now special mention by the Sri Puvvada Nageswara Rao.

<u>ప్రత్యేక ప్రస్తావనలు</u>

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, అంతర్జాతీయంగా క్రుడ్ ఆయిల్ ధరలు పెరిగిన ప్రతి సందర్భంలో కూడా పెట్రోలు, డీజిల్ ధరలను ప్రభుత్వాలు విజయవంతంగా పెంచుతూవచ్చాయి.. ఇవ్వాళ, అంతర్జాతీయ మార్కెట్లో దాదాపు 3వ వంతుకు అంటే 47 డాలర్లకి బేరల్ దొరుకుతున్నాయి. 150 డాలర్ల వరకూ వెళ్లింది. ధరలను పెంచిన ప్రతి సందర్భంలో కూడా మేము పెంచుతామని, ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా పెంచుతూ వచ్చారు. ఇప్పుడు భారాన్ని ప్రజలు మోస్తూ ఉన్న సందర్భం ఉన్నది కాబట్టి, ప్రస్తుతం క్రూడ్ ధరలు తగ్గి తక్కువగా అంటే 47 డాలర్లకే బేరల్ దొకుతున్నది. ఈ సందర్భంలో, పెట్రోలు, డీజిల్, కిరోసిన్ ధరలు ఏవిధంగా ఉన్నాయో, వాటిపై కంపేరిటీవ్ స్టడీ చేసి, ఆ ప్రపోర్షన్‌గా ధరలు తగ్గించాల్సిన అవసరం ఉందని భావించి, రాష్ట్రంలో ప్రతిపక్షాలుగా, గవర్నర్ గారికి మెమోరాండం ఇవ్వడానికి, మా బాధ్యతను నెరవేర్చాలని అనుకున్నాము. ఈ రెండు నెలలుగా, ఆయిల్ కంపెనీలకు కొన్ని వేల కోట్ల రూపాయలు పోగవుతున్నాయి. ఇంతకుముందు ఆయిల్ పూల్ లో ధర తక్కువ ఉందని, వారికి సహాయం చేయడానికి అన్ని మార్గాలను అన్వేషించాం. ఇవ్వాళ, ఇన్ని వేల కోట్ల రూపాయల ప్రజాధనం వారికి కట్టబెడుతున్నారు. అందుకే, ఆ ధరలను వెంటనే తగ్గించడానికి కావలసిన చర్యలను ప్రభుత్వం తీసుకోవాలి. నేను ఈ సభ ద్వారా కోరేది ఒక్కటే, ఇక్కడి ప్రభుత్వం కూడా భాగస్వాములై, ప్రజలతోపాటు స్పందించాల్సిన అవసరం ఉంది. వారు స్పందించి ఈ ధరలను త్వరగా తగ్గించడానికి కావలసిన ఏర్పాట్లను చేయాలి. లీటరుకు పెట్రోల్ మీద రూ.15, డీజిల్ మీద రూ.10, కిరోసిన్ మీద రూ.10 తగ్గించాలని మా ఆందోళనను ప్రభుత్వానికి తెలియజేస్తున్నాము.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, I had noted down, సభ్యులు శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుగారు చెప్పిన అంశం విషయంలో మాట్లాడవలసిన వారితో మాట్లాడుతున్నారు. అంతేకాకుండా, సదరు అంశం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంది. కొన్ని రాష్ట్రాలలో ఎన్నికలు జరగుతున్నాయి కాబట్టి, కేంద్ర ప్రభుత్వం కూడా ఎన్నికలు ప్రక్రియ పూర్తికాగానే, సదరు అంశానికి సంబంధించి ఒక ప్రకటన చేస్తాము, రేట్లను తగ్గిస్తామనే సూచన కూడా వారి నుండి రావడం జరిగింది. అయనా గౌరవ సభ్యులు అడిగారు కాబట్టి, మన రాష్ట్ర ప్రభుత్వం తరపున చేయాల్సిన ప్రయత్నం చేస్తాం.

MR.CHAIRMAN: Special mention by Sri Cherupalli Seetharamulu.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, నేను కూడా ఇదే అంశం మీద స్పెషల్ మెన్షన్ మీద పోస్ట్‌చేయడం జరిగింది. అయితే ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఎన్నికల తరువాత ఒక లీటరు పెట్రోలుకు రూ.5 , డీజిల్‌కు రూ.3 తగ్గించే అవకాశం ఉందని మంత్రిగారి ప్రకటన పత్రికలలో చూసాను. నాకున్న అభిప్రాయం ఏమిటంటే, అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న రేట్లను బట్టి ఎంతైతే పెంచారో, తగ్గినదానిని బట్టి కూడా అంతే మొత్తంలో తగ్గించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రెండవది ఏమిటంటే, ఈ డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించడం ద్వారా నిత్యజీవితావసరాల వస్తువుల ధరలు కూడా తగ్గడానికి అవకాశం ఉంది. విపరీతంగా పెరిగిపోయినాయి. ప్రభుత్వం ధరలు తగ్గిస్తామన్నా అవేమాత్రం తగ్గడం లేదు. తగ్గకపోగా, అవి ఇంకా పెరుగుతున్నటువంటి సందర్భాలున్నాయి. తగ్గిన పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదు. దీనికి లింకు ఉన్నది. అందుకనే, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడం ద్వారా నిత్యజీవితావసరాల వస్తువుల ధరలు తగ్గడానికి అవకాశం ఉన్నది కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం తగిన చొరవ తీసుకోవాలని నేను తమరి ద్వారా కోరుతున్నాను.

మ.12.10

ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఈ విషయంలో అదనపు ఆదాయం వస్తుంది కాబట్టి చొరవ తీసుకోవడం లేదు అని అనిపిస్తున్నది. అంటే మనకు వచ్చే ఆదాయం కాదు ప్రజల మీద భారం పడి ఇబ్బంది పడుతున్నటువంటి అంశం కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై తగు ఒత్తిడి తీసుకువచ్చి ధరలు తగ్గించాలని తమరి ద్వారా కోరుతున్నాను .

## లఘుచర్చ

## విద్యార్థులకు ఉపకార వేతనాల బట్వాడా, ఫీజు, మెస్ చార్జీల మరో చెల్లింపు గురించి

డా. మసాల పద్మజః అధ్యక్షా, మొదటగా విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ అండ్ మెస్ చార్జెస్ మీద లఘు చర్చ ప్రారంభించడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మన భారత రాజ్యాంగంలోనే సంక్షేమం పట్ల ఈ విధంగా వ్రాశారు ప్రజా సంక్షేమం ప్రభుత్వాల తొలి ప్రాధాన్యత కావాలి . పేద బడుగు బలహీన వర్గాలకు కనీస అవసరాలు కల్పించాలి. ప్రజల మధ్య అంతరాలు అసమానతలు తొలగించాలి . బలహీన వర్గాల వారికి విద్యావకాశాలు, ఆర్థిక మెరుగుబాటుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. సాంఘిక అన్యాయాలు, దోపిడీల నుంచి రక్షణ కల్పించాలి. ప్రజల జీవన ఆర్థిక ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపరచుటకు ప్రాముఖ్యతను ఇవ్వాలని రాజ్యాంగంలో క్లియర్‌గా లక్ష్యాలను నిర్దేశించబడి ఉన్నాయి. దానికి అనుగుణంగా కుల, మత వర్గ రహితంగా అతీతంగా ప్రజలందరికి చదువుకునే హక్కును కల్పించి అణగారిన వర్గాలలో ఉన్నత స్థాయిని చేరుకునేందుకు ఉచిత విద్యా సౌకర్యాలు కల్పించాలని సూచించింది. పలు సందర్భాలలో న్యాయస్థానం కూడా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం, ప్రభుత్వ బాధ్యత కావాలని చెప్పారు. ఈ సంవత్సరం కూడా ఆర్థిక బడ్జెట్‌లో సంక్షేమం గురించి చెప్పినప్పుడు ఈ విధంగా కొటేషన్ కూడా ఇచ్చారు. "Politics is not about big money or power games. It is about the improvement of peoples ....... విల్సన్ గారి కొటేషన్ జతపర్చారు. కాని వాస్తవంగా చూస్తే ఈ ప్రభుత్వానికి పేదలు బడుగు బలహీన వర్గాలంటే అంత శ్రద్ధ లేదు అన్నట్లుగా కనిపిస్తుంది. ఎందుకంటే రాష్ట్ర జనాభాలో దాదాపు ఎనభై శాతం మంది ఉన్న షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ ప్రజలకు న్యాయంగా దక్కవలసిన సామాజిక ఆర్థిక ప్రయోజనాలు గండి కొడుతున్నారు. యస్.సి, యస్.టి, బి.సి మరియు మైనారిటీ బడ్జెట్‌లలో కూడా భారీ కోతలు విధించి వారి కార్యక్రమాలు కుంటుపడే విధంగా ఉన్నాయి. మరో ప్రక్క కేంద్రం నుంచి రావలసిన నిధులను

రాబట్టడంలో కూడా విఫలం చెందుతున్నాయి. ఒకసారి మన సాంఘిక సంక్షేమం బడ్జెట్‌ను తీసుకుంటే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ నాలుగు సంవత్సరాలలో కేటాయింపులు వచ్చి రూ.5,142.74 కోట్లు కేటాయిస్తే ఖర్చు చేసింది మాత్రం కేవలం రూ.3,185.77 కోట్లు. అంటే కోత విధించింది రూ.1,956.97 కోట్లు. అంటే దాదాపు 38% కోత విధించారు. మరి అదే విధంగా 2003-2004 సంవత్సరానికి చూస్తే సాంఘిక సంక్షేమ రంగానికి రూ.807.85 కోట్లు కేటాయిస్తే దాంట్లో రూ.829.04 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. అలాగే గిరిజన సంక్షేమ శాఖను చూస్తే నాలుగు సంవత్సరాలలో కేటాయింపు రూ. 3,448.69 కోట్లు కేటాయిస్తే దాంట్లో ఖర్చు చేసింది రూ.2,109.42 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ రకంగా యస్.సి, యస్.టి, బిసి సంక్షేమానికి సంబంధించిన కేటాయింపుల్లో విడుదల చేయడం కొంచం, దాంట్లో ఖర్చు చేయకుండా కోత విధించడం కొంత జరుగుతోంది. ఈ సంవత్సరం బడ్జెట్ కూడా 2008-2009 బడ్జెట్‌ను చూస్తే లక్ష కోట్లని ఘనంగా చెప్పుకుంటున్న ఈ బడ్జెట్‌లో కూడా సంక్షేమానికి కేటాయించింది కేవలం రూ.4,222 కోట్లు మాత్రమే. అంటే 4.2% మాత్రమే కేటాయించారు. ఈ నిధులనైనా సక్రమంగా ఖర్చు చేస్తున్నారా అంటే అందులో కూడా భారీ కోతలు విధిస్తున్నారు.

ఇక స్కాలర్‌షిప్స్ విషయానికొస్తే 2008-2009 విద్యా సంవత్సరం ఇప్పటికి ఆరు నెలలు గడిచాయి . ఆరు నెలలు గడిచినా కూడా యస్.సి, యస్.టి, బి.సి విద్యార్థులకు అందవలసిన స్కాలర్‌షిప్స్ గాని ఫీ రీయింబర్స్‌మెంటు గాని ఇంత వరకు కూడా ఎక్కడా చెల్లించిన దాఖలాలు కనిపించలేదు. దీంతో విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపేసుకొని ఇళ్లకు వెళ్లవలసిన పరిస్థితి నెలకొని ఉంది. ఒకసారి గడిచిన నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం కూడా యస్.సి, యస్.టి, బి.సి కుటుంబాల వార్షిక ఆదాయం రూ.లక్షకు పెంచుతూ, యస్.సి, యస్.టి సంక్షేమ శాఖ జి.ఓ.నెం. 118 ద్వారా, అలాగే బి.సి సంక్షేమ శాఖ జి.ఓ.నెం. 18 ద్వారా ఆదేశాలు ఇచ్చింది. ఈ జి.ఓల ద్వారా 5.62 లక్షల మంది నుంచి అర్హులైన విద్యార్థులు ఇంకా ఎక్కువ పెరిగారు. కాని గతంలో కేంద్రమే నాలుగు సంవత్సరాల క్రితమే దీన్ని అమలు చేయమని చెప్పడం జరిగింది. కాని ఇంత వరకు కూడా అమలు చేయకుండా ఈ సంవత్సరమే దీన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆంతర్యం ఏమిటో తెలియాలి. అదే విధంగా 2008-2009 లో కూడా బి.సి విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్‌మెంటు గాని స్కాలర్‌షిప్స్ గాని నవంబర్ పదవ తేదీన జరిగిన మంత్రి వర్గ సమావేశంలో దాదాపు 11,508.16 కోట్లు అవసరమని నిర్ణయం తీసుకోవడం జరిగింది. కాని ఇంత వరకు కేటాయించింది మాత్రం రూ. 655.76 కోట్లు మాత్రమే. ప్రభుత్వం వారు దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి కూడా మేం స్కాలర్‌షిప్స్ ఇస్తామని చెబుతున్నారు. దీని ద్వారా పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ కోసం ఆన్‌లైన్‌లో దాదాపు పదకొండు లక్షల ముప్పై తొమ్మిది వేల మంది దరఖాస్తు చేసుకోవడం జరిగింది. వీళ్లలో తొమ్మిది లక్షల యాభై వేల దరఖాస్తులు మాత్రమే పరిశీలించారు. మిగతా లక్ష ఎనభై తొమ్మిది వేల మందికి మాత్రం ఇంకా దరఖాస్తులు అసలు పట్టించుకోలేదు . అసలు స్కాలర్‌షిప్స్ ఏ విధంగా కేటాయించారు, ఇంక్రీజ్ ఏ విధంగా చేశారు అని చూస్తే హాస్టల్ విద్యార్థులకు డిగ్రీ, ఇంటర్ విద్యార్థులకు రూ. 400/- నుంచి రూ. 500/- లకు పెంచడం జరిగింది. పి.జి కోర్సులకు రూ.525/- నుంచి రూ.682/- వరకు పెంచడం జరిగింది . అంటే దాదాపు 23% పెంచారు . డే స్కాలర్స్‌కు చూస్తే పి.జి మరియు వృత్తి విద్య విద్యార్థులకు రూ.330/- నుంచి రూ.422/- వరకు పెంచారు. అలాగే డిగ్రీ సెకండ్ అండ్ థర్డ్ ఇయర్ వాళ్లకు కూడా రూ.185 నుంచి రూ.240/-, అలాగే ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు రూ.140/- నుంచి రూ.180/- వరకు పెంచారు. అంటే ఇది కూడా 22% నుంచి 23% వరకు పెంచారు. ట్యూషన్ ఫీ రీయింబర్స్‌మెంటు గురించి చూస్తే మెడికల్ విద్యార్థులకు రూ.34,000/- నుంచి రూ.55,000/- వరకు పెంచారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు రూ.10,000/- నుంచి రూ.26,000/- వరకు పెంచామని అన్నారు. అలాగే పి.జి విద్యార్థులకు రూ.2,000/- నుంచి రూ.5,000/- వరకు పెంచామన్నారు . మరి డిగ్రీ విద్యార్థులకు రూ.1000/- నుంచి రూ.2,500/- వరకు , ఇంటర్ విద్యార్థులకు రూ.750/- నుంచి రూ.1500/- వరకు పెంచుతున్నామని చెప్పారు. సంతోషం అధ్యక్షా. కాని ఎక్కడ కూడా దీన్ని అమలు పరచిన దాఖలాలు లేవు.

ఎందుకంటే రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఏ విద్యార్థికి కూడా ఏ హాస్టల్‌లో కూడా స్కాలర్‌షిప్స్ గాని లేదా ఫీ రీయింబర్స్‌మెంటు గాని రాక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మనం గతంలో పత్రికలలో గాని మీడియాలో కూడా చూశాం. మరి ప్రతిభావంతులైన విద్యార్థులు విద్యను వదులుకోలేక వాళ్ల రక్తం అమ్ముకునో లేదా కూలీ పనికి పోయో ఆ డబ్బులతో చదువుకోవలసిన దౌర్భాగ్య పరిస్థితులు ఈరోజు నెలకొని ఉన్నాయి. అసలు కౌన్సిల్ సర్టిఫికేట్స్ కూడా ఇంత వరకు కాలేజెస్‌కు పంపలేదనే సమాచారం ఉంది. ఈ యొక్క సర్టిఫికేట్స్ ఇవ్వడానికి టైం లిమిట్ వచ్చేసి డిసెంబర్ 25వ తేది. అంటే ఇంత వరకు కూడా పంపకపోతే వాళ్లు ఎప్పుడు అప్లై చేసుకోవాలి, ఎప్పుడు ఆన్‌లైన్‌లో పెడతారు, అసలు ఈ ప్రక్రియ ఎప్పటికి మొదలౌతుంది, మీరు ఎప్పుడు స్కాలర్‌షిప్స్ కాని, రీయింబర్స్‌మెంట్సు కాని స్టూడెంట్స్‌కు ఇస్తారు. అసలు ఇచ్చే ఉద్దేశ్యం ఈ ప్రభుత్వానికి ఉందా అని నేను సూటిగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఎందుకంటే గతంలో యూనివర్సిటీల్లో కాలేజీల్లో రెండు మూడు నెలలకు వాళ్లే డైరెక్టుగా చెల్లించే వారు. కాని ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. వాళ్లు అసలు చదువుకోవాలా లేదా అనే సందిగ్ధతలో ఉన్నారు. నా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం డిగ్రీ సెకండ్ అండ్ థర్డ్ ఇయర్ వాళ్లకు, పి.జి వాళ్లకు ఇంత వరకు ఎక్కడా వాళ్లకు ఇవ్వలేదు. ఈ అకాడమిక్ ఇయర్ అయిపోయిన తర్వాత ఇస్తారు అనే సమాచారం ఉంది. అంటే అకాడమిక్ ఇయర్ అయిపోయిన తర్వాత వాళ్లకు స్కాలర్‌షిప్స్ గాని రీయింబర్స్‌మెంటు గాని ఇస్తే వాళ్లకు ప్రయోజనం ఏముంటుంది? ఈ మధ్య కాలంలో వాళ్లు ఫీజులు కట్టుకోలేక ఎంత నరకయాతన అనుభవిస్తున్నారో ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే బి.ఇ.డి కాలేజెస్‌లో కూడా చూస్తే ఒక సంవత్సరం తర్వాత అంటే అకాడమిక్ ఇయర్ అయిపోయిన తర్వాత ఇస్తామన్నారు. అంటే కనీసం డిగ్రీ కాలేజీలోనైనా ఫస్ట్ ఇయర్‌లో స్కాలర్‌షిప్ రాకపోతే సెకండ్ ఇయర్‌లో, సెకండ్ ఇయర్‌లో రాకపోతే థర్డ్ ఇయర్ అని వెయిట్ చేసే అవకాశం ఉంటుంది. బి.ఇ.డి కాలేజెస్‌లో వాళ్ల చదువులు మధ్యలోనే ఆపుకొని ఇంటికెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయి. దీని ద్వారా కాలేజీలు కూడా మూసేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఇకపోతే ఇంజనీరింగు కాలే జెస్‌లో కూడా మేనేజ్‌మెంట్ సీట్స్ కాని, డబల్ పేమెంట్స్ సీట్స్ కాని మేమే కడతాము, ఫీజ్ రీయింబర్స్‌మెంటు ఉంటుంది అని అన్నారు. కాని ఇంత వరకు ఎక్కడ కూడా మేనేజ్‌మెంటు కోటా క్రింద చేరిన వాళ్లకు ఫీజ్ రీయింబర్స్‌మెంటు కాని, డబల్ పేమెంట్ సీట్స్ కూడా మొత్తం వాళ్లే డబ్బులు కట్టుకోవాల్సిన పరిస్థితి ఉన్నది. దీని ద్వారా కొంత మంది ఆర్థిక స్థోమత లేనివాళ్లు మధ్యలోనే చదువును ఆపుకొని వెళ్లిపోవలసిన పరిస్థితి ఉన్నది. కాబట్టి రాష్ట్రంలో కూడా చాలా ఇంజనీరింగ్ కాలేజెస్‌లో సీట్లు ఖాళీగా ఉన్న పరిస్థితి కూడా మనకందరికి తెలిసిన విషయమే . అసలు నేను సూటిగా ఈ ప్రభుత్వాన్ని అడిగేది ఏమిటంటే లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ అని చెప్పుకుంటున్నారు . ఈ ఆర్థిక సంవత్సరానికి దీంట్లో స్కాలర్‌షిప్స్, రీయింబర్స్‌మెంట్స్‌కు ఎన్ని నిధులు కేటాయించారు? మీరు ఎంత విడుదల చేశారు? దాంట్లో ఎంత ఖర్చు పెడుతున్నారు? అసలు మీరు ఈ అకాడమిక్ ఇయర్‌లో ఇస్తారా లేదా? ఇస్తే ఎన్ని ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ఇస్తారు? వచ్చే అకాడమిక్ ఇయర్ తర్వాత మీరు ఇస్తే ప్రయోజనం ఏమిటి? అసలు అ తర్వాత అయినా కూడా ఇస్తారని గ్యారంటీ ఏమిటి? పెద్దలు రోశయ్య గారు కూడా ఉన్నారు . దేశంలోనే ఏ రాష్ట్రం కూడా ఓవర్ డ్రాఫ్ట్‌కు వెళ్లని రాష్ట్రం మనదే అని గొప్పగా చెప్పుకుంటున్నారు.

మ. 12.20

ఆర్థిక క్రమ శిక్షణ గల రాష్ట్రం మనదేనని చెప్పుకుంటున్నారు. ఆర్థిక క్రమశిక్షణ అంటే ఇదేనా? విద్యార్థులకు అసలు ఎక్కడా ఫీజులు, స్కాలర్‌షిప్పులు ఇవ్వలేని పరిస్థితేనా, మన ఆర్థిక క్రమశిక్షణ అంటే? ఈ విషయాన్ని మనం ఒకసారి కొంచెం ఆలోచించుకోవాల్సిన అవసరముందని నేను మనవి చేస్తున్నాను.

శ్రీమతి పుల్లా పద్మావతి : సోదరీ, కొంచెం వాస్తవాలు చెప్పమ్మా.

శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి : అబద్ధాలు చెబుతున్నారని బాధపడాల్సి వస్తుంది. అంతే గాని ఇంకేమి లేదు.

డా.మసాల పద్మజ: వాస్తవాలే చెబుతున్నాను. వాస్తవాలు వినడానికి మీరు ఇష్టపడరు కదా? అధ్యక్షా, విద్యార్థులకిచ్చే స్కాలర్‌షిప్పులు, ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ పరిస్థితే ఇలా వుంటే, ఈ ప్రభుత్వం యస్.సి., యస్.టి. మరియు ఇంటర్‌ప్రెన్యూర్స్‌ని టాటా, బిర్లా, అంబానీల స్థాయికి తీసుకువెళుతామని చెబుతుంది. ఏ రకంగా చేస్తుందో, చేస్తారో చెప్పాల్సిన అవసరముంది, ఆ విషయం వాళ్లకే తెలియాలి. ఐదు కోట్ల రూపాయల ఋణాల వరకు ప్రభుత్వం గ్యారంటి ఇస్తుందని అన్నారు, ఆ విధంగా ఐదు వేల మందికి సహాయం చేస్తామన్నారు. కానీ ఇంతవరకు పూచీకత్తుపై అసలు ప్రభుత్వం ఎక్కడ కూడా ఋణం ఇవ్వడం లేదు. దానిపై ప్రభుత్వం చేతులెత్తేసిన వైనం కూడా అందరికీ తెలుసు. అలాగే మెస్ ఛార్జీల విషయానికొస్తే, ఈరోజు రాష్ట్రంలో దాదాపు 5,384 యస్.సి., యస్.టి., బి.సి. హాస్టళ్లు ప్లస్ రెసిడెన్షియల్ స్కూల్స్ వున్నాయి. దీంట్లో గత ఏడాది అంటే 2006-07 సంవత్సరానికి యస్.సి., యస్.టి., బి.సి. హాస్టళ్లకు గానూ దాదాపు రూ. 60.00 కోట్ల మేర కోత విధించారు. దీంట్లో మెస్ ఛార్జీల విషయానికొస్తే మూడవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఇచ్చే మెస్ ఛార్జీని రూ. 338/- ల నుండి రూ. 473/- లకు పెంచారు. అలాగే ఎనిమిదవ తరగతి నుండి ఇంటర్మీడియేట్ స్థాయి వరకు రూ. 412/- ల నుండి రూ. 535/- లకు పెంచారు. అలాగే హాస్టళ్లలో వుండే వృత్తి విద్యా కోర్సులు చదివే విద్యార్థులకు ఇచ్చే మెస్ ఛార్జీలను రూ. 740/- ల నుండి రూ. 962/- లకు పెంచుతామని ప్రభుత్వం చెప్పింది. కానీ ఒక్కసారి ఆలోచించాలి. ఏమిటంటే ఈరోజున నిత్యావసర వస్తువులు, సరుకుల ధరలు ఏరకంగా వున్నాయో అందరికి తెలుసు. గత నాలుగున్నర యేళ్లలో ధరలు దాదాపు విపరీతంగా మూడువందల శాతం మేరకు పెరిగాయి. మూడొందల శాతం మేర పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు అనుగుణంగా ఈ మెస్ ఛార్జీలను పెంచలేదు. కేవలం 28 నుండి 30 శాతం మేరకే పెంచారు. అంటే రోజుకు ఒక విద్యార్థి మీద సగటున ఖర్చు పెట్టేది పదకొండు రూపాయల నుండి రూ. 13.50 లు మాత్రమే పెడుతున్నాం. మనం ప్రభుత్వపరంగా ఏదైనా కార్యక్రమం చేస్తేనే సగటున ఒక మనిషి మీద వంద రూపాయల దాక ఖర్చు పెడుతున్నాం. ఇప్పుడు ఏదైనా కుటుంబంతో చిన్న హోటల్‌కు పోతేనే, మినిమమ్‌గా రెండు పూటలా భోజనం, ఒక పూట టిఫిన్ చేస్తేనే సగటున ఒక్కొక్కరికి రూ. 80/- ల ఖర్చు వస్తుంది. చివరకు జైళ్లలో వుండే ఖైదీలకు కూడా సగటున రోజుకు ఒక్కొక్కరికి రూ. 35/- ల మేరకు ప్రభుత్వం ఖర్చు పెడుతున్నారు. అట్లాంటిది ఈరోజు హాస్టళ్లలో వుండే విద్యార్థులపైనే చిన్న చూపు ఎందుకు? హాస్టల్ విద్యార్థులకు రోజుకు 2,600 క్యాలొరీస్ వచ్చే పౌష్టికాహారం ఇవ్వాలని వుంది. ఇప్పుడు రోజుకు ఒక్కో విద్యార్థిపై ఖర్చు పెడుతున్నటువంటి రూ. 11/- లతో విద్యార్థులకు ఆ రకమైన పౌష్టికాహారం ఇవ్వగలమా అని ప్రభుత్వం ఒకసారి అర్థం చేసుకోవాల్సి వుంది. ఇంకో వైపు చూస్తే హాస్టళ్ల పరిస్థితి మరీ దారుణంగా వుందనే విషయం మనందరికీ తెలిసిందే. హాస్టళ్లలో బాత్రూమ్స్ లేవు, టాయ్‌లెట్స్ లేవు, నీటి వసతి లేదు. అవన్నీ ఎక్కడా లేవు. గతంలో కూడా విద్యార్థుల సంఖ్య ఎప్పుడూ కూడా ఏ యేడాదికి ఆ యేడాది పెరుగుతూ పోవాలి, కానీ ఈ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత దాదాపు ఒక్క యస్.సి. హాస్టల్‌ల్లోనే చూస్తే 32,000 దాక విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. అదే బి.సి. హాస్టల్స్, యస్.టి.హాస్టల్స్ విషయానికొస్తే ఇలాగే విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోంది. ఇంక విద్యార్థినుల అగచాట్లు మాత్రం చెప్పనలవి కావు. ఎక్కడ కూడా మహిళా సిబ్బందిని నియమించకపోవడం, కాంట్రాక్టు పద్ధతిన పురుషులను హాస్టళ్లలో నియమించడంవల్ల వారు విద్యార్థినులను బలవంతంగా లొంగదీసుకుంటున్న సంఘటనలన్నీ కూడా మనకు తెలుస్తూ వున్నాయి. ఇంకొక విషయం కూడా ఏమిటంటే హాస్టళ్లను అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. భవనాలకు అద్దె బకాయిలు చెల్లించని కారణాన, కరెంటు బకాయిలు చెల్లించని కారణాన, ఇంటి యజమానులు హాస్టళ్లను ఖాళీ చేయమని వత్తిడి తెస్తున్న సంఘటనలు కూడా వున్నాయి. ఇంకొకటి, ఆంధ్ర ప్రదేశ్ స్టడి సర్కిల్ విషయం. ఆంధ్ర ప్రదేశ్ స్టడి సర్కిల్ కూడా సంక్షోభంలో కూరుకుని పోయింది. అందులో, వంద మంది విద్యార్థులకు మాత్రమే అవకాశం వున్న ఆంధ్ర ప్రదేశ్ స్టడి సర్కిల్‌లో ఆర్భాటంగా ప్రభుత్వం ఏడు వందల మంది విద్యార్థులను చేర్పించింది. కానీ దానికి తగ్గట్టుగా ప్రభుత్వం

నిధులను కేటాయించలేదు. ఈరోజు ఆంధ్ర ప్రదేశ్ స్టడి సర్కిల్ అద్దె భవనంలో నడుస్తోంది. ఈరకమైన పరిస్థితుల్లో విద్యార్థులకు మెంటల్ పీస్ లేనటువంటి పరిస్థితి ఏర్పడింది. అందులోని విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు రాకుండా, ఏ సహాయం అందకుంటే, వాళ్లు ఏ రకంగా అసలు ఈ పోటీ పరీక్షల్లో రాణించగలరో, నెగ్గుకురాగలరో ప్రభుత్వం ఒకసారి ఆలోచించాల్సిన అవసరం వుంది. అదే కాకుండా, హాస్టళ్ల నిర్వాహణపై 2006-07 సంవత్సరానికిగానూ, ప్రభుత్వ పనితీరుపై కాగ్ వారు నివేదిక బయటపెట్టడం జరిగింది. కాగ్ వారు ఆ విషయమై ఏమన్నారంటే, హాస్టళ్లల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్యపై సరిగ్గా లెక్కలు లేవని, అసలు ఎంత మందికి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలో కూడా ప్రభుత్వం సర్వే చేయడం లేదని, అసలు నిధులు ఎక్కడికి పోతున్నాయో ఎవరికి తెలియడం లేదని, ఈ పద్ధతి మారాలని, హాస్టళ్లలో కనీస సదుపాయాలు లేవని, కొన్ని స్కాలర్‌షిప్పులు దారి మళ్లుతున్నాయని, ముఖ్యంగా అపరిశుభ్రమైన పనుల్లో పనిచేసేవారికి కేటాయించబడే స్కాలర్‌షిప్పుల్లో దాదాపు 73 శాతం ప్రక్క దారి మళ్లుతూ వున్నాయి. ఈ పరిస్థితి మారాలని చెప్పడం జరిగింది. పేదవర్గాల ప్రజలు విద్యావంతులైతేనే ఆర్థికపరంగా మెరుగుపడితేనే తద్వారా రాష్ట్రాభివృద్ధి చెందుతుంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల మీద దయతలచి, ఇప్పటికైనా కూడా స్కాలర్‌షిప్పులు ఇచ్చే విషయంలో గానీ, ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ విషయంలో గానీ త్వరితగతిన ఇచ్చి, అలాగే మెస్ ఛార్జీలను పెంచేందుకు కూడా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ, మరొకసారి నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు తెలుపుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి . చంగళ్ రాయుడు : అధ్యక్షా, సోషియల్ వెల్ఫేర్ మెజర్స్ మీద నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మొట్టమొదటిసారిగా మీకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నేను పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసేటప్పుడు స్వర్గీయ శ్రీ టి.అంజయ్య గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, అయ్యా మాకు స్కాలర్‌షిప్పులు అందడం లేదు, మెస్ బిల్లులు మేము కట్టని దాని వల్ల మాకు పరీక్షలకు హాల్ టికెట్లు ఇవ్వడం లేదని మేము వినతి పత్రం ఇచ్చేందుకు, ఆనాడు మంత్రి వర్యులుగా వున్నటువంటి శ్రీ నేదురుమిల్లి జనార్థన్ రెడ్డి గారి సహకారంతో మేము విద్యార్థి నాయకులమందరం కలిసి, శ్రీ అంజయ్య గారిని కలిసి వినతి పత్రం ఇస్తే, వారు ఒకటే మాట అధికారులకు చెప్పడం జరిగింది. ఏమిటంటే ముందుగా విద్యార్థులకు పరీక్షలకు హాల్‌టికెట్లు ఇచ్చే ఏర్పాటు చేయండని, వచ్చే సంవత్సరం నుండి ప్రభుత్వమే ఫుల్ మెస్ బిల్లులను ఏడు రోజులకు గాను భరిస్తుందని చెప్పడం జరిగింది. ఆనాటి క్యాబినెట్లో డా.వైఎస్. రాజశేఖరరెడ్డి గారు మంత్రిగా పనిచేసినటువంటి రోజులను ఇప్పుడు గుర్తు చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : శ్రీ కె. రోశయ్య గారు కూడా క్యాబినెట్లో వున్నారు.

శ్రీ బి.చంగళ్‌రాయుడు : అవును. ఉన్నారు. పెద్దలు శ్రీ కె.రోశయ్య గారు లేని క్యాబినెట్ లేదు, ఆయన గారు చూడని ముఖ్యమంత్రులు లేరు. మా సోదరి డా.మసాల పద్మజ గారు చెప్పినట్లు అసలు విషయాలను ఆమె చెప్పింటే బాగుండేది.

మిస్టర్ ఛైర్మన్ : శ్రీ బి. చంగళ్ రాయుడు గారు డా. మసాల పద్మజ గారిని సోదరిగా సంబోధిస్తున్నారు. మంచి కాంప్లిమెంట్ ఇస్తున్నారు.

శ్రీ బి. చంగళ్‌రాయుడు : అవును మా రాయలసీమ ఆడ బిడ్డ కాబట్టి ఆమె మా సోదరే. అధ్యక్షా, ఆమె చెప్పిన విషయాలు బయట నుండి వచ్చిన పేపరును చదివి వినిపించింది. ఆమెకు హృదయ సాక్షిగా తెలుసు, ఈ ప్రభుత్వం బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి వున్నదన్నమాట. ఎక్కడ లేనటువంటి విషయాన్ని, ఇంతకుముందు మెరిటోరియస్

క్రింద ఏదో కొంత మందే తీసుకునేవాళ్లు, ఫీజులు ఇవ్వడం కానివ్వండి, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పులు కానివ్వండి. లేకుంటే రీ ఎంబర్స్‌మెంట్ అనేది ఈ సంవత్సరం నుండి వచ్చిందే. మెరిట్ కం మిల్స్ అనే పద్ధతి మీద ఎవరైతే విద్యార్థులకు కొంత డబ్బిచ్చి ఆ డబ్బుతో ఎవరైతే మెరిట్ సాధించారో వారికిస్తున్నటువంటి పద్ధతుల్లో ఇన్ని రోజులు జరిగిన పరిస్థితులు వేరు. ఈరోజు దాన్ని స్టాచ్యురేషన్ బై నేమ్ ఈజ్ డా.వైఎస్.రాజశేఖరరెడ్డి, (సభలో చప్పట్లు) అందరికి ఈరోజున ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ కానివ్వండి. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పులు కానివ్వండి, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్పులు కానివ్వండి, ఏది ఏమైనా, ఏదైనా కొందరికి ఇచ్చి,మిగితా విద్యార్థులకు ఇవ్వకపోవడమంటూ ఇప్పుడు జరగడం లేదు. అర్హులైన అంత మంది విద్యార్థులకు అందరికి కూడా పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పులు, ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ సౌకర్యం అన్నింటిని యస్.సి., యస్.టి., బి.సి., ఫిజికలో హ్యాండీకాప్డ్ విద్యార్థులకందరికి మరియు మైనారిటీస్ విద్యార్థులకు ఈ బడ్జెట్‌లో కల్పించడం జరిగింది. అదే విధంగా ఓ.బి.సి. విద్యార్థులకు, ఎకనామికలీ బ్యాక్ వర్డ్ విద్యార్థులకు కూడా ఆ సౌకర్యం కల్పించబడింది. నేను కూడా ఇ.బి.సి. స్కాలర్‌షిప్పు తీసుకున్న విద్యార్థినే. వాళ్ల నాయకుడు కూడా ఇ.బి.సి. స్కాలర్‌షిప్పు తీసుకుని చదువుకున్నటువంటి విద్యార్థే. నేను ఆ విషయాన్ని గుర్తుకు తెస్తున్నాను. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం లో చదువుకునేటప్పుడు ఇ.బి.సి. స్కాలర్‌షిప్పు తీసుకుని చదువుకున్న విద్యార్థులమే మేము. నేను చదువుకున్నాను. వాళ్ల నాయకుడైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చదువుకున్నారు. అయితే మేము చదువుకున్నాం. మా ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే వుంది కాబట్టి ప్రభుత్వపరంగా స్కాలర్‌షిప్పు తీసుకుని చదువుకున్నాం. కానీ నా ఆర్థిక పరిస్థితి అట్లే వుంది. వాళ్ల నాయకుడు ఆర్థికంగా ఎంతకు ఎదిగినాడో వారినే తెలుసుకోవలసిందిగా మీద్వారా మనవి చేస్తున్నాను. ఇ.బి.సి. స్కాలర్‌షిప్పుతో చదువుకున్నటువంటి వ్యక్తి ఈరోజున కోట్ల రూపాయలకు ఎదిగాడనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, దీన్ని విమర్శ అని వారనుకుంటే, వాళ్లే దానికి బాధ్యులవుతారు.

మిస్టర్ ఛైర్మన్: శ్రీ దాడి వీరభద్రరావు గారు, సభ్యులు, శ్రీ బి. చంగల్‌రాయుడు గారు దాన్ని కాంప్లిమెంట్‌గా తీసుకొమ్మంటున్నారు. శ్రీ కె. రోశయ్య గారు మీరైనా చెప్పండి. ఆ మాటలు కాంప్లిమెంటని.

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని ఉద్దేశించి సభ్యులు మాట్లాడుతున్నటువంటి మాటలను అపార్థం చేసుకోవద్దని కోరుతున్నాను. మన డాక్టర్ మసాల పద్మజ గారు మాట్లాతూ ముఖ్యమంత్రిగారు టాటాలు, బిర్లాలుగా చేస్తామన్నారు, ఏమి అట్లా కావడం లేదంటే, లేదమ్మ అట్లా కాదు ఒకరు స్కాలర్‌షిప్పుతో చదువుకుని అంత స్థితికి వచ్చాడని చెప్పారే తప్ప, అంతకంటే మించిన మాట ఏమి కాదు.

(సభలో చప్పట్లు)

మ. 12.30

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా వైద్యం చేసుకునే వ్యక్తి ఈ వేళ ముఖ్యమంత్రై, వేల కోట్లు, లక్షల కోట్లు సంపాదించారు. వారి నాయకుడు

(అంతరాయం)

MR. CHAIRMAN : Mr. Mohan Reddy, let us come to the subject .

SRI B CHANGAL RAYUDU : అధ్యక్షా, It is a word of appreciation and exemplifies that how an economically backward student earned such crores of money. నేను ఏదో వాళ్ళని విమర్శించాలని విమర్శించట్లేదు, మాకు ఆ అవకాశం దొరకలేదు. ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

(అంతరాయం)

MR. CHAIRMAN : Don't deviate from the subject.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, Let me present brief study for the past and present five years.

శ్రీ దాచూరి రామిరెడ్డి : సార్. మళ్ళీ ఆయన కంటిన్యూ చేస్తానంటున్నారు. ఆయన ఆరోపణలు చేస్తానంటున్నారు. ...

(అంతరాయం)

శ్రీ బి. చెంగళ రాయుడు : అధ్యక్షా, నేను ఆరోపణలు చేయడం లేదు. It is only comparative study. అధ్యక్షా, నేను ఆరోపణలు చేయను. నేను అప్రీషియేట్ చేశాను. మీరు ఆరోపణ లే అంటే దానిని మీ విజ్ఞతకే వదిలేస్తాను.

(అంతరాయం)

It is a comparative study. 1999 - 2000 లో 52 కోట్ల, 69 లక్షల రూపాయలు రిలీజ్ చేశారు. 2000 - 2001 లో 63 కోట్ల, 80 లక్షలు. మొత్తం 5 సంవత్సరాలకు గాను, వాళ్ళు మూడు వందల 39కోట్ల 72 లక్షల రూపాయలు రిలీజు చేసిన టువంటి విషయం తెలియజేస్తున్నాను. ఇప్పుడు ఈ ఐదు సంవత్సరాలలో, మొదటి సంవత్సరం రూ. 84 కోట్లు, రెండవ సంవత్సరం రూ. 97 కోట్లు, మూడవ సంవత్సరం రూ. 123.65 కోట్లు, నాలుగవ సంవత్సరం రూ.206.98 కోట్లు, ఐదవ సంవత్సరం రూ. 343.56 కోట్లు. మొత్తం కలిస్తే రూ. 858 కోట్ల రూపాయలు బలహీన వర్గాలకు అందాయి.

(సభ్యుల హర్షధ్వానాలు)

సో. నేను ఒప్పుకుంటాను. రేట్లు పెరిగాయి. ఇంకా పెంచాలి. మెస్ ఛార్జీలు ఇంకా పెరగాలన్న విషయంతో నేను ఏకీభవిస్తాను. రేట్లు పెరిగినాయని మా సోదరి చెప్పారు. రేట్లు పెరిగిన మాట వాస్తవం. ఇంకా మెస్ ఛార్జీలు పెంచాలని ప్రభుత్వం పక్షాన ఈ పార్టీలో ఉండి నేను కూడా అడుగుతున్నాను. ఎందుకంటే 5 రూపాయలకు 4 ఇడ్లీ కూడా రావడం లేదు. కాబట్టి, రేట్లు పెంచమని చెప్పమని ప్రభుత్వాన్ని నేను కోరుకుంటున్నాను. బలహీన వర్గాల వారికి

మెస్ బిల్లు ఎంతైతే అంత, ఏదో కుదించి ఇచ్చినట్లు కాకుండా, పూర్తి పేమెంటు ఆనాడు టంగుటూరి అంజయ్య గారు ఇచ్చినట్లే ఈనాటి ఈ ప్రభుత్వం ఇవ్వాలని డిమాండు చేస్తున్నాను. కన్వీనర్ కోటా, క్యాటగిరీ –ఎ క్రింద ఫీజులు రీ–ఇంబర్స్‌మెంట్ పూర్తిగా ఇస్తున్నారు. అదేవిధంగా మెస్ బిల్లులు పూర్తిగా కట్టాలని చెప్పేసి దాంట్లో రిస్ట్రిక్షన్ ఉండకూడదని, నేను మీ ద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను.

ఇది బి.సి.ల గురించిన విషయం. ఇక ఎస్.సి.లు, ఎస్.టి.లు, మైనారిటీలు, ఇవి అన్నీ తీసుకుంటూ వస్తే చాలా చెప్పాల్సి ఉంటుంది. ఇవన్నీ చెప్పాలంటే, షార్ట్ డిస్కషన్‌లో లెంగ్తీ స్పీచ్ ఏమిటని మీరు అంటారు. అయినా కూడా, మా సోదరి అంత అభియోగం వేసిన తరువాత కొంచానికి కొంచెమైనా నిజాలు మీ ముందుపెట్టే ప్రయత్నాన్ని మాకు కల్పించండి అధ్యక్షా .

(అంతరాయం)

అధ్యక్షా , వారు మంత్రిగారి దగ్గరనుంచే రిప్లై కావాలని కోరుకుంటే నేను మీ దగ్గర సెలవు తీసుకుంటాను.

(అంతరాయం)

అధ్యక్షా, వాళ్లు నిజాన్ని జీర్ణించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. ఉన్నటువంటి వాస్తవాలను కూడా వారు ఒప్పుకోవడం లేదు.

(అంతరాయం)

అధ్యక్షా, ప్లెయిన్ ఏరియాలో ఎస్.టి.లు ఉన్నారు. హిల్ ఏరియాలో ఉన్నటువంటి ఎస్.టి.లకు ఇక్కడ కేవలం చదువుల గురించే కాదు, హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో ఇస్తున్నటువంటి నిధులు ఎన్నీ? హౌసింగ్‌లో ఇస్తున్నటువంటి నిధులు ఎన్ని? వారి క్షేమాలకు ఇస్తున్నటువంటి నిధులు ఎన్నీ? చిన్న ఉదాహరణ అధ్యక్ష, ఒకటవ విడుత ఇందిరమ్మలో ఉన్నటువంటి, గృహకల్పలో ఉన్నటువంటి హరిజనులకు, గిరిజనులకు అందరికీ రూ. 20 వేల రూపాయలు పెచ్చు చేసి అందరికీ ఇస్తున్నటువంటి రూ. 31,400 కాకుండా, + రూ. 3 వేలు కాకుండా, మళ్ళీ రూ. 20 వేలు పెంచి ఇళ్ళు కట్టిస్తున్నటువంటి విషయాన్ని కేవలం ఎడ్యుకేషన్ పరంగా బడ్జెట్‌లో ఇంత ఇచ్చినప్పటికీ కూడా ఇంకా సోషల్ వెల్ఫేర్ మెజర్స్‌లో హౌసింగ్‌లో తీసుకున్న పథకాలు కానివ్వండీ, పావలా వడ్డీకి ఇస్తున్న పథకాలు ఎన్ని? ఇవన్నీ దీంట్లోకి లెక్కలోకి రావా అధ్యక్షా? ఇవన్నీ లెక్కలోకి తీసుకోవాలని చెపుతున్నాను అధ్యక్ష. ఇకపోతే మైనారిటీల గురించి, ఎక్కడా లేని విధంగా 5 బ్యాంకులు గుర్తించి, స్టేట్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, ఆంధ్రా బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, మొదలైన 5 బ్యాంకులను గుర్తించి ఒక ఇన్‌స్టిట్యూషన్ ఒక బ్యాంకు అని గుర్తించి, ఒక సాఫ్ట్‌వేర్‌ని డెవలప్ చేసి, అప్లై చేసినవారందరికీ, లక్ష రూపాయలు, వాళ్ళ యొక్క ఆదాయ పరిమితిని లక్ష రూపాయలకు పెంచి, వచ్చినటువంటి స్కాలర్‌షిప్స్‌ని స్క్రుటినైజ్ చేసి, రికగ్నైజ్ చేసి, ఆల్‌రెడీ1st, 2nd, 3rd క్వార్టర్స్ క్రింద రిలీజ్ చేసినటువంటి ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని నేను మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. అయినప్పటికీ కూడా ఇంకా అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఒకేసారి స్యాచ్యురేషన్ అంటున్నారు. స్యాచ్యురేషన్ అంటే ఏమిటి అధ్యక్ష, అన్ని అప్లికేషన్లు స్క్రుటినీ చేయాలంటే, ఎంత టైము పడుతుంది? ఇక్కడేదో, ఇంతవరకూ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని గౌరవ సభ్యులు చెప్పారు అధ్యక్షా, ఇచ్చినదంతా రికార్డు పరంగా ఇచ్చింది కాదు అంటారా? ఎవరికయితే ఇవ్వలేదో, మీరు చెప్పమని చెప్పండి అధ్యక్షా, వాళ్ళ దగ్గరకి మేము కూడా వెడతాం, ఇప్పించే ప్రయత్నం చేస్తాము. It is our moral

responsibility. ప్రభుత్వం చెప్పిన తరువాత ఇంప్లిమెంట్ చేస్తున్నదా, లేదా అన్న నైతిక బాధ్యత కూడా మాదే. డేగ కన్ను వేసి, బడుగు, బలహీనవర్గాలకు, హరిజనులకు, గిరిజనులకు, బడుగు వర్గాలకు, ఫిజికల్లీ హ్యాండీ క్యాప్డ్‌కు అందరికీ ప్రొటెక్షన్ కల్పించేటటువంటి విషయాన్ని వాళ్ళు గుర్తించాలి.

(అంతరాయం)

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : అధ్యక్షా, చాలాసార్లు ఎస్.సి.లని ఆయన అంటున్నారు. ఎస్.సి.లను దళితులని అనాలి.

(అంతరాయం)

శ్రీ బి. చెంగళ రాయుడు : ఓ.కే. దళితులనే అంటాను.

(అంతరాయం)

ఏదో ఒకటి పట్టాలి కాబట్టి పట్టారు. నేను ఎస్.సి., ఎస్.టి. అన్న పదాన్ని ఉపయోగిస్తున్నాను. మైనారిటీస్‌కి వాళ్ళు ఇచ్చినటువంటి నిధులు ఎంత? మేము ఇస్తున్నటువంటి నిధులు ఎంత? పోస్ట్ మాట్రిక్ స్కాలర్‌షిప్‌లకు మేము ఇస్తున్నది ఎంత? ఫీజు రీ-అంబర్స్‌మెంట్ ఇస్తున్నటువంటి నిధులు ఎంత? ఈ రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయానికి ఎంతోమంది మైనారిటీలు ఇంజనీర్లవుతూ, ఆడబిడ్డలను చదువుకు పంపిస్తున్నటువంటి వాళ్లు కూడా, ఆడబిడ్డలను చదివించాలంటే వెనుకంజ వేస్తున్నటువంటి మైనారిటీలు కూడా ఈ రోజు ఆనందంగా ఫీజులు ప్రభుత్వమే చెల్లిస్తుంది కాబట్టి, మా బిడ్డలను చదివిస్తామని ముందుకు వచ్చి, లక్షలమంది పిల్లలు చదువుతున్నటువంటి విషయాన్ని మీ ద్వారా సభ్యులకు గుర్తు చేస్తున్నాను. అధ్యక్షా, ఇక్కడనే కాదు, ప్రక్కనే ఉన్నటువంటి గల్ఫ్ కంట్రీస్‌లో కూడా ఏమిటి రాజశేఖర్ రెడ్డి గారు, ఫీజులు రీ-అంబర్స్‌మెంట్ చేస్తున్నారట కదా. మా రాజులకు కూడా ఇటువంటి హితోపదేశం చేసి, మా బిడ్డలను కూడా చదివించుకునే అవకాశం కల్పించండని, రోజూ కళ్ళ నీళ్లు పెట్టి అడుగుతున్నారు అధ్యక్షా.

మ.12.40

ఇది నగ్న సత్యం అధ్యక్షా. ఈ మధ్య నేను దుబాయ్ వెళ్లినపుడు ఒక మిత్రుడు తన ఇంట్లో భోజనం పెట్టి, మైనారిటీలకు మనం పూర్తిగా ఫీజు రీయింబర్సు చేస్తున్న విషయం చెప్పి అభినందించాడు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృ ష్టికి తెస్తున్నాను అధ్యక్షా. ఇతర దేశాలలోనూ, మన పక్క రాష్ట్రాలలోనూ కూడా రాజశేఖర రెడ్డి గారు ప్రవేశ పెట్టిన ఈ ఫీజుల రీయింబర్సుమెంటు గురించి అభినందిస్తూ వుంటే, వీళ్లు గుండమ్మ కథ సినిమాలో కాశీకి పోయాను రామాహరి గంగ తీర్థమ్ము తెచ్చాను రామాహరి అంటూ, అసలు కాశీకే పోలేదు రామాహరి, మునిసిపాలిటీలో నీళ్లే రామాహరి అంటు న్నారు. ఇన్ని చేస్తూ వుంటే, వాళ్లు మునిసిపాలిటీలో మురికి నీళ్లు అంటే ఎంత బాధగా వుంటుంది అధ్యక్షా? చేసింది చెబుతున్నాం. చెయ్యనిది చెప్పడం లేదు.

ఇక ఎస్‌సి, ఎస్‌టిలు, మైనారిటీల విషయంలో ఇచ్చిన నిధులు నభూతో నభవిష్యతి అధ్యక్షా. ఇంతకన్న ఏ ముఖ్య మంత్రి మాత్రం చేయగలడు? ఇన్ని పనులు చేస్తున్నపుడు హర్షించాల్సింది పోయి, ఇట్లాంటి కువిమర్శ చేయకూడ దని చెబుతూ ఈ ప్రభుత్వానికి కూడా మీ ద్వారా ఒక విన్నపం చేస్తున్నాను. మెస్ బిల్లులు కూడా ఎంత అయితే అంతా కూడా ప్రభుత్వమే చెల్లించాలని కోరుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జల్లి విల్సన్ : అధ్యక్షా, విద్యార్థులకు స్కాలర్‌షిప్పుల పంపిణీ విషయం అంశం మీద చర్చ విషయానికి సంబంధించి, స్వల్ప వ్యవధి చర్చలో నాకు అవకాశం కల్పించినందుకు తమకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మరీ ముఖ్యంగా ఈ సందర్భంగా సంక్షేమ రాజ్యంలో సామాజిక న్యాయం కల్పించాలనే ఉద్దేశ్యంతో మన రాష్ట్ర బడ్జెటును లక్ష కోట్ల రూపాయలకు పైగా కేటాయించుకున్నాం. అందులో ముఖ్యంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు చెందిన కేటాయింపులు సక్రమంగా అమలు జరుగుతున్నాయా లేదా అనేది ఒక నోడల్ ఏజెన్సీ ద్వారా పర్యవేక్షించాలని అనుకున్నాము. ప్రభుత్వం కూడా నిర్ణయించింది. అది సక్రమంగా అమలు జరుగుతున్నదా లేదా అని ఒక సమగ్రమైన సమాచారంతో ఏదో ఒక సందర్భంలో సభ ముందు పెట్టవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే ఈ మధ్య కాలంలో సంక్షేమ బాట అనే కార్యక్రమం రూపొందించుకుని, అన్ని హాస్టళ్లను ప్రజాప్రతినిధులు అధికారులు పరిశీలించడం జరిగింది. అక్కడున్న సమస్యలు, సౌకర్యాలు అన్నిటిపైన అంచనాలను రూపొందించి, అధికారుల ద్వారా పంపించడం జరిగింది. కాని సమస్యను పరిష్కరించే దాని కోసం నిధులు విడుదల అయ్యాయా, శాంక్షను అయ్యాయా – వీటన్నింటినీ పరిశీలించాల్సిన అవసరం ఉంది.

ఎందుకంటే, ఎస్‌సిల వెల్ఫేర్ కొరకు నియమించిన శాసన సభ కమిటీలో నన్ను ప్రత్యేక ఆహ్వానితుడిగా తమరు నన్ను పంపించినపుడు, అక్కడకు వెళ్లినపుడు కొన్ని సమస్యలు వచ్చాయి. నాకు అక్కడ ఎదురైన సమస్యలు సంక్షేమ బాటలో వచ్చిన సమస్యల పరిష్కారానికి తయారు చేసిన అంచనాలు గాని, ఇవన్నీ గానీ పరిపూర్తిగా లేవని, అసంపూర్తిగా ఉన్నాయని పెద్దగా వినిపించింది. దీనిని పరిపూర్తి చేయడానికి కృషి చేయాలని నేను కోరుతున్నాను.

ఇక ఈ స్కాలర్‌షిప్పుల అంశానికి వస్తే, గత సంవత్సరం షెడ్యూల్డు జాతులకు చెందిన డిపార్టుమెంటు రెండు సంవత్సరాలకు సంబంధించిన వివరాలు కేంద్ర ప్రభుత్వానికి సకాలంలో పంపించకపోవడం వల్ల దాదాపు రూ.292 కోట్లు మన రాష్ట్రానికి రాకుండా పోయాయి. ఇవి వేరే రాష్ట్రాలకు పోవడం వల్ల నష్టం జరిగింది. వాస్తవాన్ని అంగీకరించి, ఇటువంటి తప్పిదం గాని, పొరబాటు గాని భవిష్యత్తులో పునరావృతం కాకుండా, మనకు రావలసిన డబ్బును రాబట్టడానికి సంక్షేమ శాఖ అధికారులు కృషి చేయాలని కోరుతున్నాను.

అలాగే బి.సి.లకు రూ.232 కోట్లు పెండింగులో ఉన్నాయి. అవి చెల్లించాలని విద్యార్థి సంఘాలు, పెద్దలు, ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిశారు. వెంటనే విడుదల చేస్తామని వారన్నారు. ఇంకా విడుదల కాలేదని సమాచారం. విడుదల అయితే సంతోషమే.

అలాగే ఈ సంవత్సరం 10 లక్షల మంది బి.సి. విద్యార్థులకు రూ.300 కోట్లకు పైగా గత జూన్ మాసం నుంచి ఈనాటి వరకూ బకాయిలు ఉన్నాయి. ఆ బకాయిలు ఈనాటి వరకూ విడుదల కాని పరిస్థితి. మనం ఆన్‌లైన్ ఆన్‌లైన్ అని చెప్పుకుంటున్నాం. ఆన్‌లైన్ ద్వారా స్కాలర్‌షిప్పుల దరఖాస్తులు స్వీకరిస్తామని, స్కాలర్ షిప్పులు పంపిణీ చేస్తామని అంటున్నారు. అన్‌లైన్‌ని స్కాలర్‌పిప్పుల అప్లికేషను ఫారాలు సేకరించడానికి కొంత కోటా లేక పరిమితి విధించినట్లు కనిపిస్తోంది. దానికి మించి అది స్వీకరించడం లేదు. మిగిలిన అప్లికేషన్సును ప్రభుత్వానికి నేరుగా ఇవ్వడానికి లేట్ అవుతోంది. ఇది స్పీడ్ యుగమని చెబుతూ, ఆన్‌లైన్ ద్వారా చేస్తున్న మోసం, కుట్రలను సరి చేయాలని కోరుతున్నాను. అది లేకుండా చేయాలని కోరుతున్నాను. అలాగే ఆన్‌లైన్ ద్వారా స్వీకరించలేకపోయినపుడు, గవర్నమెంటుకు పంపిన దరఖాస్తులను అన్నింటినీ సక్రమంగా పరిశీలించి, వెంటనే వారికి ఈ పద్ధతిలో స్పీడ్‌గా చేయాలని కోరుతున్నాను.

ఇప్పుడు అందరూ చెబుతున్నారు. పువ్వాడ నాగేశ్వర రావు గారు చెప్పారు, డీజిల్, పెట్రోల్, క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గాయని. అయితే ఇక్కడ మాత్రం ధరలు పెరుగుతున్నాయి. అందుచేత మెస్ ఛార్జీలు రూ.400, 450 ఇస్తున్నవాటిని రూ.1000 కి పెంచాలని కోరుతున్నాం. స్పెసిఫిక్‌గా ఇంత అంత అని మేము చెప్పడం లేదు, రూ.1000 కి పెంచాలని మా పార్టీ వైపు నుంచి ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతోంది. అలాగే ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రతి నియోజక వర్గానికి ఒక హాస్టల్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. చేసిన హామీలను అమలు చేయాలని కోరుతున్నాను. అలాగే ప్రతి జిల్లా కేంద్రంలో ఒక బి.సి. కాలేజి హాస్టల్‌ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. దానిని అమలు చేయాలని కోరుతున్నాను. మేము చెప్పేది, మీరు సంక్షేమ బాటలో గాని, మీ ప్రసంగాలలో గాని, బయట గాని, ఉత్సవాలలో, సంబరాలలో ప్రసంగిస్తూ, మీరు ఇచ్చిన వాగ్దానాలను తు.చ. తప్పకుండా అమలు చేసి, బడుగు వర్గాలకు సామాజిక న్యాయం కల్పించాలని మరీ మరీ మా పార్టీ వైపు నుంచి విజ్ఞప్తి చేస్తున్నాను మీ ద్వారా.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఎస్‌సి, ఎస్‌టి, బిసి స్కాలర్‌షిప్పులు, మెస్ ఛార్జీల గురించి చాలా మంది చాలా విషయాలు చెప్పారు. నేను రెండు మూడు విషయాలు మీ దృష్టికి తెస్తున్నాను.

ప్రభుత్వం ఇచ్చేది పెంచిన మాట వాస్తవం, గతం కన్నా. అదే సందర్భంలో ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా ఇప్పుడు పెంచినవి సరిపోవడం లేదు. వాటిని దృష్టిలో పెట్టుకుని, పెరిగిన ధరలకు అనుగుణంగా మరింత పెంచాల్సిన అవసరం ఉన్నదని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా పెంచినవి అమలు చేయడంలో చాలా లోపాలు ఉన్నాయి. ఉదాహరణకు, 2007-08 లో అంతకు పూర్వం కూడా, ఫీజు రీయింబర్సుమెంటుకు సంబంధించి, చాలా మంది సామాన్య విద్యార్థులకు అందించ లేదని పెద్ద చర్చ ఉంది. మేము అడుగుతున్నాం. యాజమాన్యాలు కనీసం ఎక్విటెన్సులు కూడా గవర్నమెంటుకు సబ్మిట్ చేయడం లేదనే ఆరోపణలు వచ్చినప్పటికీ, ప్రభుత్వం తగిన విధంగా స్పందించలేదు. కారణం ఏమిటి? ప్రభుత్వం విద్యార్థులకు అందించాలనుకున్న ఈ అరకొర చర్యలైనా తగిన విధంగా అందజేయాలని కోరుతున్నాను. అందకుండా యాజమాన్యాలు అడ్డుపడుతున్న పరిస్థితి ఉన్నపుడు ప్రభుత్వం ఎందుకు కఠినంగా వ్యవహరించడం లేదు? ఇట్లాంటి విషయాలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయా? వస్తే ఏ విధమైన చర్యలు తీసుకున్నారో తెలియజేస్తే బాగుంటుందని అభిప్రాయ పడుతున్నాను.

మ. 12.50

రెండవ విషయమేమంటే, ఫీజులకు సంబంధించి ఇంటర్ విద్యార్థులుకు రూ.900లు, డిగ్రీ చదివే ఆర్ట్స్ విద్యార్థులకు రూ.1500లు, సైన్స్ గ్రూప్స్ చదివే వారికి రూ.1800ల చొప్పున ప్రభుత్వం ఇస్తున్నది. మంచిదే. ప్రభుత్వం విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా విద్య అందిస్తామని చెపుతోంది. సంతోషం. కానీ ఇది వాస్తవ విరుద్ధంగా ఉంది. ప్రభుత్వం ఇచ్చే రేటు ఒకటైతే, యాజమాన్యాలు వసూలు చేస్తున్న ఫీజు రేట్లు మరొకటి. యాజమాన్యాలు ఐదు వేల రూపాయల నుండి 12వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నాయి. దీనివల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. డబ్బులు కట్టక పోతే సీటు లేదని చెపుతున్నారు. ఇది నిజమా? కాదా? మీరే చెప్పాలి. దీని విషయంలో ప్రభుత్వం తీసుకోబోయే చర్యలు ఏమిటి? ఉచితంగా విద్యని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. యాజమాన్యాలు ఎక్కువ ఫీజు వసూలు చేయకుండా చూడాలి. ప్రభుత్వం ఒక రీజనబుల్ రేటు నిర్ణయించి, యాజమాన్యాలకు, విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా చూసి ఆ రేటునే ప్రభుత్వం ఇస్తే బాగుంటుంది. అప్పుడే విద్యార్థులకు ఉచితంగా విద్యని అందించిన వారమౌతామన్నది నా అభిప్రాయం. విద్యార్థులకు ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా, బ్యాంకుల్లో అకౌంట్ ఓపెన్ చేయించి విద్యార్థులకు డబ్బు ఇస్తోంది. కానీ, అకౌంట్ ఓపెనింగ్ విషయంలో విద్యార్థులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రతి విద్యార్థికి బ్యాంకర్లు విధిగా అకౌంట్ ఓపెన్ చేసే విధంగా చూడాలని కోరుతున్నాను. గవర్నమెంట్ ఇచ్చే ట్యూషన్ ఫీజు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

హాస్టళ్ల నిర్వహణ విషయంలో మార్పులు రావాలి. చిన్న చిన్న విషయాల్లో కూడా భయంకరమైన పరిస్థితి ఉంది. హాస్టళ్లలో నీరు, లైటింగ్, మరుగుదొడ్లు వంటివి సక్రమంగా లేక విద్యార్థినీ విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ప్రైవేటు భవనాల్లో ఉన్న హాస్టళ్ల విషయంలో యాజమాన్యాలు తగిన చర్యలు తీసుకోవడం లేదు. అధికారులు లాలూచి పడి సరైన యాక్షన్ తీసుకోకపోవడం వల్ల విద్యార్థులకు ఇబ్బంది ఔతోంది. గతంలో ఎమ్.ఎల్.ఏ.లు, ఎమ్.ఎల్.సి.లు నెలకు ఒక పర్యాయం హాస్టళ్లలో పడుకొని, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకోవాలని నిర్ణయించుకొన్నాము. ఈ కార్యక్రమం రెండు, మూడు నెలలు మాత్రమే సక్రమంగా జరిగింది. నేను మూడు నెలలకు ఒకసారో లేక ఎప్పుడు వీలైతే అప్పుడు హాస్టళ్ల తనిఖీ చేశాను. తనిఖీ చేసిన సందర్భంలో గుర్తించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చాను. కానీ, మేము వ్రాసిన లేఖలలోని అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. మీరేమో హాస్టళ్లను చూసి రమ్మంటున్నారు. ప్రజాప్రతినిధులు హాస్టళ్లను చూసి వచ్చిన తరువాత చేసే సూచనలను పట్టించుకోకపోతే ఎట్లా. మీరు సమస్యలను పరిష్కరించి ఎంకరేజ్ చేస్తే మరింత మంది హాస్టళ్లను విజిట్ చేసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి ఆస్కారం ఉంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, నేను ఒక ఉపాధ్యాయుణ్ణి. రాజకీయ నాయకుడిలా ఉపన్యాసం ఇవ్వడానికి రాలేదు. ఇంచుమించుగా రాష్ట్రంలో ఉన్న అన్ని హాస్టళ్లను నేను తిరిగాను. ప్రొఫెషనల్ కాలేజీ విద్యార్థులతో మాట్లాడాను. ప్రొఫెషనల్ కాలేజీల్లో ఫీజుని పూర్తిగా రీ ఇంబర్స్ చేస్తున్నామని మీరు హామీ ఇచ్చారు. కాలేజీ విద్యార్థులతో మాట్లాడితే, ప్రభుత్వం ఫీజు క్రింద రూ. 20వేలు ఇస్తుండగా, వారు కడుతున్న ఫీజు రూ. 50,000లు. ఫీజ్ రీ ఇంబర్స్‌మెంట్ పూర్తిగా ఇస్తానని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాబట్టి, మేనేజ్‌మెంట్‌కి డబ్బు కట్టడానికి విద్యార్థులు సిద్ధంగా లేరు. పూర్తి ఫీజు చెల్లిస్తేనే మేనేజ్‌మెంట్ విద్యార్థులను కాలేజీలో ఉం చుకొంటామంటోంది. దీనివల్ల కాలేజీ యాజమాన్యాలకు, విద్యార్థులకు తగాదాలు వస్తున్నాయి ప్రొఫెషనల్ కాలేజీల్లో గత రెండు మూడు మాసాల నుండి ప్రశాంతత లోపించిందని తెలియజేస్తున్నాను. ప్రతి ఇంజనీరింగ్ కాలేజీలో మేనేజ్‌మెంట్‌కు విద్యార్థులకు తగాదాలు వస్తున్నాయి. మీరు ప్లాట్‌ఫామ్‌పై ఏ హామీలైతే ఇస్తున్నారో వాటిని పాటించమని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది పోస్ట్ మెట్రిక్ కాలేజీలకు సంబంధించిన విషయం.

ఇక ప్రీ మెట్రిక్ హాస్టల్స్ గురించి చెపుతాను. నేను రెండు రోజుల క్రితం జాకారం హాస్టల్ వెళ్లాను. అక్కడ ఆరు వందల మంది విద్యార్థులు ఉన్నారు. అక్కడ కరెంటు పోతోంది. అన్నంలో పురుగులు వస్తున్నాయి, అవి కనిపించడం లేదు, కనీసం అక్కడ జనరేటర్‌ని ఏర్పాటు చేయమని అడిగినా పట్టించుకోవడం లేదు. గతంలో కూడా ఈ సమస్యపైనే అప్పీల్ చేశాను. సంక్షేమ హాస్టళ్లలో జనరేటర్స్ అయినా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

హాస్టల్ విద్యార్థులకు పెట్టే భోజన విషయాలను పరిశీలిం చడానికి కాంట్రాక్టర్లను పెడతామని అంటున్నారు. లాభార్జనే కాంట్రాక్టర్ల మొదటి లక్ష్యం. మరి ఎవరిమీద ప్రాఫిట్ సంపాదిస్తారు. నోరులేని ఎస్.సి. ఎస్.టి. పిల్లల దగ్గర నుండి సంపాదించడం జరుగుతోంది. దయచేసి కాంట్రాక్టర్లకు ఈ పిల్లలను అప్పగించకండి. హాస్టళ్లలోని విద్యార్థులకు పెట్టే అన్నం ఒకసారి చూడండి. విద్యార్థులు అన్నం బాగాలేదని అంటే, ఇంతకంటే మంచి అన్నం మీ ఇంటి దగ్గర తింటారా అని అడుగుతారు. అంటే వారి దారిద్ర్యాన్ని మనం చర్చకు పెడుతున్నాము. వారికి ఇంటి దగ్గర లేదు, కాబట్టే హాస్టల్‌కి వచ్చారు. ఆ పిల్లల దారిద్ర్యాన్ని అపహాస్యం చేయడం సరైన పద్ధతి కాదు. ఈ దేశంలో స్కాలర్ షిప్స్ ఎందుకు వచ్చాయంటే, ఈక్వాలిటీ ద్వారా దేశంలో సోషలిజాన్ని తీసుకురావడానికని తెలియజేస్తున్నాను. Equality through reservations. అంబేద్కర్ గారు ఆలోచించి, ఈ దేశంలో ఈక్వాలిటీ తీసుకురావాలంటే రిజర్వేషన్స్ ద్వారా తీసుకు

రావచ్చుని చెప్పారు. రిజర్వేషన్ ఇవ్వడమే కాదు, వారికి కావాల్సిన ఆర్థిక స్తోమతకి కూడా మనం సహకరించాలి. ఎంతో మంది పేద పిల్లలు, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలకు వస్తున్నారు. ఇది శుభసూచకం. ఈక్వాలిటీ రావాలి కానీ, ఈక్వాలిటీ ద్వారా ఎక్సలెన్సీ రావాలి. ఆర్థిక స్తోమత కలిగించాలి. నేను ఏటూరినాగారం స్కూల్‌కి వెళ్లి చూస్తే అక్కడ ట్రైబల్ పిల్లలను క్రింద కూర్చోపెట్టారు. ఆ పిల్లలు ఏమనుకొంటున్నారంటే "పట్టణాల్లో శ్రీమంతుల పిల్లలను కుర్చీలపైనా కూర్చోపెడతారు, మమ్మల్ని క్రింద కూర్చోపెడతారన్న" భావన కలుగుతోంది. వీరిని స్కూళ్లకు తీసుకు వచ్చి ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ లోను చేసే ప్రయత్నం మనం చేస్తున్నాము. డబ్బు లేదన్న మాట వాస్తవమే. ఏ ప్రియారిటీల్లో మనం ఆలోచించాలి. మనకు ఉన్న డబ్బుని వారి కోసం ఉపయోగించాలి. ఉన్న డబ్బుని ఎప్పుడూ శ్రీమంతుల కోసమే ఉపయోగించి, పట్టణాల్లో ఉన్న పిల్లల కోసమే ఉపయోగించి ఆ ట్రైబల్ పిల్లలను పట్టించుకోకపోతే, ఆ పిల్లల్లో ఇన్‌ఫీరియారిటీ వస్తుందనే విషయం ఆలోచించాలి. నేను నిన్ననే ఏటూరినాగారానికి వేరే కార్యక్రమ విషయమై వెళ్లి వచ్చాను. పరిగి తాలూకాలో జరిగిన విషయం నేను చూశాను.

మ.1.00

నేను ఒకటే అడిగాను. ఉపకార వేతనాల కన్నా కనీసం ఆరు నెలలకు ఒకసారైన ఆడ పిల్లలకు మెడికల్ చెక్ అప్ చేయించండని అడిగాను. ఒక డాక్టర్ కూడా అటాచ్ లేదు. అది కూడా పట్టించుకోండి. దానికి ఎన్నో ఫైనాన్షియల్ కారణాలు వుండవచ్చును. కాని, ఎక్కడ ఎవరి కోసం, దేని కోసం డబ్బు ఖర్చు పెట్టాలో దానికి మనం డబ్బు ఖర్చు పెట్టినట్లైతేనే, ఆ పిల్లల్లో విశ్వాసం కుదిరేటటువంటి అవకాశం వున్నది. ఉపకార వేతనాలకు కావాల్సిన డబ్బులు మీరు ఇస్తున్నారు. కాని, మీరు ఏ వాగ్దానాలు అయితే చేస్తున్నారో, దానిని అమలులోకి తీసుకొని రావాలి. రెండవది హాస్టల్స్ యొక్క పరిస్థితి పైన ఇది వరకు ఎన్నోసార్లు మీ దృష్టికి నేను తీసుకొని వచ్చాను. మరొకసారి కూడా మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. మిమ్మల్ని అడిగింది చిన్న చిన్న విషయాలు. జనరేటర్‌లు అడిగాను. తిండి గురించి అడిగాను. దీన్ని గురించి మనం పెద్దగా పట్టించుకోకుంటే, ఆ పిల్లలకు, మనం చెప్పే చదువు వంట పట్టడం లేదు. వారికి రాకపోతే ఏమంటున్నామంటే శుంఠగా నీకెక్కడ చదువు వస్తుందిరా అని అంటున్నాము. మనం అపహాస్యం చేయడానికి వారిని స్కూళ్లలోకి తీసుకొని రావడం లేదు. వారి క్లాస్ రూములోకి వెళ్లాను. వారి క్లాస్ రూములోకి పోతే, పెట్టెలు అక్కడే వున్నాయి. వారి యొక్క పక్క బట్టలు అదే రూములోనే వున్నాయి. తీరా వాళ్ల క్లాసులు కూడా అదే విధంగా జరుగుతున్నాయి. టీచింగ్ అపాయింట్‌మెంట్ దగ్గర కూడా టీచర్స్‌ను మనం అదే విధంగా అపాయింట్‌మెంట్ చేయడం జరుగుతోంది. సెకండరీ గ్రేడ్ టీచర్స్‌తో మనం అపాయింట్‌మెంట్ చేస్తున్నాము. ఇతర దేశాలలో అయితే పేదలకు క్వాలీఫైడ్ టీచర్స్‌ను ఇస్తారు. కాని, మన దేశంలో అయితే వారికి సెకండరీ గ్రేడ్ టీచర్స్‌ను అపాయింట్‌మెంట్ చేస్తున్నాం. కాబట్టి మన ప్రాధాన్యం మారవలసిన అవసరం వున్నదని కూడా మనవి చేస్తున్నాను. రిజర్వేషన్లు బిచ్చగాడికి ఇచ్చినట్లు కాదు. వారికి అన్యాయం ఏ విధంగా జరిగిందో, ఆ రుణాన్ని తీర్చుకోవడానికి మనం వారికి ఆ రిజర్వేషన్స్ ఇచ్చామని మనం మరిచిపోవద్దు అని నేను మనవి చేసుకుంటున్నాను. దీని దృష్ట్యా మనం ఆలోచించి, దయచేసి స్కాలర్‌షిప్‌లను ఇవ్వడం మనం ఏదో వారికి సహాయం చేస్తున్నట్లు కాదు. సమాజంలో ఇప్పటి వరకు వారికి ఏ అన్యాయం జరిగిందో, ఆ అన్యాయాన్ని తొలగించడం కోసమే ఈ సమాజం తన యొక్క రుణాన్ని తీర్చుకుంటుందని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి: అధ్యక్షా, యస్సీ, యస్టీ, బిసి మొదలగు వసతి గృహాలకు కానివ్వండీ. విద్యార్థులకు కానివ్వండీ. మరి ఎన్నో రెట్లు డబ్బులు పెంచిన మాట వాస్తవం. గతంలో కన్నా వసతి గృహాలు బాగా నడుస్తున్నాయి. మంచిగా మెయిన్‌టెయిన్ అవుతున్నాయి. అదే విధంగా యస్సీ, యస్టీ, బిసి విద్యార్థులు కూడా చాలా సంతోషంగా వున్నారు. అందులో సందేహం అక్కర లేదు. రాజ శేఖర రెడ్డి గారి ప్రభుత్వం అవి సరిపోవని చెప్పి, నిధులు పెంచాలనే

ఉద్దేశంతోనే ఉపకార వేతనాలు పెంచడం కూడా జరిగింది. అయితే ఇక్కడ ఒక విషయమేమిటంటే, ఈ ట్యూషన్ ఫీజులు కూడా రీఇంబర్స్‌మెంట్ చేస్తున్నారని చెప్పి, బిసి మంత్రి గారు, ఇతర మంత్రులు చెప్పడం చూశాను. ఈ రాష్ట్రంలో సుమారు పది వేల ఉన్నత పాఠశాలలు వున్నాయి. ట్యూషన్ ఫీజు మాత్రం రీఅంబర్స్‌మెంట్ జరగడం లేదు. 6వ తరగతి, 7వ తరగతుల్లో జాయిన్ అయితే 9 రూపాయలు ట్యూషన్ ఫీజు కట్టాలి. 8వ తరగతి, 9వ తరగతి, 10వ తరగతులకు చేరే విద్యార్థి లేదా చదువుతున్న విద్యార్థి 20 రూపాయల స్పెషల్ ఫీజు కట్టాలి. అయితే దానికి రీఇంబర్స్‌మెంట్ జరగడం లేదు. ఆ చదివిన పాఠశాలల్లో , యస్సీ, యస్టీ, బిసి విద్యార్థులకు వసూలు చేయవద్దు, ఉన్నత కుటుంబాలలో చదివే విద్యార్థుల దగ్గర వసూలు చేయమని మీరు ఆర్డర్ అయితే ఇచ్చారు. యస్సీ, యస్టీ, బిసి విద్యార్థులకు రీఇంబర్స్‌మెంట్ జరగకపోవడం వల్ల, ఉన్నత కులాల వారు చెల్లించిన ఆ ఫీజులలో నుండే స్వాతంత్ర్య దినోత్సవం, ఆటల పోటీలు, వ్యాస రచన పోటీలు అనేక రకమైనటువంటి అంశాలు ఈ ఫండ్‌తోనే లింక్ అయివున్నాయి. కాబట్టి ఆ డబ్బులు సరిపోక ఉన్నత పాఠశాలలు చాలా ఇబ్బంది పడుతున్నాయి. కాబట్టి ఆ పద్ధతిలో ప్రభుత్వం స్పెషల్ ఫీజును కూడా రీఇంబర్స్‌మెంట్ ఇచ్చే ఆలోచన చేయాలి. ఎగ్జామినేషన్ ఫీజు కూడా అక్కడ వున్న హెడ్మాష్టర్ ఉన్నత కులాల వారి దగ్గర వసూలు చేసి, అందులో నుంచే అందరి పిల్లల కామెన్ ఎగ్జామినేషన్ బోర్డు ఫీజు కూడా కడుతున్నారనే విషయాన్ని మీ ద్వారా మంత్రుల దృష్టికి తీసుకొని వస్తున్నాను. దయచేసి ఆ స్పెషల్ ఫీజు కూడా రీఇంబర్స్‌మెంట్ చేసేందుకు చర్య తీసుకుంటే, పాఠశాల విద్యార్థులలో చైతన్యం వస్తుంది. విద్యా ప్రమాణాలు పెరుగుతాయనే విషయాన్ని మీ ద్వారా సంబంధిత మంత్రి దృష్టికి తీసుకొని వస్తున్నాను.

SRI JUPUDI PRABHAKAR RAO –Sir, with all the inequalities in the Society, now we are debating ఈ రాష్ట్రంలో 60 సంవత్సరాల స్వతంత్రం తర్వాత, విద్యార్థుల వేతనాలు, చెల్లింపులు, మెస్ చార్జీల పెంపు వాటి మీద లఘు చర్చకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. శరవేగంతో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు తీసుకొని దూసుకపోతున్నటువంటి డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ఈ ప్రభుత్వాన్ని, ఈ రాష్ట్రంలో 2 కోట్ల మంది దళితుల తరపున ఒక పాజిటివ్ యాంగిల్‌లో తీసుకొని, మేము కొన్ని విషయాలను స్పష్టంగా వుంచదల్చుకున్నాము. I do not want to compare what the previous Government did and the present Government is doing but as the elder Sri. Ch Ramaiah Garu said the social responsibility of the politicians and the Government both present and past. దీనిని మరిచినప్పుడు అనేకమైనటువంటి విషయాలు ఈ రాష్ట్రంలో గాని, దేశంలో గాని జరిగినటువంటివి కనబడుతున్నాయి. పేద ప్రజలు యస్సీ, యస్టీ, బిసి, మైనారిటీలు కాన్విండీ దాదాపు మెజారిటీ ప్రజలుగా 80 శాతం ప్రజలు ఈ దేశంలో వున్నప్పుడు, వీరి మీద ఒక లఘు చర్చనే కాకుండా, ఈ కార్యక్రమాల మీద ఒక రోజు మొత్తం చర్చఈ కౌన్సిల్‌లో జరగాలని నేను ఇంతకు ముందు ఒక విన్నపం కూడా చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు ఒక గంట సమయంలోనే 10 మందితోటి మట్లాడిస్తే, ఆ పది మందిలో కూడా వసతి గృహాల్లో చదవనటువంటి, వసతి గృహాలను దూరంగా చూసినటువంటి వ్యక్తులే వసతి గృహాలను వర్ణించి మాట్లాడితే నాకు కలిగిన బాధతో మాట్లాడుతున్నాను. సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్‌ల ద్వారా హైస్కూళ్ల నుంచి ఇంజనీరింగ్ వరకు చదువుకొని, ఆ తర్వాత ఉద్యోగం దొరకక మానసికంగా ఎవరైతే బాధపడుతాడో, మానసికంగా ఎవరైతే ఫీల్ అవుతాడో, మానసికంగా ఎవరైతే ఇబ్బంది పడుతాడో వాడే స్పష్టంగా చెప్పగలడు. కాబట్టి వాళ్లకు అవకాశాలు ఎక్కువ ఇచ్చేటటువంటిదిగా ఈ సభ వుండాలని నేను ప్రాధేయపడుతున్నాను. అనేక సందర్భాలలో ఉపకార వేతనాలు 2002వ సంవత్సరములో ఎలాగున్నాయి, 2009వ సంవత్సరములో ఎలాగున్నాయంటే, మనం కొత్తగా చెప్పవలసిన అవసరం లేదు. పెరిగినటువంటి మీడియా ప్రతి రోజు ఇస్తున్నటువంటి సమాచారం మీ దగ్గర వున్నది. ఇక్కడ ముగ్గురు మంత్రులు వున్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పిల్లి సుబాష్ చంద్రబోస్ గారు , గిరిజన శాఖ మంత్రి రెడ్యానాయక్ గారు, వెనుకబడిన తరగతుల మంత్రి ముఖేష్ గారు ఇక్కడ వున్నారు. అదే విధంగా మైనారిటీ మంత్రి షబ్బీర్ అలీ గారు

ఇక్కడ వున్నారు. అదే విధంగా వికలాంగులు, శిశు సంక్షేమ మంత్రి గారు ఇక్కడ వున్నారు. ఫైనాన్స్ ఏ విధంగా వస్తోంది, పోతోంది అనే చూసేటటువంటి మా ప్రియతమ నాయకుడు అనుభవజ్ఞులైనటువంటి రోశయ్య గారు కూడా ఇక్కడ వున్నారు. వీటి అన్నింటిలో what is the budget allocation in the previous Government and the present Government? దీని కన్న ఈ ఎలకేట్ చేసినటువంటి ఈ డబ్బు గాని, ఇచ్చినటువంటి సదుపాయాలు గాని, ఎంత మాత్రం ఆ సమాజానికి, వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు సక్రమంగా ఉపయోగపడ్డాయి? What is the accountability from the Government side? I want to stress upon here very systamatically. నేను రాష్ట్రమంతా తిరిగే క్రమములో ఏ ఊరికి వెళ్లినా వసతి గృహాలను ఖచ్చితంగా విధిగా చూసి రావడం జరుగుతున్నది. వసతి గృహాలు ఎందుకు చూస్తున్నామంటే, నేను చదువుకున్న సమయంలో వున్నటువంటి వసతి గృహాలు ఎలా ఉంటేవి, ఈ రోజు 2009వ సంవత్సరములోని వసతి గృహాలలో ఏ విధమైనటువంటి డెవలప్‌మెంట్ వున్నది, What is the comparison? అనేటటువంటిది కూడా చూస్తున్నాము. Yes. There is no doubt about it. There is improvement. But the improvement according to the rates which have gone up. వీటి ప్రకారం కూడా జరిగిందా, లేదా? అనేటటువంటిది కూడా మనం చూడవల్సిన అవసరం వున్నది. మొన్న నేను వికారాబాదు వెళ్లినప్పుడు, ఆ వికారాబాదులో వున్నటువంటి గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ చూసినప్పుడు చాలా అద్భుతంగా వున్నది. It is something like amazing.

మ. 1.10

ఎలా వుందంటే, ఒక కార్పొరేట్ కాలేజీలోకన్నా, ఒక కార్పొరేట్ స్కూల్‌లో వున్న సిస్టమ్స్ కన్నా , అక్కడ వున్న గ్రూప్ డిస్కషన్సుకన్నా కూడా , అలాగే ఆ సిస్టంలో క్లాసెస్‌లో చెప్పే విధానంగానీ ఈ స్కూల్సులో చాలా అద్భుతంగా వుంది. అదెలా వుందంటే మేము ముందు పుట్టి తప్పుచేశామేమో నన్నంత ఈర్ష్య వారిని చూస్తే నాకు కలుగుతోంది. ఇక ఆక్కడ రికార్డులు, నేషనల్ లీడర్సు ఫొటోలు, ఇంకా ఇతర ఫొటోలు అన్నీ చాలా బాగున్నాయి. But there is a missing element which I don't understand—Dr. Babasaheb Ambedkar photo is not there డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఫొటో మాత్రం లేదు. The leaders who have come up from Vikarabad area, or the Government officials near the Vikarabad area how they missed to see the Photo of Dr.Babasaheb Ambedkar. If they miss, they missed the very philosophy of Dr.Ambedkar. Not only the photo ఫొటోలో మాత్రం వున్నప్పుడు యట్‌లీస్ట్ ఆ ఫొటోను చూసి ఆ జనరేషన్ , ఆ జాతికి సంబంధించిన వాళ్లు చూసి, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారు ఈ భారత దేశానికి స్వాతంత్ర్యం ఇచ్చారు. మా జీవితాలలో వెలుగునిచ్చాడు అని ఆయన జ్ఞాపకార్థంగా మేమందరం ఇక్కడ వున్నామని ఒప్పుకునేటువంటి, చూసుకునేటువంటి ఒక అవకాశం లేకుండా చేశారు. వెంటనే I have instructed the person who is running the college రేపు నేను మళ్లీ ఒక వారం లోపు బహిరంగ సభకు ఇక్కడకు వస్తాను. అప్పటిలోగా మీరు డా. అంబేద్కర్ గారి ఫొటో ఇక్కడ పెట్టాలి. లేకపోతే నేను కంప్లైంట్ చేస్తానని చెప్పడం జరిగింది. ఇది ఒకటి నేను చూసినటువంటి ది. మనం అనేక మైనటువంటి కాలేజీలు, విషయాలూ చూసినట్లైతే, With the liberlisation, globalisation and privatisation, this Government has taken steps గవర్నమెంటు తీసుకున్నటువంటి స్టెప్స్ ఎంత అమోఘంగా వున్నాయంటే, మిత్రులారా నేను ముందుగా చెప్పినట్లుగా I want to stress upon the positive angle పాజిటివ్ యాంగిల్. నెగిటివ్ యాంగిల్ చాలా మంది చెబుతున్నారు. మా సిస్టర్ పద్మజ గారు చెప్పినట్లుగా, చెప్పలేక బాధతో కొన్ని విషయాలు అసంపూర్తిగా ఆవిడ చెప్పడం జరిగింది. వాస్తవాలు ఆ విధంగా వున్నాయి.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదువుతున్నటువంటి ఎస్.సి, ఎస్.టి విద్యార్థులు The Government reimbursed the entire school fees. Not only that, the Corporate colleges of Narayana, Chaitanya and Nalanda, for example రూరల్ గవర్నమెంటు స్కూల్సులో, హాస్టల్సులో చదువుకుని ఎవరైతే

విద్యార్థులు 456 మార్కులు తెచ్చుకున్నారో వారికి కార్పొరేట్ స్కూల్సులో చదువుకునేందుకు గాను అవకాశాన్ని యిచ్చి, బడ్జెటులో మిగిలినరూ. 30 కోట్లు గురించి డా. కె. రాజుగారు తీసుకున్న అంశాన్ని గురించి మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారికి చెప్పి కార్పొరేట్ కాలేజీలలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇవ్వవలసిందిగా చెప్పడం జరిగింది. దానిని వారికి రూ. 30 కోట్లు ఉపయోగించ దలచుకున్నాము. దీని వల్ల దాదాపు 500 మంది ఎస్.సి, ఎస్.టి. విద్యార్థులు నారాయణ, చైతన్య కార్పొరేట్ కాలేజీలలో చదవడం జరుగుతోంది. ఈ 500 మందికి ఆ కార్పొరేట్ కాలేజీలలో సీట్లు రావడం జరిగింది. దీని మూలంగా ఈ రోజు దాదాపు 8 వేల మంది విద్యార్థులు లబ్ధిని పొందుతున్నారు. It is amazing వీరు రాబోయే రెండు సంవత్సరాలలో తమ విద్యను పూర్తి చేసుకుని ఖచ్చితంగా ఇంజినీర్సు, లేక డాక్టర్సు కావడానికి అవకాశం వుంది. They will become Engineers, They will become doctors and they may become professional men in the Society. ప్రతి 5 గురు తెల్ల వాళ్లలో ఒక నల్లవాడిని కూడా అక్కడ అకామిడేట్ చేసే అవకాశం వుంది. They will not call it reservation but they call it affirmative policy. ఈ అఫెర్మేటివ్ పాలసీని డాక్టర్ అమర్‌నాథ రెడ్డి గారు డా. రాజశేఖర రెడ్డి గారిని ఒప్పించి ఇన్‌ఫోసిస్‌లో గాని, సత్యంలో గానీ విపరీతంగా పెరిగిపోతున్న సాఫ్ట్ వేర్ కంపెనీలలో 3 వేల మందిని ఎస్.సి, ఎస్.టి ఇంజనీర్సును తయారు చేసి, ఇన్‌ఫోసిస్‌లోకి పింపించిన విధానం కనపడుతోంది.

అపార్ట్ ఫ్రం ది ఈ రిజర్వేషన్ సిస్టెమ్. కూరగాయలు, అరటి పళ్లు అమ్ముకునేటువంటి ఒక ఎస్.సి. కుటుంబానికి చెందిన ఒక విద్యార్థి కంప్యూటర్ ఇంజనీరింగ్ చేసి ఉద్యోగం లేక ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో వుంటే , ఆతనికి 6 నెలలు ట్రెయినింగు ఇచ్చి , ఆ విద్యార్థికి ఒక ల్యాప్‌టాప్ ఇచ్చి, టాటా లోనో లేక ఇన్‌ఫోసిస్‌లోనో ఉద్యోగం యిప్పించినప్పుడు ఆ తల్లి సంతోషంతో కళ్లనీళ్లు పెట్టుకుంది. ఆ విద్యార్థికి తండ్రి లేకపోతే అన్నే తండ్రిగా అతనిని చదివించడం జరిగింది. తండ్రి లేని లోటును అన్నే తీర్చాడు. అందుచేత ఆ అన్న సంతోషంతో తనకు ఇంతకన్నా భాగ్యం ఏముందని పొంగిపోయాడు. ఇలాంటి విషయాలలో మనం Hats off to the Government. వందలాదిగా పెరిగి పోయిన ఇంజనీరింగ్ కాలేజీలు వున్నాయి. అవి ఐటిఐ కాలేజీలకన్నా ఎక్కువైపోయాయి.

గ్రామానికో కాలేజ్ పుట్టుకువచ్చింది. ఈ ఇంజినీరింగ్ కాలేజీలలో ఎస్.సి, ఎస్.టి లకు చెందవలసిన , రావలసిన 3 వేల ఒక వంద సీట్లు మిగిలి పోయాయి. అక్కడ ఆ అభ్యర్థులు లభించక పోవడం మూలంగా ఆ సీట్లను మేనేజ్‌మెంట్ వారు ఎస్.సి వారు లేరని, బి.సి. విద్యార్థులకు మారుస్తున్నారు. అలా బి.సి.లు కూడా లేనప్పుడు వాటిని ఓసిలుగా కన్వర్ట్ చేసుకుంటున్నారు. విద్యార్థులకు అమ్ముకుంటున్నారు. డబ్బు సంపాదించుకుంటున్నారు. అందుమూలంగా ఈ మూడు వేల వంద మంది ఎస్.సి, ఎస్.టి అభ్యర్థులు ఇంజనీర్సు కాకుండా నష్టపోతున్నారు. దీనికి కారణం ఏమిటని అడిగితే, నిజానికి ఎస్.సి, ఎస్.టి.కి చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఎమ్.పి.సి కోర్సు చదివినప్పటికీ డబ్బు లేకపోవడం మూలంగా వారు ఎమ్‌సెట్ పరీక్షలకు హాజరు కాలేకపోతున్నారు. అందుచేత, వారికి చెందవలసిన రిజర్వేషను కోటాలో ఇతర కులాలకు చెందిన వారు ఇంజనీర్సుగా తయారవుతున్నారు. కాబట్టి, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. వారిని నేను రిక్వెస్టు చేయడం జరిగింది. They passed the Intermediate Examination but they missed to appear for the EAMSET Examination ఈ 3 వేల ఒక వంద సీట్సును మేనేజ్‌మెంట్ వారు చాలా పర్‌ఫెక్టుగా బిసి లకు కన్వర్ట్ చేసి డబ్బు చేసుకునే విధానం కనిపిస్తోందన్న విషయం మాకు తెలిసి, ఆ విషయాన్ని మేం ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. వారికి ఎమ్.సెట్ రాయడానికి అవకాశం కల్పించవలసిందిగా కోరడం జరిగింది. అలా అవకాశం కల్పించకపోయినట్లైతే, ఈ 3 వేల ఒక వంద మంది ఎస్.సి, ఎస్.టి విద్యార్థులూ తమ అవకాశాలను కోల్పోతారనీ, వారి స్థానంలో ఇతర కులాలకు చెందిన, బి.సి.లు లేక ఓ.సి విద్యార్థులు ఇంజనీర్సుగా తయారవుతారని నేను ముఖ్య మంత్రి

గారికి చెప్పడం జరిగింది. దానితో రాజశేఖర రెడ్డి గారు ఇమీడియట్‌గా కన్వీనరు గారికి ఫోన్ చేసి , ఈ రోజు 2 వేల మంది ఎస్.సి, ఎస్.టి విద్యార్థులకు ఎమ్.సెట్. రాయక పోయినా ఇంటర్మీడియస్ ఎమ్.పి.సి కోర్సు చదివిన వారికి ఇంజనీరింగ్‌లో సీట్లు ఇప్పించడం జరిగింది. ఆ విధంగా మేనేజ్‌మెంట్ సీట్సులో ఎమ్.సెట్ పరీక్ష రాయకపోయినా ఇంజనీరింగ్ కోర్సులో చేర్పించిన ఘనత మన ముఖ్యమంత్రి గారు రాజశేఖర రెడ్డి గారికి దక్కింది. నాలుగు సంవత్సరాల తర్వాత రెండు వేల మంది ఎస్.సి, ఎస్.టి ఇంజనీర్సు మన సమాజంలోకి రాబోతున్నారు. వారు ధైర్యంగా కాలరు ఎత్తుకుని తిరిగే అవకాశం రాబోతోందని నేను స్పష్టం చేయదలచుకున్నాను. I explained very clearly about the A.P. Study Circle. I appeared for the I.A.S. and Group – I through A.P. Study Circle. I know, how it is running now.ఎ.పి స్టడీ సర్కిల్‌ను క్లోజ్ చేసి బంజారా హిల్స్‌లో ఏర్పాటు చేస్తే ఆ సర్కిల్సులో చదివే విద్యార్థులకు అనేక ఇబ్బందులు వచ్చిన విషయం వాస్తవం . ఈ విషయంలో విద్యాసాగర్ గారు కొన్ని రిఫారమ్స్ చేయదలచుకున్నప్పుడు హాస్టలు విద్యార్థులు అందరూ కూడా ఇబ్బందులు పడుతున్నప్పుడు నేను అక్కడకు వెళ్లడం జరిగింది. రాత్రి 12 గంటలకు వెళ్లి అక్కడ విద్యార్థులతో రాత్రి 2 గంటలకు మీటింగ్ పెట్టడం జరిగింది. ఈ ఎ.పి. స్టడీ సర్కిల్ విద్యార్థులు చిల్లరమల్లర విద్యార్థులు కాదు, ఈ స్టడీ సర్కిల్‌లో గ్రూప్-1, గ్రూప్-2, యు.పి.ఎస్.సి కోసం ప్రిపేర్ అవుతున్న విద్యార్థులంటే ఆషామాషీ అయిన వారు కాదు. వీరు ఒక రెస్పాన్సిబుల్ పర్సన్స్, రేపు ఐ.పి.ఎస్, ఐ.ఎ.ఎస్, లేదా ఇతర ఆఫీసర్సుగా మారే వారున్నారు. కాబట్టి, ఇక్కడ మనం వారిని చాలా డిఫెరెంట్‌గా టేకప్ చేయాలని మేం విద్యాసాగర్ గారిని కూర్చోబెట్టి మాట్లాడి, వారందరినీ కూడా కూర్చోబెట్టి వారందరినీ కౌన్సిలింగ్ చేయడం జరిగింది. ఎవరైతే 4 లేక 5 సార్లు పరీక్షలకు హాజరు అవుతున్నారో వారిని అందరినీ కూడా అక్కడి నుంచి బయటకు పంపించి ఇక్కడ ఈ రోజు, ఒక సిస్టెమెటిక్ స్టడీ సర్కిల్‌ను నడుపుతున్నాము. I can tell you one thing very clearly and with authority. ఎస్.సి, ఎస్.టి రాజకీయ నాయకులు గాని, లేకపోతే దళిత విద్యా సంస్థలలో పని చేసే వారు గాని , ఎ.పి. స్టడీ సర్కిల్‌లో విద్యార్థులను బయటకు పంపుతున్నారంటే, వారికి బాధలున్నాయంటే, ఏ ఒక్కరు కూడా అక్కడకు పోలేదు వారిని చూడలేదు. ఎంత పాథటిక్ సిట్యుయేషన్ అంటే . It is somehow, we cannot explain. ఈ సందర్భంలో మేం రాజశేఖర రెడ్డి గారి వద్దకు వెళ్లి యిలా జరుగుతున్నదని చెబితే. Yes, he has taken it as a challenge. సుబ్రహ్మణ్యం గారిని పిలిచి వెంటనే వారికి ఏమి కావాలో చూడండని , ఎ.పి. స్టడీ సర్కిల్‌లో చదివే విద్యార్థులను ఎవరినీ బయటికి పంపడం జరుగ కూడదని చెప్పడం జరిగిందని తమకు తెలియజేస్తున్నాను. ఇక్కడ సమస్యలు ఎక్కడైతే వున్నాయో అక్కడకు వెళ్లి మనం ఆ సమస్యలను తీర్చవలసిన బాధ్యత కలిగివున్నామని తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఈనాడు హాస్టల్సు కూడా చాలా పాథటిక్ కండిషన్సులో వున్నాయి. కొన్ని హాస్టల్సులో లావెట్రీస్ లేవు, కొన్ని హాస్టల్సులో సరైన బెడ్డింగ్ లేదు. సరైన క్లాస్ రూమ్సు లేవు. ఇవన్నీ కూడా ఒక నాలుగు ఐదు సంవత్సరాలలో మారి పోతుంది అని రాజశేఖర రెడ్డి గారు అనుకుంటే అది మాయ మాత్రమే అవుతుంది. కాబట్టి మనం అందరం కూడా రిపీటెడ్‌గా స్ట్రెస్ చేయాలి, స్టడీ చేయాలి. మనం వాటిని చూడాలి. అనేక మంది చెబుతున్నారు, హాస్టల్సుకు వెళ్లి పడుకోండి , నిద్రపోండి అని. పడుకుంటే నిద్రపోతే ఏం వస్తుంది? పేపర్లో ఒక ఫొటో తప్ప. (*) ఇది తప్పుడు విధానమని నేను స్పష్టంగా చెప్పదలచుకున్నాను. It is not correct. If you want real love and affection towards the society, towards the hostels, as a Representative, as a Bureaucrat, as a responsible person, and as a citizen of India మనం వెళ్లి సరైన పద్ధతిలో దానిని ఇంప్రూవ్ చేయడానికి ప్రయత్నం చేయాలి. నేను చెబుతున్నాను హాస్టలు నుంచి వచ్చిన విద్యార్థిగా ఈ విషయం చెబుతున్నాను.

---

**(*) Expunged as ordered by the Chair.**

(అంతరాయం)

దయచేసి నన్ను మాట్లాడనీయండి. నాది అయిపోయిన తర్వాత మాట్లాడండి.

మ. 1.20

(అంతరాయం)

శ్రీ జూపూడి ప్రభాకర రావు: నో, నో ఆ మాటలను తీసేయడానికి వీల్లేదు, అది నా ఆవేదన ఎందుకు తీసేస్తారు?

(సభ్యులు శ్రీ జూపూడి ప్రభాకర రావు మాట్లాడిన అభ్యంతరకరమైన మాటలను తొలగించాలని కోరుతూ ప్రతి పక్షాల నుండి సభకు అంతరాయం)

శ్రీ జూపూడి ప్రభాకర రావు: అంతగాక ఏమి జరుగుతుందక్కడ? This is happening. Let me express my feelings my dear friends. Don't disturb me, it is not correct.

(అంతరాయం)

MR.CHAIRMAN:I will go through the records.

శ్రీ జూపూడి ప్రభాకర రావు: 60 సంవత్సరాలుగా ఇంప్రాక్టికల్‌గా చేసాం. ఇప్పటినుండైనా పెద్దలు తీసుకున్న నిర్ణయాల మేరకు అమలు చేయాల్సిఉంది.

MR.CHAIRMAN: I will go through the records.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, హాస్టల్స్ విజిట్ చేయవద్దని తీర్మానం చేయండి.

(అంతరాయం)

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: గౌరవ ముఖ్యమంత్రిగారి, గౌరవ స్పీకరుగారి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు హాస్టళ్లను సందర్శించడం జరిగింది. దానిని తప్పుపట్ట కూడదు. దానిని తప్పుపట్టడానికి అవకాశమే లేదు. కాని, దానిని ఇంకొక దానితో పోల్చారు చూడండి, ఆ మాటలను రికార్డుల నుండి తీసేయాలని కోరుతున్నాను.

శ్రీ పాగాకు యాదగిరి: **(*)** అనే దానిని హాస్టల్స్‌తో పోల్చడం హాస్టల్స్‌లోని విద్యార్థులను అవమానపరిచేవిధంగా ఉంది.

---

**(*) Expunged as ordered by the Chair.**

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, మిత్రులు శ్రీ జూపూడి ప్రభాకర రావుగారిని నేను కోరేదేమిటంటే, కొన్ని వాస్తవమైనప్పటికీ కూడా, అక్కడక్కడ చెదురుముదురుగా, మనం పరిశీలించతగనటువంటి సంఘటనలు జరుగుతున్నప్పటికీ కూడా చట్టసభలో వాటి ప్రస్తావనను ఈరకంగా తీసుకురావడం బాగుండదు. ఎక్కడైనా చూసి, ఆవేశంలో ఆ మాట మాట్లాడి ఉండవచ్చు. అది మంచి పద్ధతి కాదు. గనుక వారే, ఆ మాటని విత్‌డ్రాచేసుకుంటే బాగుంటుంది.

శ్రీ జూపూడి ప్రభాకర రావు: ఒక వేళ ఆలాంటి పదాలు సభకు ఆమోదయోగ్యం కానప్పుడు, అయితే నా బాదల్లా ఏమిటంటే, 60 సంవత్సరాలు......

(ఆ మాటలు ఆమోద యోగ్యమా, అని ప్రత పక్షాల నుండి అంతరాయం)

శ్రీ జూపూడి ప్రభాకర రావు: ఆమోదయోగ్యం కానప్పుడు విత్‌డ్రా చేసుకుంటాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: నీకు ఆమోదయోగ్యమా?

శ్రీ జూపూడి ప్రభాకర రావు: Yes, Yes, నాకు ఆమోదయోగ్యమే. నేను చెపుతున్నాను. No clarification is required here. నాకు ఆమోదయోగ్యమా? అని అడగడానికి మీరెవరు? అనేకమైన ఫీలింగ్స్ వస్తాయి. (అంతరాయం) నేను ఒక ప్రక్కచెపుతున్నాకూడా సభ్యులు అలా మాట్లాడతారు ఎందుకు.

(అంతరాయం)

నేను చెప్పేలోపుల లేచి మరొకటి అడుగుతుంటే, ఈవిధంగానే మనం 60 సంవత్సరాలు వెనక్కి తీసుకువెళ్లామని చెప్పదలచుకున్నాను.

(దానికి దీనికి సంబంధం లేదని ప్రతిపక్షాల నుండి అంతరాయం)

శ్రీ జూపూడి ప్రభాకర రావు: నాకు అర్థంకాలేదు, మా యాంగిల్ నుంచి చెప్పనియ్యకపోతే మీరేమి చేస్తారండి. Let me explain the thing. మీకు నచ్చకపోతే, సభకు నచ్చకపోతే, దానిని విత్‌డ్రాచేసుకోవడానికి నాకు కూడా అబ్జెక్షన్ లేదుగాని, but these are the facts. హృదయపూర్వకంగా మాట్లాడే మాటలు. 60 సంవత్సరాల తరువాత మనం ఇక్కడ సోషల్ వెల్ఫేర్‌ని గురించి చర్చించాల్సిన అవసరమున్నదా? చెప్పండి. సిగ్గుపడాల్సింది పోయి, మాటలో అర్థన్ని తీసుకొని, దానిని తీసేస్తారా? లేదాఅని మాట్లాడటం కాదిక్కడ. 60 సంవత్సరాల తరువాత సోషల్ వెల్ఫేర్‌ని గురించి మనం మాట్లాడుతున్నాం అంటే, సిగ్గుపడాలి.

శ్రీ చేరుపల్లి సీతారాములు: ఎవరు సిగ్గుపడాలి, పరిపాలన చేసినవారు సిగ్గుపడాలి, అధికారం చేపట్టినవారు సిగ్గుపడాలి.

(అంతరాయం)

శ్రీ జూపూడి ప్రభాకర రావు: కాంట్రాక్ట్ సిస్టం, హాస్టల్స్‌లో ఉన్న కాంట్రాక్ట్ సిస్టం. హాస్టళ్లలో వార్డెన్లు సామాన్లు కొని, వార్డెన్లే కుక్కుని పెట్టి, వండి పిల్లలకు పెట్టే విధానంలో, కాంట్రాక్టులు వచ్చేసారు. కాంట్రాక్టర్స్ వచ్చిన తరువాత మొత్తం సిస్టమంతా మారిపోతున్నది. సభ్యులు శ్రీ చుక్కా రామయ్య గారు చెప్పినట్లు, కాంట్రక్టర్లు వచ్చినట్లయితే, లాభాపేక్షతోనే ఉంటుంది. కాంట్రాక్టర్ల ద్వారా వండే వంటగాని, చేసే విధానంగాని, కొన్ని హాస్టళ్లకు వెళ్లి చూసినప్పుడు టైం ప్రకారం వండేసి, వెళ్లిపోతున్నారు. ఆ వండిన వంట బూజుపట్టో, ఎలుకలు లేక బల్లులు పడే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి, ఈ కాంట్రాక్ట్ విధానాన్ని ఖచ్చితంగా మార్చాల్సిన అవసరం ఉంది. దీని మీద ప్రభుత్వంగాని, నాయకులుగాని రీ-తింక్ చేయాలి. ఇంకొక ముఖ్యమైన విషయం ప్రధానంగా హాస్టల్స్‌లో ఉండే వార్డెన్లలో, ఎస్సీ, ఎస్టీ, బీసిల వార్డెన్లు ఎక్కువగా ఉంటున్నారు. ఈ వార్డెన్లు పిల్లల పట్ల ఎక్కువ శ్రద్ధ తీసుకొని, ప్రభుత్వం ఇచ్చే నిధులను సక్రమంగా ఖర్చుపెట్టే విధానంలో రిప్రజెంటేటివ్‌గాను, బ్యూరోక్రాట్స్‌గాని వ్యవహరించాలి. ప్రభుత్వం కూడా వారిని మోటివేట్ చేసి, ఒక పాజిటీవ్ యాంగిల్‌లోకి తీసుకురావాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనాఉందిని తెలియజేస్తున్నాను. చివరిగా డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ఈ సంక్షేమ కార్యక్రమాల విషయంలో తీసుకున్నటువంటి ఈ ప్రధాన పాత్ర ఏదైతే ఉన్నదో, దీనికి ఈ రాష్ట్రంలో ఉన్న రెండు కోట్ల మంది దళితుల తరపున హర్షం వ్యక్తంచేస్తూ, ముగిస్తున్నాను.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య; అధ్యక్షా, ముఖ్యమైనటువంటి స్కాలర్‌షిప్‌ల సబ్జెక్ట్ మీద మాట్లాడటానికి నాకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇది చాలా మంచి సబ్జెక్టు. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీలకు సబంధించి, బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన వారి కుటుంబాలు బాగుపడడానికి ఈ చర్చ చాలా ముఖమైనది.

ఈరోజు రాష్ట్రంలోగాని, దేశంలోగాని, విద్య అనేది ఎంతో ముఖ్యమైనది. విద్య వల్లనే ఏ కుటుంబమైనా, ఏ రాష్ట్రమైనా, ఏ దేశమైన బాగుపడుతుందనే విషయంలో ఎలాంటి డిస్పూట్ లేదు. ఈరాష్ట్ర ప్రభుత్వం డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వంలో, ఇంతకుముందు మిత్రులు చెప్పినట్లుగా నేను కూడా బలపరుస్తున్నాను. ఖచ్చితంగా ఈరోజు ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీలకు సంబంధించిన వాళ్లే కాదు ఓసీలలో ఉన్న economically backward classes కూడా చాలా తృప్తిగా, సంతృప్తిగా ఈరోజు గుండెమీద చెయ్యేసుకొని, మా పిల్లలను మేము చదివించుకోగలుగుతున్నాం, మా పిల్లలకు మేము విద్యనేర్పించుకోగలుగుతున్నాం, మేము ప్రశాంతంగా బ్రతుకగలుగుతున్నాం, మా వాడుకూడా ఇంజనీరో, డాక్టరో అవుతాడని, విద్యావంతుడు అవుతాడనే తృప్తితో ఉన్నాయి. ఆ క్యాస్ట్, ఈ క్యాస్ట్ అని కాదు. టోటల్‌గా రాష్ట్రంలోని హాస్టళ్లలో ఉన్న పేదవర్గాల విద్యార్థులందరూ తృప్తిగా బ్రతకగలుగుతున్నాయి. దీనికి యావత్ పేదవర్గాల ప్రజలందరి తరపున, ఈ రాష్ట్ర ప్రభుత్వానికీ, డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారికి, వారి క్యాబినేట్‌కి నేను కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను.

ప్రస్తుతం, చాలా సంతోషంగా విద్యార్థులందరూ చదువుకుంటున్నారు. సామాజిక న్యాయం అనేది ఎవరో ఎక్కడోకాదు, డా.రాజశేఖర్ రెడ్డిగారి నేతృత్వంలో, ఈరోజు రాష్ట్రంలో ఒక విప్లవంలాగా సామాజిక న్యాయాన్ని తీసుకువస్తున్నారు. దానిని ఎవరూ కాదనలేని నగ్నసత్యం. ఎక్కడో కొంతమంది అంటున్నట్లు, ఒక్కసారిగా మొత్తం హాస్టళ్లన్నీ మారిపోయి, మొత్తం ఒక్కసారిగా కార్పోరేట్ అట్మాస్ఫియర్‌గా మారి, ఏదో హుష్ అని మంత్రంవేస్తే వచ్చేటువంటి, మార్పువంటి మార్పుకాదు. కాని మార్పు తేవాలనే చిత్తశుద్ధితో, నమ్మకంతో, దృఢ దీక్షతో ప్రారంభించారు, సాగుతున్నారు, ఫలితంకూడా ఎంతో వచ్చింది. ఈ ఫలితం ఇంకా రాబోయే 5 సంవత్సరాలలో, పరిపూర్ణంగా, సంతృప్తికరంగా చేస్తారు, చేయగలరు. చేసితీరుతారని కూడా నాకు నమ్మకం ఉన్నది.

నేను కూడా ఒక పేద బడుగు, బలహీన వర్గాల నుంచి వచ్చిన వ్యక్తిని. కార్మిక సంఘాలలో పనిచేసిన వ్యక్తిని, చేనేత కార్మికులలో అట్టడుగుగునున్న పేద వర్గాలలో పనిచేసాను. బీపిఎల్ కంటే తక్కువ స్థాయిలో ఉన్న బీడీ కార్మికులలో కూడా నేను పని చేసాను. మైనారిటీలలో 90 పర్సెంట్‌గా ఉన్న బీడీ కార్మికులందరు కూడా చేనేత వర్గాల నుంచి వచ్చిన పద్మసాలీలు లేక ముస్లింసు. ఈ బీడీ కార్మికులలో ఉన్న అన్ని వర్గాలలో నేను పనిచేసాను. మా నెల్లూరు జిల్లాలో నేను కూడా అగ్రవర్ణాల వారితో, ముస్లిం నాయకులతో తమషాగా చర్చ జరిపినప్పుడు నేను చెపుతూ ఉంటాను. నెల్లూరు జిల్లలో ఉన్న ముస్లీం నాయకులందరూ ఒక ప్రక్క నిలబడండి, నేనొక్కడిని ఒక ప్రక్క నిలబడతా, ముస్లిం మైనారిటీ ఓట్లలో ఒక్క ఓటు కూడా నాకంటే ఎక్కువ తెచ్చుకోగలిగినా, నేను సంతోషిస్తానని చాలెంజ్ చేస్తుంటాను. ఆ విధంగా, నేను I work with them. ముఖ్యంగా, ఈరోజు అన్నింటికంటే మించి, ఓసిలలోని మైనారిటీలు, పేద కార్మికులు, రాష్ట్రంలో ఏ జిల్లాలో ఉన్న మురికివాడను చూసినా కూడా, దనీయమైన స్థితిలో ఉండేవారు. కాని, స్కాలర్‌షిప్ విధానం వచ్చిన తరువాత, ఫీజుల రియంబర్స్‌మెంట్ విధానం వచ్చిన తరువాత వాళ్లు ఎంత తృప్తిగా ఉన్నారంటే, కాలనీలలో వారి ఇళ్లవద్దకు వెళ్లితే, వారు కృతజ్ఞతాపూర్వకంగా మాట్లాడే మాటలను వింటూవుంటే, చాలా సంతృప్తికరంగా ఉంటుంది. అలాగే, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీలు, బీసిలు కానివ్వండి, మిత్రులు శ్రీ జూపూడి ప్రభాకర రావుగారు చెప్పినట్లు, up to the mark ఇంకా కూడా చేయాల్సిన అవసరం ఉంది. ఎక్కడైనా అభివృద్ధికాకపోతే, అది అంతా కూడా ఒక్కసారిగా అభివృద్ధిచేయాలంటే, అయ్యేది కాదు, మొత్తం మీద కొంత అభివృద్ధి జరిగింది.

గౌరవ ఎంపీలు, ఎమ్మెల్సీలు మరియు ఎమ్మెల్యేలు అందరు కూడా హాస్టళ్లకు వెళ్లి ఇన్‌స్పెక్షన్ చేయడం, రాత్రి వేళల్లో కూడా ఇన్‌స్పెక్షన్ చేయడం, అవసరమైతే ఒక రాత్రి అక్కడ బసచేయమంటే, జిల్లా కలెక్టర్లులు వెళ్లి ఒక రాత్రి ఆ హాస్టళ్లలో బస చేయడం, తద్వారా అక్కడ ఉన్న డిఫికల్టీస్ తెలుసుకొని, ఎన్నోమార్పులు జరిపిన సందర్భాలు కూడా అనేక ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చాలా క్రియాశీలకంగా ముందుకు వెళ్లుతున్నటువంటి ఈ రాష్ట్రప్రభుత్వాన్ని, ఈ స్కాలర్‌షిప్‌విధానంలో ఒక ధైర్యము, ఒక స్థైర్యము, పేద, బడుగు, బలహీన వర్గాలకు కల్పించినందుకు మరోమారు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను, జైహింద్.

మ. 1.30

MR.CHAIRMAN:-One minute you will continue tomorrow.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, షార్ట్ డిస్‌కశన్స్ గురించి గతంలో కూడా అడగడం జరిగింది. దానికి టైం లిమిట్స్ ఇవ్వండి. దయచేసి ఛైర్మన్ గారిని రిక్వెస్ట్ చేసేది ఏమిటంటే స్పీకర్స్‌కు కూడా టైం లిమిట్ పెట్టండి. గతంలో కూడా తమరు రోజుకు ఒక సబ్జెక్టు చొప్పున తీసుకుంటే ఎక్కువ సబ్జెక్ట్సు కవర్ చేయడానికి అవకాశం ఉంటుందని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదే విధంగా మినిస్టర్ గారు కూడా గతంలో ఆ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఒక టైం లిమిట్ పెట్టి పార్టీకి ఇంత, స్పీకర్స్‌కు ఇంత అని ఆ యొక్క టైం లిమిట్‌ను స్ట్రిక్టుగా అమలు జరిగేలా మా మీద మీరు బాధ్యత పెట్టి చేస్తే అది సక్రమంగా జరిగే అవకాశం ఉంటుంది.

మిస్టర్ ఛైర్మన్: ప్రతి వాళ్లు మాట్లాడాలంటే అవకాశం ఇస్తూనే ఉన్నాం కదా! అందరు మాట్లాడాలంటే కూడా కష్టం. You finalize and give the list I will follow the same.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, వీరభద్రరావు గారు చెప్పినటువంటి మాటనే మనం గతంలో అనుకున్నాం. అది మంచి పద్ధతి కూడా. నంబర్ ఆఫ్ సబ్జెక్ట్స్‌ను తీసుకోవడానికి వీలు ఉంటుంది. మనలో మనం ఒక రకమైన డిసిప్లిన్ పెట్టుకొని అందరం అన్ని విషయాల మీద మాట్లాడాలి అని కాకుండా ఒక్క సబ్జెక్టు మీద ఒకరు, మరొక్క సబ్జెక్టు మీద మరొకరు అలా పార్టీల వైపు నుంచి పంచుకోవచ్చు. ఆ విధంగా మనం పంచుకుని సభను నడిపించుకుంటే ఛైర్మన్ గారికి కూడా ఈజీగానే ఉంటుంది. ప్రభుత్వానికి సంబంధించినంత వరకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఒక సమస్యను తీసుకొని ఆరోజు కూలంకషంగా చర్చించుకుని సమాధానం చెప్పేదానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఎన్ని సమస్యలను మనం సమావేశాలలోపల చర్చించుకుంటున్నామో వాటన్నింటికి కూడా సమాధానం చెబుతాం, అన్నింటికి కూడా మేం తయారుగా ఉన్నాం, మాకేం అభ్యంతరం లేదు. కాని టైం చూడండి ఇప్పుడు 1.30 నిమిషాలు అయింది. ఒకటి టైం మనం కంట్రోల్ చేసుకుని మాట్లాడుకోవాలి, రెండవది దీనికి సంబంధించినంత వరకు ఉన్నటువంటి ప్రాధాన్యత ఏమిటంటే అయిదుగురు మంత్రులు జవాబు చెప్పాలి. కనుక దీన్ని రేపటికి కూడా కొనసాగించి రేపు ఈ సబ్జెక్టు పూర్తి చేసుకుని, ఎల్లుండి నుంచి జరిగే కార్యక్రమాలలో మాత్రం ఖచ్చితంగా ఒక సబ్జెక్టు తీసుకుని తమరు కూడా అపోజీషన్ లీడర్లను పిలవండి, మిగిలిన పార్టీ వాళ్లను కూడా ఎవరినైనా పిలవండి.

MR.CHAIRMAN:-Tomorrow I will post it for the reply by the Ministers. గ్రూప్ లీడర్స్ అందరు మాట్లాడారు.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, కాల్ అటెన్షన్ మోషన్స్ తర్వాత 311 కూడా ఇస్తాం. వాటిని కూడా అడ్మిట్ చేయడం లేదు.

MR.CHAIRMAN:- We will close it for the reply by the Ministers. Kindly bear with me. Other items have also to be accommodated. Reply will be given by the Minister. Subba Reddy garu will then take part in the clarification. Discussion will continue tomorrow.

The House is adjourned to meet again tomorrow at 10.00 A.M.

**(The House then adjourned at 1-35 PM to meet again at 10.00 A.M on Wednesday, the 3rd of December, 2008)**